తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విజయవాడ : fb.com/vaartha

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

29-1-2025 బుధవారం సంపుటి: 30 సంచిక: 361 పేజీలు: 12 వెల: 6.50




# NBK

PADMABHUSHAN

## నందమూరి బాలకృష్ణ

క్రమశిక్షణ, కష్టపడే తత్వం ఉన్న మాస్ హీరో. అన్నివేళలా ప్రజలకు అండగా నిలిచే నిబద్ధతగల నాయకుడు. క్యాన్సర్ పేషంట్లను, పేదలను ఆదుకునే ఆప్తుడు. ఒక కొడుకుగా, ఒక భర్తగా, ఒక తండ్రిగా, ఒక సోదరుడిగా, ఒక తాతగా తన బాధ్యతలను ఏనాడూ మరువని వ్యక్తి.

**మీకు భారత ప్రభుత్వ ప్రతిష్టాత్మక పద్మభూషణ్ పురస్కారం వచ్చినందుకు మేమందరం ఎంతో గర్విస్తున్నాం. మీ చుట్టూ ఉండే అందరి జీవితాలకు వెలుగును పంచుతూ... మీరు ఎల్లప్పుడూ ఇలాగే చిరునవ్వులు చిందిస్తూ ఉండాలి.**

## జై బాలయ్య!

### నందమూరి మరియు నారా కుటుంబసభ్యులు

శ్రీ నారా చంద్రబాబు నాయుడు, శ్రీమతి భువనేశ్వరి । శ్రీ నారా లోకేష్, శ్రీమతి బ్రాహ్మణి, దేవాన్ష్ । శ్రీమతి నందమూరి వసుంధరా దేవి
శ్రీ నందమూరి మోక్షజ్ఞ తారక రామ తేజ । శ్రీ మతుకుమిల్లి శ్రీభరత్, శ్రీమతి తేజస్విని, ఆర్యవీర్ । శ్రీ నందమూరి జయకృష్ణ, శ్రీమతి పద్మజ
కీ.శే. నందమూరి సాయికృష్ణ, శ్రీమతి మాధవి మణి । కీ.శే. నందమూరి హరికృష్ణ, శ్రీమతి లక్ష్మి । శ్రీ నందమూరి మోహనకృష్ణ, శ్రీమతి శాంతి
శ్రీ నందమూరి రామకృష్ణ, శ్రీమతి జయశ్రీ । శ్రీ నందమూరి జయశంకర్ కృష్ణ, శ్రీమతి శ్రీదేవి । శ్రీమతి గారపాటి లోకేశ్వరి, శ్రీ జ్ఞానేశ్వర రావు
శ్రీమతి దగ్గుబాటి పురందేశ్వరి, శ్రీ వెంకటేశ్వర రావు । కీ.శే. ఉమా మహేశ్వరి, శ్రీ కంఠమనేని శ్రీనివాస్ ప్రసాద్



మంగళవారం ప్రయాగరాజ్‌లోని త్రివేణి సంగమంవద్ద అత్యధిక సంఖ్యలో పుణ్యస్నానాలకు వచ్చిన భక్తులు

# రాష్ట్రానికి వచ్చే రెవెన్యూ సంక్షేమ చర్యలకే

### సూపర్‌సిక్స్ పథకాలకు ప్రభుత్వం కట్టుబడి ఉంది: సిఎం చంద్రబాబు

**విజయవాడ,జనవరి28,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రానికి ఎంత రెవెన్యూవస్తే అంతమొత్తాన్ని సంక్షేమానికి ఖర్చు చేయొచ్చునని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు స్పష్టం చేసారు.'ఎక్స్' వేదికగా సిఎం చంద్రబాబు రాష్ట్ర ఆర్థిక పరిస్థితులపై కీలక సమాచారాన్ని వెల్లడించారు.ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఎదురైనప్పటికి ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని స్పష్టం చేసారు. సూపర్ సిక్స్ పథకాలకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఆదాయ మార్గాలను అన్వేషిస్తామన్నారు. మళ్లీ అభివృద్ధి, సంక్షేమాన్ని సమతూకం చేస్తామని అన్నారు. మూడుసార్లు సిఎంగా ఉన్నప్పుడు లేని ఇబ్బందులు ఇప్పుడు వస్తున్నాయి. ఇప్పటికీ ఆర్థిక వ్యవస్థ పూర్తిగా కంట్రోల్‌లోకి రాలేదు. ఆర్థిక వ్యవస్థ మరింత దారి తప్పకుండా గాడిన పెడతామని సీఎం చంద్రబాబు పునరుద్ఘాటించదరు. కేంద్రం ఆదుకోబట్టే కొంతమేరకు ముందుకెళ్తున్నాం. అమరావతి, పోలవరం పనులు సాగుతున్నాయి. స్టీల్ ప్లాంట్‌కు నిధులు ఇచ్చారు అని ముఖ్యమంత్రి తెలిపారు. మూలధన వ్యయంలో 10 శాతం కూడా అభివృద్ధికి ఖర్చు చేయలేదు. మూలధన వ్యయంలో సామాజిక సేవా రంగంలో 2018- 19లో రూ.2,369 కోట్లు ఖర్చు చేస్తే, 2022- 23లో కేవలం రూ.360 కోట్లు మాత్రమే వ్యయం చేశారు. ఎకనమిక్ సర్వీస్‌లో 2018- 19లో రూ.16,691 కోట్లు వ్యయం చేయగా, 2022- 23లో రూ.6,684కోట్లు మాత్రమే వ్యయం చేయడం గత ప్రభుత్వ బాధ్యతారాహిత్యానికి అద్దం పడుతుంది. 2019- 24 మధ్య ఆదాయం, అప్పులు పెరిగాయన్నారు. ఆర్థిక వ్యయం వ్యవసాయం, ఇరిగేషన్, పరిశ్రమలు, ఎనర్జీ, రవాణా, గ్రామీణాభివృద్ధితో పాటు మరికొన్ని విభాగాలు ముఖ్యమైనవి ఉంటాయి. సామాజిక సేవ, సామాజిక భద్రతసంక్షేమం, విద్య, వైద్యం మొదలైనవి వస్తాయి. సామాజిక సేవలో కూడా గత ప్రభుత్వం చేసిందేమీ లేదు. గిరిజనులకు, ఎస్సీలకు ఎక్కువ వ్యయం చేశామని చెప్పారు. అలా చేయకపోగా వచ్చిన డబ్బులు ఏం చేశారో తెలియడం లేదు. ఆర్థిక వ్యవస్థను విధ్వంసం చేసి పెట్టారు. సుదీర్ఘమైన కసరత్తు చేసి రాష్ట్ర భవిష్యత్తు కోసం స్వర్ణాంధ్ర 2047 విజన్ ను సిద్ధం చేశాం. అప్పటికి వృద్ధి రేటు 15 శాతం నమోదైతే తలసరి ఆదాయం 45,787 డాలర్లకు చేరుతుందన్నారు. ఏపీకి 15 శాతం పైగా గ్రోత్ రేట్ సాధిస్తేనే రాష్ట్ర అభివృద్ధి, ప్రజల ఆకాంక్షలు నెరవేరతాయి. ఉన్న వనరులను సద్వినియోగం చేసుకుంటూ ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేస్తున్నాం. ఎన్టీఆర్ భరోసా పింఛన్లను రూ.3 వేల నుంచి రూ.4 వేలకు పెంచాం. దీపం2 పథకం కింద ఉచిత గ్యాస్ సిలిండర్లకు రూ.895 కోట్లు విడుదల చేశాం. తొలి 100 రోజుల్లోనే అనేక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామన్న విషయం గమనించాలన్నారు.

# అమెజాన్‌లో రూ. 102.88 కోట్ల మోసం

### రవాణా చార్జీల పేరుతో 22 మంది ఉద్యోగులు, మాజీ ఉద్యోగులు సంస్థకు టోకరా

**హైదరాబాద్, జనవరి 28, ప్రభాతవార్త:** ప్రముఖ ఈ కామర్స్ సంస్థ అమెజాన్‌ను ఆ సంస్థ ఉద్యోగులు, మాజీ ఉద్యోగులు మోసం చేసి 102.88 కోట్ల రూపాయలను కాజేశారు. ఈ గోల్‌మాల్ బాగోతం అమెరికాలో వెలుగు చూడగా ఇందులో హైదరాబాద్‌లో అమెజాన్ తరపున పనిచేసిన ఉద్యోగులు, మాజీ ఉద్యోగుల పాత్ర వున్నట్లు తేలడంతో అమెజాన్ అధికారులు సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధికారులకు ఫిర్యాదు చేశారు. వివరాలు ఇలావున్నాయి. నగరంలోని మాదాపూర్ అమెజాన్‌రు రిలే అప రేషన్ సెంటర్ వుంది. ప్రపంచ వ్యాప్తంగా ఎక్కడ ఏ వస్తువులను డెలివరీ చేస్తున్నా ఈ సెంటర్ నుంచే పర్యవేక్షిస్తారు. అమెజాన్‌కు సంస్థకు చెందిన గోదాము నుంచి ఏదైనా సరుకు బయటకు వెళ్లినప్పటి నుంచి ప్యాకేజి మొదలు కుని వినియోగదారుడికి చేరేవరకు సంస్థ సిబ్బంది కదలికలను జిపిఎస్ ద్వారా ఈ సెంటర్‌లో పనిచేసే ఉ ద్యోగులు పర్యవేక్షిస్తుంటారు. కాగా వస్తువుల డెలివరీ వ్యవహారాన్ని థర్డ్ పార్టీకి కాంట్రాక్ట్ ఇస్తారు. అమెజాన్ సంస్థ సరుకులు వున్న గోదాము నుంచి వినియోగదారుడి చిరునామా వరకు దూరాన్ని బట్టి రవాణా ఛార్జీని థర్డ్ పార్టీకి అమెజాన్ కంపెనీ చెల్లిస్తుంటుంది. ఒకవేళ వినియోగదారుడు సంబంధిత చిరునామాలో ఆ సమయంలో లేకున్నా రవాణా ఛార్జీని అమెజాన్ థర్డ్ పార్టీకి చెల్లించాల్సిందే.

ఇందులో వున్న చిన్నపాటి లొసుగును కనిపెట్టిన అమెజాన్ ఉద్యోగులతో పాటు మాజీ సిబ్బంది కొంద రు మోసానికి తెరలేపారు. ప్రస్తుతం రిలే సెంటర్‌లో పనిచేస్తున్న వారితో పాటు అమెరికాలోని కొందరు సిబ్బందితో కలిసి నకిలీ ట్రిప్పులను నమోదు చేసి బిల్లులు దండుకున్నారు. నిబంధనల మేరకు వస్తువులను డెలివరీ చేయడానికి వెళ్లిన సమయంలో సంబంధిత చిరునామాలో వినియోగదారుడు లేకుంటే ఆ విషయాన్ని అమెజాన్ సిబ్బంది సంస్థ యాప్‌లో నమోదు చేయాలి. దీనిని మాదాపూర్‌లోని రిలే సెంటర్ సిబ్బంది నిర్ధారిస్తారు. డెలివరీ కోసం ఎంత దూరం ప్రయాణించారనేది లెక్కగట్టి, దీనికి అయిన ఖర్చును డెలివరీ చేసే థర్డ్ పార్టీ సంస్థలకు అమెజాన్ చెల్లిస్తుంది. అమెరికాలో వస్తువుల డెలివరీ కాకుండానే అయినట్లు రికార్డు చేసి ఆ చిరునామాలో విని యోగదారుడు లేదని చెబుతూ రవాణా ఖర్చులను వసూలు చేశారు. ఇలా అమెజాన్ సంస్థకు అక్షరాల 102 కోట్ల 88 లక్షల ఐదు వేల 418 రూపాయల నష్టం చేకూరింది. దీనిపై అమెజాన్ నిర్వాహకులు సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధికారులకు ఫిర్యాదు చేయగా దీనిపై అమెజాన్‌కు చెందిన ఉద్యోగులు, మాజీ ఉద్యోగులు 22 మం దిపై కేసు నమోదు చేసి విచారణ చేబట్టారు.

# సర్కార్ ఉత్తర్వులు జారీ

>> విడతల సస్పెన్షన్ కాలాన్ని విధులు నిర్వహించినట్టుగా పేర్కొంటూ, ఆ కాలాన్ని క్రమబద్ధీకరిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఆ కాలానికి ఏబీవీకి చెల్లించాల్సిన మొత్తం వేతనాన్ని, అలవెన్సులను చెల్లించాలంటూ ఆదేశాల్లో ప్రభుత్వం పేర్కొంది. సస్పెన్షన్ వేటు పడకపోతే ఎంత మొత్తం ఇవ్వాలో ఆ మేరకు చెల్లించాల్సిందిగా ఆదేశాలు జారీ చేసింది. విశ్రాంత సీనియర్ ఐపీఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావుని గత వైఎస్సార్సీపీ ప్రభుత్వం కొన్నేళ్లపాటు సస్పెన్షన్‌లో ఉంచింది. ఈయన గత ఏడాది మే 31వ తేదీన పదవీ విరమణ చేశారు. అదే రోజు ఉదయమే సర్వీస్‌లోకి తీసుకోవాలని నిర్ణయం తీసుకోవడం గమనార్హం. దీంతో ఎబివి 2024 మే 31వ తేదీన విధుల్లో చేరడం, సాయంత్రానికి పదవీ విరమణ చేయడం జరిగింది. చివరిగా ప్రింటింగ్, స్టేషనరీ అండ్ స్టోర్స్ పర్చేజ్ కమిషనర్‌గా ఏబీ వెంకటేశ్వరరావుకి పోస్టింగ్ ఇచ్చింది. తన సస్పెన్షన్‌ను సవాల్ చేస్తూ, తనను సర్వీసులోకి తీసుకోవాలంటూ ఎబివి న్యాయపోరాటం చేశారు. దీంతో ఎబివిపై ప్రభుత్వం విధించిన సస్పెన్షన్‌ను కేంద్ర పరిపాలనా ట్రిబ్యునల్ (క్యాట్) మే 8వ తేదీన ఎత్తివేసింది. వెంటనే పోస్టింగ్ ఇవ్వాలని ఆదేశిందించి. దీంతో తప్పనిసరి పరిస్థితుల్లో క్యాట్ ఆదేశాలతో ఏబీవీపై సస్పెన్షన్ ఎత్తివేశారు. బాధ్యతలు స్వీకరించిన రోజే విరమణ చేయాల్సిన పరిస్థితి వచ్చిందని అప్పట్లో ఎబి వెంకటేశ్వరరావు వ్యాఖ్యానించారు.

# జూన్‌లోగా నామినేటెడ్ పదవులు

>> అభివృద్ధి పనులు చేపట్టామన్న చంద్రబాబు, ఈ విషయాలను నిరంతరం ప్రజలకు వివరించాలని స్పష్టం చేశారు. ఎన్నికల హామీల్లో ఇచ్చిన పథకాలన్నీ అమలు చేస్తామని, విషయంలో వైఎస్సార్సీ తప్పుడు ప్రచారాన్ని ఎండగట్టాలని నేతలకు సూచించారు. టిడిపి సభ్యత్వ నమోదులో బాగా చేసిన వారికి పదవుల్లో ప్రోత్సాహం ఇస్తామన్నారు. మంత్రులు.. జిల్లాల్లో ఎమ్మెల్యేలతో కూర్చుని పార్టీ అంశాలపై చర్చించాలని.. సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు. నరేగా పెండింగ్ బిల్లులు చెల్లించేలా ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎంపిలు పని చేయాలన్నారు. ఇతర పార్టీల నుంచి నిన్న మొన్న వచ్చి చేరిన వారి కంటే... ఎప్పటి నుంచో పార్టీలో ఉండి పని చేసిన వారిని నేతలు ప్రోత్సహించాలని అన్నారు. మొదటి నుంచి పార్టీని నమ్ముకున్న వారికే పదవులు దక్కేలా చూడాల్సిన బాధ్యత ఎమ్మెల్యేలదే అని స్పష్టం చేశారు. ప్రజల్లో సంతృప్తి ఉండాలని.. భవిష్యత్‌పై నమ్మకం, భరోసా కలగాలని ఇదే కూటమి ప్రభుత్వ విధానమన్నారు. ఇప్పుడు ప్రజలకు ఏం చేస్తామని... భవిష్యత్‌లో ఏం ఇస్తాం అనేది ప్రజలకు పార్టీ నేతలు వివరించాలన్నారు. పథకాలన్నీ ఇస్తామని..వైకాంగ్రెస్ పార్టీ తప్పుడు ప్రచారాలను తిప్పి కొట్టాని నేతలకు తెలియజేశారు. ఇప్పటికే వ్యవస్థలను గాడిలో పెట్టామన్నారు.రానున్న రోజుల్లో మరిన్ని కార్యక్రమాలు ప్రారంభిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు..పదవిపొందిన వాళ్ల రెండేళ్ల పనితీరుపై సమీక్ష చేస్తామని, దాని ఆధారంగా మళ్లీ నిర్ణయాలు, భవిష్యత్ అవకాశాలు ఉంటాయన్నారు. మెంబర్ షిప్ బాగా చేసిన వారికి పదవుల్లో ప్రోత్సాహం ఇస్తామన్నారు. మంత్రులు జిల్లాల్లో ఎమ్మెల్యేలతో కూర్చుని పార్టీ అంశాలపై చర్చించాలని, సమస్యలు పరిష్కరించాలని చంద్రబాబు ఆదేశించారు.

ఉపాధి హామీ పెండింగ్ బిల్లులు చెల్లించేలా ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎంపీలు పని చేయాలన్నారు. ఇతర పార్టీల నుంచి నిన్న మొన్న వచ్చి చేరిన వారి కంటే, ఎప్పటి నుంచో పార్టీలో ఉండి పనిచేసిన వారిని నేతలు ప్రోత్సహించాలన్నారు.మొదటి నుంచి పార్టీని నమ్ముకున్న వారికే పదవులు దక్కేలా చూడాల్సిన బాధ్యత ఎమ్మెల్యేలదే అన్నారు. ప్రజల్లో సంతృప్తి ఉండాలని, భవిష్యత్‌పై నమ్మకం, భరోసా కలగాలని, ఇదే కూటమి ప్రభుత్వ విధానం అని తెలిపారు. ఇప్పుడు ప్రజలకు ఏం చేస్తాం...భవిష్యత్ లో ఏం ఇస్తాం అనేది ప్రజలకు పార్టీ నేతలు వివరించాలన్నారు. పథకాలన్నీ ఇస్తాం..జగన్ పార్టీ తప్పుడు ప్రచారాలను తిప్పి కొట్టాలని సూచించారు.

# ఎడమకాల్వ 6 నెలల్లో పూర్తి

>> జరిగిందన్నారు మంత్రి నిమ్మల రామానాయుడు. మొదటి ప్యాకేజి నుండి 8వ ప్యాకేజి వరకు, ఇరిగేషన్,రెవిన్యూ, నేషనల్ హైవే, విద్యుత్ శాఖ, ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ,ఇలా అన్ని శాఖల నుండి ఎటువంటి అడ్డంకులూ లేకుండా సమగ్రంగా చర్చించుకుని, ప్రణాళికా ప్రకారం పనులు పూర్తి చేసి, గోదావరి జలాలను ముఖ్యమంత్రి లక్ష్యానికి అనుగుణంగా ఉత్తరాంధ్రకు తరలించే విధంగా పనులు పూర్తి చేయాలని ఏజెన్సీలకు,అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. భూసేకరణ, పునరావసం వంటి సమస్యలన్నింటినీ వెంటనే పరిష్కరించాలని సూచించడం జరిగిందని స్పష్టం చేశారు. పోలవరం లెఫ్ట్ కెనాల పనులకు సంబందించి గత అయిదు సంవత్సరాల పాలనలో ఒక్క తట్టమట్టి పని గానీ, అరబస్తా సిమెంట్ పని గానీ చేయాలేదు, పునరావాసానికి ఒక్క రూపాయి కూడా ఖర్చుపెట్టలేదు అని తెలిపారు. నాటి వైసిపి ప్రభుత్వం ఉత్తరాంధ్ర మీద ఎటువంటి చిత్తశుద్ధి చూపలేదు అని దుయ్యబట్టారు మంత్రి నిమ్మల. ఉత్తరాంధ్రప్రజల రుణం తీర్చుకునేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్టును పునర్నిర్మాణం చేసి,గోదావరి జలాలను పోలవరం లెఫ్ట్ కెనాల్ ద్వారా తరలించే లక్ష్యానికి అనుగుణంగా, ఈరోజు ఈ ప్రాజెక్టు పనులపై ప్రత్యేక సమీక్ష నిర్వహించడం జరిగిందని తెలిపారు మంత్రి నిమ్మల. పోలవరం ప్రాజెక్టు పనులు ఏరోజుకారోజు తెలుసుకునేలా ప్రత్యేక వెబ్సైట్ రూపొందించి, పనుల వివరాలను అందులో నమోదు చేస్తామని, ఎప్పటికప్పుడు పనులను సమీక్షించుకుంటూ, నిర్దేశించిన సమయానికి పనులు పూర్తి చేసేలా ప్రణాళికలు రూపొందించుకుంటామని అన్నారు. పోలవరం ప్రాజెక్టు గురించి, ఇరిగేషన్ శాఖ గురించి వైసిపి నేతలు మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి, సాగు నీటి వ్యవస్థకు, ఇప్పటి వరకూ పని చేసినటువంటి ఏ ముఖ్యమంత్రీ చేయనటువంటి ద్రోహం జగన్ మోహన్ రెడ్డి చేశాడని,దానికి ఉదాహరణే పోలవరం డయా ఫ్రం వాల్ విధ్వంశం అని ఘాటుగా విమర్శించారు.నాడు చంద్రబాబు 18 నెలలు కష్టపడి 430 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి డయా ఫ్రం వాల్ నిర్మిస్తే, 17 నెలలు ఎటువంటి ఏజెన్సీ, పనులు చేయకుండా జగన్ చేసిన నిర్వాహకం వల్ల, డయాఫ్రం వాల్ ధ్వంశం అయిందని,దీనిపై మాట్లాడే అర్హత మీకెక్కడదని వైసిపి నేతలను ప్రశ్నించారు. మీ నిర్వాహకం వల్ల ఈరోజు కొత్తగా 990 కోట్లతో కొత్తగా డయా ఫ్రం వాల్ నిర్మించాల్సి వస్తోందంటే జగన్మోహన్ రెడ్డి అసమర్ధతే కారణమని,అన్నారు.

# ప్రతి శనివారం 'నో బ్యాగ్'డే

>> సమావేశంలో చర్చించారు. ఈ చట్టంపై ఉపాధ్యాయులు, సంఘాల నుంచి అభిప్రాయాలను సేకరించాలని సూచించారు. అదేవిధంగా సాంకేతిక పరిజ్ఞానం సాయంతో ఉపాధ్యాయులకు ఉపయోగపడే విధంగా పిల్లల్లో అభ్యసన సామర్థ్యాలు మెరుగుపర్చేందుకు చర్యలు చేపట్టాలి. ప్రతి శనివారం నో బ్యాగ్ డేగా ప్రకటించి విద్యార్థులకు కో కరిక్యులమ్ యాక్టివిటీస్ రూపొందించాలని మంత్రి ఆదేశించారు. ఉపాధ్యాయులకు ఇప్పుడున్న అనేక యాప్‌ల స్థానంలో ఒకటే యాప్‌ను రూపొందించే కార్యక్రమాన్ని త్వరతగతిన పూర్తి చేయాలి. పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల వాస్తవ సంఖ్యను నిర్ధారించేందుకు అపార్ ఐడీని అనుసంధానించే కార్యక్రమాన్ని పూర్తిచేయాలి. ప్రజాభిప్రాయసేకరణ కోసం అతి త్వరలోనే ఏపీ మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్ బ్లూ ప్రింట్ ను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఇంటర్మీడియట్ విద్యాశాఖలో చేపట్టబోయే సంస్కరణలపైనా సమావేశంలో విపులంగా చర్చించారు. ఈ భేటీలో పాఠశాల విద్య కార్యదర్శి కోన శశిధర్, డైరెక్టర్ వి.విజయ్ రామరాజు, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ శ్రీమతి కృతికా శుక్లా, సమగ్ర శిక్ష ఎస్పీడీ బి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఖేల్‌రత్న ప్రదానం చేయండి

>> నిరాకరించడం ఎంపిక విధానానికి విరుద్ధమన్నారని వాదనలు వినిపించారు. పిటిషనర్ సాధించిన అవార్డులు, పాయింట్లను కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. ప్రపంచ ఛాంపియన్ షిప్‌లో 8 మెడల్స్ సాధించారని తెలిపారు. ఈ మెడల్స్ పొందిన వారిలో పిటిషనర్ దేశంలోనే రెండో క్రీడాకారిణి అని ధర్మాసనానికి తెలిపారు. ఏషియన్ గేమ్స్‌లో ఒకేసారి 3 బంగారు పతకాలు సాధించిన మొట్టమొదటి భారత క్రీడాకారిణికి అన్నారు. పిటిషనర్ కన్నా తక్కువ పాయింట్లు పొందిన వారిని ఖేల్ రత్న అవార్డు2023కి ఎంపిక చేశారని న్యాయవాదులు వాదనలు వినిపించారు. అవార్డుకు ఎంపిక చేసేందుకు క్రీడల్లో గెలుపొందిన పతకాలకు 80 శాతం వెయిటేజ్ పాయింట్లు ఇస్తారని అన్నారు. మిగిలిన 20 పాయింట్లు ఎంపిక కమిటీ విచక్షణ మేరకు ఇస్తుందని తెలిపారు.ఈ వాదనలను పరిగణనలోకి తీసుకున్న న్యాయమూర్తి సురేఖ ఆవేదనలో న్యాయం ఉందని భావించారు.

## అమెరికా పర్యటన!

>> తెలిపారు. ఇండియాతో తమకు మంచి రిలేషన్‌ఉందని ట్రంప్ పేర్కొన్నారు. మోడీతో ఫోన్‌లో అన్ని అంశాల గురించి చర్చించినట్లు తెలిపారు. తొలిసారి దేశాధ్యక్షుడిగా చేసిన సమయంలో ట్రంప్ తన చివరి పర్యటన ఇండియాకే వచ్చారు.




మంగళవారం భువనేశ్వర్‌లో 'ఉత్కర్ష్ ఒడిశా' మహాసదస్సు ఎగ్జిబిషన్‌ను తిలకిస్తున్న ప్రధాని మోడీ

# రాష్ట్రాన్ని గంజాయి రహితం చేద్దాం

>> తర్వాత వాటిని చేధించడం కంటే అస్సలు నేరాలు జరగకుండా నియంత్రించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు. రాష్ట్రంలో గంజాయి నియంత్రణకు చర్యలు చేపట్టి అక్రమ రవాణాను అరికట్టామని అన్నారు. నిందితులను అరెస్టు చేసి, గంజాయి పై ఉకు పాదం మోపామని అన్నారు. మాదక ద్రవ్యాల నియంత్రణకు జిల్లా ఎస్‌పి వకుల జిందల్ చేపట్టిన 'సంకల్పం' కార్యక్రమం స్ఫూర్తిదాయకమని కితాబిచ్చారు. సైబర్ మోసాలు, రహదారి భద్రత, మాదకద్రవ్యాల పట్ల అవగాహన కల్పించేందుకు యువతను, ప్రజలను చైతన్యపరిచేందుకు ప్రత్యేకంగా సంకల్ప రథంతో జిల్లా వ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఇదే స్ఫూర్తితో పనిచేసి జిల్లా పోలీస్ శాఖకు రాష్ట్రానికి మంచి పేరును తీసుకురావాలని ద్వారకాతిరుమలరావు సూచించారు. నేరాల నియంత్రణలో సాంకేతికతను వినియోగించి నేరాల కట్టడికి చర్యలు చేపడుతున్నామని అవి నేడు సత్ఫలితాలిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన సేవలను పారదర్శకంగా అందించాలని అన్నారు. విజిబుల్‌పోలీసింగ్ కు ప్రాధాన్యత నివ్వాలని, నేరాలను నియ ంత్రిస్తూ గంజాయి రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ప్రతి పోలీస్ అధికారి పనిచేయాలని అన్నారు. జిల్లా ఎస్‌పి వకుల్ జిందల్ ఈ కార్యక్రమంలో నేరాల నియంత్రణకు చేపడుతున్న చర్యలు గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేశారు. ఈ కార్యక్రమంలో విశాఖ రేంజ్‌డిఐజి గోపీనాద జెట్టి, జిల్లా ఎస్‌పి వకుల్ జిందల్,ఎపిఎస్‌పి కమాండెంట్ మాలికా గార్గ్, పార్వతీపురం మన్యం జిల్లా ఎస్‌పి ఎస్‌వి మాధవరెడ్డి,ఎఆర్ అదనపు ఎస్‌ఫి జి.నాగేశ్వరరావు, డిఎస్‌పిలు పి.శ్రీనివాసరావు, డి.భవ్యారెడ్డి, ఎస్.రాఘవులు, రాంబాబు, పలువురు సిఐలు ,ఎస్‌ఐలు పాల్గొన్నారు.

# బదలీ పిటిషన్ కొట్టివేత

>> జరిమానా విధిస్తామని సుప్రీం ధర్మాసనం హెచ్చరించింది. ఈ పిటిషన్‌పై వాదించడానికి ఎలా వచ్చారని లాయర్ మహేంద్రసింగ్‌ను జస్టిస్ త్రివేది ప్రశ్నించారు. ఇలాంటి పిటిషన్లను కూడా మీరు వాదిస్తారా అని ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇలాంటి కేసుల్లో కూడా మీలాంటి సీనియర్లు హాజరవుతారని అసలు ఊహించలేదని న్యాయస్థానం వ్యాఖ్యానించింది. ఒక్క మాట కూడా మాట్లాడొద్దంటూ పిటిషన్‌ను సుప్రీంకోర్టు డిస్మిస్ చేసింది. సిఐడి నమోదు చేసిన ఏడు కేసులు సిబిఐకి బదిలీ చేయాలని ఎపి హైకోర్టు న్యాయవాది బి. బాలయ్య పిటిషన్ దాఖలు చేశారు. బాలయ్య తరపున సీనియర్ లాయర్ మహేందర్ సింగ్ వాదనలు వినిపించేందుకు ముందుకు రాగా.. ఆయనపై కూడా జస్టిస్ త్రివేది తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. ఈ పిటిషన్‌కు సంబంధించి ఒక్క మాట మాట్లాడినా భారీ జరిమాన విధిస్తామని తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఈ పిటిషన్‌ను వాదించేందుకు మీలాంటి సీనియర్ న్యాయవాది ఎలా వచ్చారని కూడా ప్రశ్నించారు. వెంటనే ఆ పిటిషన్‌ను సుప్రీం ధర్మాసనం కొట్టివేసింది.

# పట్టాలు తప్పిన రైలింజన్

**గుంతకల్లు రైల్వే,జనవరి 28,ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజనల్ ప్రధాన కేంద్రంలో ఓ రైలింజన్ పట్టాలు తప్పింది. గుంతకల్లు రైల్వే జంక్షన్‌లో మంగళవారం సాయంత్రం విద్యుత్ ట్రిప్ షెడ్డు నుంచి స్టేషన్‌లోకి వెళ్తున్న సమయంలో పాయింట్ వద్ద ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో లాలాగూడ విద్యుత్ లోకో షెడ్డుకు చెందిన రైలింజన్ నెంబర్ 37638కి చెందిన 3 రెండు చక్రాలు పట్టాలు తప్పాయి. ప్రమాదం విషయం తెలుసుకున్న అధికారులు వెంటనే ఎఆర్‌టిని సంఘటన స్థలానికి తరలించి రైలు మార్గ పునరుద్దరణ చర్యలు చేపట్టారు.



మంగళవారం టిడిపి పార్లమెంటరీ పార్టీ సమావేశంలో సిఎం చంద్రబాబు

# ఎంపీలతో సిఎం చంద్రబాబు సమావేశం

### పార్లమెంటులో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చ

**విజయవాడ,జనవరి28,ప్రభాతవార్తప్రతినిధి:** చంద్రబాబు అధ్యక్షతన టిడిపి పార్లమెంటరీ పార్టీ సమావేశం జరిగింది. జనవరి 31 నుంచి పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు జరగనున్న నేపథ్యంలో, పార్టీ ఎంపీలకు చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. పార్లమెంటు ఉభయ సభల్లో అనుసరించాల్సిన వ్యూహాలు, నిధుల సాధనకు సమన్వయం, తదితర అంశాలపై ఎంపీలతో చర్చించారు. ఎన్డీయే కూటమి ప్రవేశపెట్టే బిల్లుల అంశంపైనా చర్చించినట్టు తెలుస్తోంది. ఈ సమావేశానికి టిడిపి ఎంపీలతో పాటు పార్టీ నేతలు కూడా హాజరయ్యారు. కాగా, టిడిపి ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు మీడియాతో మాట్లాడుతూ... వైఎస్సార్సీ ఐదేళ్లలో సాధించలేనివి తాము 7నెలల్లోనే సాధించామని చెప్పారు. అమరావతి, పోలవరంకు నిధులు తెచ్చుకున్నామని, విశాఖ స్టీల్ ప్లాంట్‌కు ప్యాకేజి తీసుకువచ్చామని వెల్లడించారు. విజయసాయిరెడ్డి ఉత్తరాంధ్రను లూటీ చేశారని, ఉత్తరాంధ్ర ప్రజల మనోభావాలను దెబ్బతీశారని ధ్వజమెత్తారు.

# ముందస్తు బెయిలుపై తీర్పు రిజర్వు

>> పూర్తి అవడంతో తీర్పును హైకోర్టు రిజర్వ్ చేసింది. కృష్ణా జిల్లా మచిలీపట్నంలో రేషన్ బియ్యం మాయంకు సంబంధించి మాజీ మంత్రి వైసీపీ నేత పేర్నినాని చుట్టూ వ్యవహారం నడుస్తోంది. అతనికి సంబంధించిన రెండు గోడౌన్లలో బియ్యం మాయం అవడం, బియ్యాన్ని ఉద్దేశపూర్వకంగా అమ్ముకున్నట్లు పెద్దఎత్తున ఆరోపణలు రావడంతో విజిలెన్స్, సివిల్స్ సప్లై, పోలీస్ శాఖలు వివిధ కోణాల్లో విచారణ జరపాయి. అయితే ఉద్దేశపూర్వకంగానే బియ్యాన్ని పక్కదారి పట్టించినట్లు నిర్ధారించారు. గోడౌన్‌లు పేర్నినాని సతీమణి జయసుధ పేరు మీద ఉన్న నేపథ్యంలో ఆమెను ఏ1గా చేర్చారు. బియ్యం మాయం వెనక అప్పటి అధికారులు, లారీ డ్రైవర్, రైస్ మిల్లు ఓనర్లపై కేసులు నమోదు చేశారు. అయితే వారిచ్చిన సమాచారం మేరకు ఏ6గా పేర్నినాని చేర్చారు పోలీసులు. విషయం తెలుసుకున్న వెంటనే హైకోర్టులో పేర్నినాని ముందస్తు బెయిల్ కోసం పిటిషన్ దాఖలు చేశారు. ఏ1గా ఉన్న నాని సతీమణి జయసుధతో పాటు మిగిలిన వారికి మచిలీపట్నం జిల్లా కోసం ఇప్పటికే బెయిల్ మంజూరు చేసింది. జయసుధకు మాత్రం ముందస్తు బెయిల్ తీసుకోవడంతో పాటు విచారణకు సహకరించాలని జిల్లా కోర్టు ఆదేశించింది. ఈ కేసు విచారణ జరుగుతున్న సమయంలో అరెస్ట్ భయంతో హైకోర్టును ఆశ్రయించారు. దీనికి సంబంధించి ఇప్పటికే నాలుగు విడతలుగా వాయిదా పడింది. ఇరువర్గాల న్యాయవాదుల వాదనలు విన్న హైకోర్టు ఈరోజు తీర్పును రిజర్వ్ చేసింది.

## వారం - వర్జ్యం

తేది : 29-01-2025, బుధవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
పుష్యమాసం, ఉత్తరాయణం,
హేమంత ఋతువు, కృష్ణపక్షం,
అమావాస్య సా.6.06
ఉత్తరాషాఢ ఉ.8.20
వర్జ్యం మ.12.09-1.40
దు.ఉ.8.54-9.58
2) మ.12.05-12.50
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం:** మనస్సుకు తోచింది చేసుకుంటూ పోవటమే తప్ప క్రమశిక్షణ కరువవుతుంది.

**వృషభం :** ఏది ఏమైనప్పటికీ ఈ రోజు చెప్పుకోదగిన ఒడిదుడుకులేవీ ఏర్పడవు. స్వల్ప ధనలాభం.

**మిథునం:** కొద్దిపాటి ముఖపరిచయం కలిగిన వ్యక్తులతో జరిపే చర్చాగోష్ఠులు ఉపయుక్తంగా పరిణమిస్తాయి.

**కర్కాటకం :** ఆర్థిక లావాదేవీలు అంతంత మాత్రంగా ఉంటాయి. ఋణాలు చేయవలసి రావచ్చు.

**సింహం:** కొత్త వ్యాపారాల ప్రయత్నాలు ముమ్మరం చేస్తారు. పలుకుబడి నామ మాత్రం పెరుగుతుంది.

**కన్య :** స్థిరమైన నిర్ణయాలు సరిగ్గా తీసుకోలేరు. ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు.

**తుల :** కుటుంబ కలహాలు మీ ప్రశాంతతకు భంగం కలిగించే సూచనలు ఉన్నాయి.

**వృశ్చికం:** సహోదరీ వర్గానికి సహాయ పడవలసి వస్తుంది. ఆరోగ్యం, వాహనాల విషయంలో మెలుకువ అవసరం.

**ధనుస్సు:** ప్రయత్నం మీద గానీ పనులు సానుకూల పడవు. ఆర్థికపరిస్థితి అనుకూలం.

**మకరం:** మిత్రులు, బంధువులతో కలిసి ఆనందంగా గడుపుతారు. దూరప్రాంతాల నుండి శుభవార్తలు.

**కుంభం:** జీవిత భాగస్వామి సలహాలు తీసుకుంటారు. నూతన ఒప్పందాలు కలిసి వస్తాయి.

**మీనం :** సోదరుల నుండి విలువైన సమాచారం అందుకొంటారు. క్రయవిక్రయాలలో లాభాలు.

# విశాఖలో భారీగా 'డేటా సిటీ'

>> ఉండగా ప్రపంచం లోని అత్యుత్తమ ఐటీ కంపెనీలను రాష్ట్రాన్ని తీసుకువచ్చేందుకు చంద్రబాబు నాయుడు ప్రభుత్వం సర్వశక్తులు ఒడ్డుతోంది. తద్వారా ఐదు లక్షల మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభించనున్నాయని ప్రభుత్వం చెబుతోంది. రాష్ట్రంలో ఐటీ పరిశ్రమలను ఏర్పాటు చేసినందుకు వచ్చే మొదటి 500 సంస్థలకు ప్రభుత్వం వరకు భూములు ఇవ్వాలన్న ఆలోచన కూడా చేస్తోంది. వీటన్నిటిని పరిశీలిస్తే హైదరాబాద్ హైటెక్ సిటీకి తలదన్నేలా విశాఖలో ఐటీ రంగం అభివృద్ధి చెందుతుంది అనడంలో ఏమాత్రం సందేహం లేదు.మౌలిక వసతుల కల్పనలో నిమగ్నమైన ప్రభుత్వం. ఇది ఇలా ఉండగా సిఎం చంద్రబాబు, ఐటీ శాఖ మంత్రి లోకేశ్ దావోస్ పర్యటనలో భాగంగా డేటా సెంటర్, ఏఐ అభివృద్ధి కేంద్రం, గ్లోబల్ బిజినెస్ సెంటర్, చిప్ తయారీ కేంద్రం, గ్లోబల్ కేపబులిటీ సెంటర్(జిసిసి) వంటివి ఏర్పాటు చేయాలని సంబంధిత సంస్థలతో చర్చలు జరిపారు. అయితే తగిన మౌలిక వసతులను సంసిద్ధం చేయాల్సిన అవసరం ఏర్పడింది. ఇందుకోసం వి.ఎం.ఆర్.డి.ఏ ఐకానిక్ భవన సముదాయాన్ని సిద్ధం చేస్తున్నారు. దీన్ని ఫిబ్రవరి మొదటి వారంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించే అవకాశం ఉంది. నౌక ఆకారంలో ఐకానిక్ భవనంవిశాఖపట్నం నగరం నడిబొడ్డున 11 అంతస్తుల్లో బహుళ అంతస్తుల కార్ల పార్కింగ్ సదుపాయంతో నిర్మిస్తున్నారు. ఈ భవనంలోని ఐదు అంతస్తుల్లో 1.90 లక్షల చదరపు అడుగుల స్థలాన్ని పార్కింగ్‌కు, అలాగే ఆరు అంతస్తుల్లోని 1.65 లక్షల చదరపు అడుగులను కార్యాలయ అవసరాలకు ఉపయోగించనున్నారు. అన్ని సౌకర్యాలతో అత్యాధునికంగా ఈ భవనాన్ని నిర్మించారు. పార్కింగ్ వసతులతోపాటు ఈ భవనానంలో గాలి, వెలుతురు వచ్చేలా సుందరంగా అద్దాలతో నిర్మించారు. విశాఖకు ప్రత్యేక గుర్తింపు.. ఐకానిక్ భవనం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఐటీ శాఖ మంత్రి లోకేష్ దావోస్ పర్యటన తర్వాత రాష్ట్రంలో ఐటి అభివృద్ధికి అడుగులు ముందుకు పడ్డాయి. ఇందులో భాగంగా నగరం నడిబొడ్డున నిర్మితమవుతున్న ఐకానిక్‌భవనం విశాఖ రూపు రేఖలను మారుస్తుందని అనడంలో ఏమాత్రం సందేహం లేదు. ఈ భవనంలో డేటా ఇంక్యుబేషన్ సెంటర్లు, గ్లోబల్ కేపబులిటీ సెంటర్లకు వీలుగా సువిశాల ప్రాంగణాలు సిద్ధంగా ఉండటంతో ఈ భవనం మొత్తాన్నీ జిసిసిలకు, బహుళ జాతి సంస్థలకు కేటాయించాలనే ఆలోచన ఉంది. ఈ భవనంలో వెంటనే కార్యకలాపాలు ప్రారంభించి, రాష్ట్ర యువతకు ఉపాధి కల్పించే పేరున్న సంస్థ కోసం ప్రభుత్వం ఎదురుచూస్తోంది. విశాఖనగరమధ్యలో అన్ని సౌకర్యాలతో అత్యాధునిక భవనం ఉండటంతో ప్రముఖ సంస్థలువస్తే ఒక బ్రాండింగ్ ఏర్పడుతుందని భావిస్తున్నారు. దావోస్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన ముగియడంతో ఈ భవన నిర్మాణాన్ని త్వరితగతిని పూర్తి చేసి, ఆయా కంపెనీలకు అందుబాటులోకి తేవాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు భావిస్తున్నట్లు తెలిసింది.


ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విజయవాడ fb.com/vaartha
Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
29-1-2025 బుధవారం సంపుటి: 30 సంచిక: 361 పేజీలు: 12 వెల: 6.50

చరిత్ర సృష్టించే 100వ ఇస్రో ప్రయోగం
అమెరికా సైన్యం నుంచి ట్రాన్స్‌జెండర్లు ఔట్

# జూన్‌లోగా నామినేటెడ్ పదవులు

- 214 మార్కెట్ కమిటీలు, 1100 ట్రస్ట్ బోర్డులకు నియామకాలు
- రెండేళ్ల పనితీరుపై సమీక్ష చేస్తాం
- సియుబిఎస్‌లో సభ్యులనే సిఫారసు చేయాలి: సిఎం చంద్రబాబు



**విజయవాడ, జనవరి28,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వంలో ఉన్న అన్ని నామినేటెడ్ పదవులు జూన్‌లోపు పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టంచేశారు. ఇతర పార్టీల నుంచి నిన్న మొన్న వచ్చి చేరిన వారి కంటే ఎప్పటి నుంచో పార్టీలో ఉండి పనిచేసిన వారిని నేతలు ప్రోత్సహించాలన్నారు. మొదటి నుంచి పార్టీని నమ్మకున్న వారికే పదవులు దక్కేలా చూడాల్సిన బాధ్యత ఎమ్మెల్యేలదేనని తేల్చిచెప్పారు. పదవి పొందిన వాళ్ల రెండేళ్ల పనితీరుపై సమీక్ష చేస్తామన్న చంద్రబాబు, దాని ఆధారంగా మళ్లీ నిర్ణయాలు, భవిష్యత్ అవకాశాలు ఉంటాయని వివరించారు. టిడిపి ముఖ్య నాయకులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు, పార్టీ ఇంఛార్జ్‌లతో సిఎం చంద్రబాబు నాయుడు మంగళవారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రభుత్వ కార్యక్రమాలు, పార్టీ వ్యవహారాలు, నేతల పనితీరు వంటి అంశాలపై ముఖ్యమంత్రి చర్చించారు. సియుబిఎస్‌లో సభ్యులుగా ఉంటేనే నామినేటెడ్ పదవులకు సిఫారసులు చేయాలని నేతలకు సూచించారు.

ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎంపిలు పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని... కార్యకర్తలకు, ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండాలని సూచించారు. చరిత్రలో తిరుగులేని విజయాన్ని అందించిన ప్రజలు, కార్యకర్తల ఆశలు తీర్చేందుకు, ఆకాంక్షల మేరకు ప్రతి ఒక్కరూ పనిచేయాలన్నారు. 2029లో మళ్లీ గెలిచేలా ప్రతి ఒక్కరి పనితీరు ఉండాలన్నారు. వ్యవసాయ మార్కెట్ కమిటీలు, దేవాలయ కమిటీల నియామకంపై ఎమ్మెల్యేలు సరైన ప్రతిపాదనలు పంపాలని సూచించారు. వ్యవసాయ మార్కెట్ కమిటీలు, దేవాలయ కమిటీల నియామకంపై ఎమ్మెల్యేలు సరైన ప్రతిపాదనలు పంపాలన్నారు. వ్యవసాయ మార్కెట్ కమిటీలు, దేవాలయ కమిటీల్లో పదవి ఆశిస్తున్న వాళ్లు క్యాబ్స్ (క్లస్టర్, యూనిట్, బూత్, సెక్షన్) విభాగాల్లో సభ్యులుగా ఉండాలన్నారు. పదవులు పొందే ప్రతి ఒక్కళ్లు పార్టీ స్ట్రక్చర్ అయిన క్లస్టర్, యూనిట్, బూత్, సెక్షన్‌లో ఉండాలని... అలాంటి వారినే పదవుల కోసం నాయకులు సిఫారసు చేయాలని వెల్లడించారు.

ఏ స్థాయి వారు అయినా క్యాబ్స్‌లో మెంబర్‌గా ఉండాలన్నారు. 214 మార్కెట్ కమిటీలు ఉన్నాయని 1100 ట్రస్ట్ బోర్డులు ఉన్నాయని.. రానున్న రోజుల్లో ఈ నియామకాలు పూర్తి చేస్తామని చెప్పారు. జూన్‌లోపు ప్రభుత్వంలో ఉన్న అన్ని నామినేటెడ్ పదవులు పూర్తి చేస్తామని తెలిపారు. పదవి పొందిన వాళ్ల రెండేళ్ల పనితీరుపై సమీక్ష చేస్తామని. కష్టపడిన కార్యకర్తలు, నాయకులకు న్యాయం చేసేలా నామినేటెడ్ పదవులు ఇస్తామని వెల్లడించారు. తెలుగుదేశం ముఖ్య నాయకులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు, పార్టీ ఇంఛార్జ్‌లతో సీఎం చంద్రబాబు టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రభుత్వ కార్యక్రమాలు, పార్టీ వ్యవహారాలు, నేతల పనితీరు వంటి అంశాలపై ఇందులో చర్చించారు. క్లస్టర్, యూనిట్, బూత్, సెక్షన్‌లో సభ్యులుగా ఉంటేనే నామినేటెడ్ పదవులకు సిఫారసులు చేయాలని నేతలకు సూచించారు. ప్రభుత్వ పనితీరును నిరంతరం పర్యవేక్షించుకుంటూ, మెరుగుపరుచుకుంటూ పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. 2029లో మళ్లీ గెలిచేలా ప్రతి ఒక్కరి పనితీరు ఉండాలని తేల్చి చెప్పారు. 7 నెలల కాలంలో ఎన్నో పథకాలు, కార్యక్రమాలు, >>2

## సిఎం చంద్రబాబు సిఐడి కేసుల బదలీపై పిటిషన్ కొట్టివేత

**విజయవాడ,జనవరి28,ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి చంద్రబాబుపై ఉన్న సిఐడి కేసులను సిబిఐకి బదిలీ చేయాలంటూ దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. ఏడు కేసులు సిబిఐకి బదిలీ చేయాలంటూ హైకోర్టు న్యాయవాది బి.బాలయ్య ఈ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై ఇవాళ న్యాయస్థానం విచారణ చేపట్టింది. ఈ క్రమంలో ఇది పూర్తిస్థాయిలో తప్పుడు పిటిషన్ అని జస్టిస్ బేలా త్రివేది నేతృత్వంలోని ధర్మాసనం అసహనం వ్యక్తం చేసింది. పిటిషన్‌కు సంబంధించి ఒక్క మాట మాట్లాడినా భారీగా జరిమానా విధిస్తామని జస్టిస్ బేలా త్రివేది హెచ్చరించారు. బాలయ్య తరఫున వాదనలు వినిపించడానికి సీనియర్ న్యాయవాది మణీందర్ సింగ్ సిద్ధమయ్యారు. ఈక్రమంలో ఇది పనికిమాలినపిటిషన్ అంటూ న్యాయ స్థానం వ్యాఖ్యానించింది.
దీనిపై ఒక్క మాట మాట్లాడినా భారీ >>2



## ప్రధాని మోడీ వచ్చేనెల అమెరికా పర్యటన!

**వాషింగ్టన్, జనవరి 28:** ప్రధాని మోడీ అమెరికా పర్యటనకు వెళ్లే అవకాశాలు ఉన్నాయి. ఫిబ్రవరిలో మోడీ వైట్‌హౌస్‌ను విజిట్ చేయనున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తెలిపారు. దేశాధ్యక్షుడిగా రెండోసారి ఎన్నికైన ట్రంప్‌తో ప్రధాని మోడీ ఫోన్‌లో మాట్లాడారు. ఆ ఫోన్ సంభాషణ గురించి ట్రంప్ వెల్లడించారు. ఫ్లోరిడాలోని జాయింట్ బేస్ ఆండ్రూస్ నుంచి ఎయిర్ ఫోర్స్ వన్ విమానంలో వెళుతున్న సమయంలో ట్రంప్ రిపోర్టర్లతో మాట్లాడారు.
భారత్ ప్రధాని మోడీతో ఫోన్‌లో మాట్లాడానని, ఆయన వైట్‌హౌస్‌కు రానున్నారని, బహుశా ఫిబ్రవరిలో ఆయన శ్వేత సౌధాన్ని విజిట్ చేసే ఛాన్సు ఉన్నట్లు >>2



## అదనపు సొలిసిటర్ జనరల్‌గా ధనంజయ

**విజయవాడ జనవరి 28 ప్రభాతవార్త ప్రతినిధి:** కేంద్ర ప్రభుత్వం తరపున హైకోర్టులో వాదనలు వినిపించేందుకు అదనపు సొలిసిటర్ జనరల్‌గా సీనియర్ న్యాయవాది చల్లా ధనంజయ నియమితులయ్యారు. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఈ నియామకానికి ఆమోదం తెలపడంతో కేంద్ర న్యాయశాఖ నోటిఫికేషన్ జారీ చేసింది. ధనంజయ మూడేళ్ల పాటు ఈ పదవిలో కొనసాగుతారని పేర్కొంది. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలో ధనంజయ జన్మించారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం న్యాయ కళాశాలలో ఎల్ఎల్‌బి పూర్తి చేసి, 1983లో న్యాయవాదిగా పేరు నమోదు చేసుకున్నారు. 1983-87 వరకు రాజమహేంద్రవరంలో న్యాయవాదిగా ప్రాక్టీసు చేశారు. ఆ తర్వాత ప్రాక్టీసును హైకోర్టుకు మార్చారు. 2022 లో హైకోర్టు ఆయనకు సీనియర్ న్యాయవాది హోదాను ఇచ్చింది.

రాష్ట్రానికి వచ్చే రెవెన్యూ సంక్షేమ చర్యలకే
సూపర్‌సిక్స్ పథకాలకు ప్రభుత్వం కట్టుబడి ఉంది: సిఎం చంద్రబాబు
2లో

## ఎబివి సస్పెన్షన్‌ను క్రమబద్ధీకరిస్తూ సర్కార్ ఉత్తర్వులు జారీ

**విజయవాడ,జనవరి28,ప్రభాతవార్తప్రతినిధి:** విశ్రాంత ఐపిఎస్ అధికారి ఎబి వెంకటేశ్వర రావు సస్పెన్షన్ కాలాన్ని క్రమబద్ధీకరిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఆ కాలాన్ని విధులు నిర్వహించినట్టుగా క్రమబద్ధీకరిస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ ఉత్తర్వులు ఇచ్చారు. వైఎస్సార్సీపీ హయాంలో ఎబివిపై రెండు దఫాలుగా జగన్ ప్రభుత్వం సస్పెన్షన్ వేటు వేసింది. 2020 ఫిబ్రవరి 2 నుంచి 2022 ఫిబ్రవరి 7 వరకూ మొదటి దఫా, రెండో విడతలో 2022 జూన్ 28 తేదీ నుంచి 2024 మే 30 తేదీ వరకూ మరో మారు సస్పెన్షన్ వేటు వేసింది.
ఇటీవలే రాష్ట్ర ప్రభుత్వం ఎబివిపై నమోదైన అభియోగాలను ఎత్తివేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఆయనపై నమోదైన అభియోగాలకు సరైన ఆధారాలు లేవని పేర్కొంటూ విచారణను వెనక్కు తీసుకుంటున్నట్టు స్పష్టం చేసింది. ప్రస్తుతం ఎబివి ఉద్యోగ విరమణ చేయటంతో ఆయన రెండు >>2



మంగళవారం పాఠశాల, ఇంటర్మీడియట్ విద్యపై అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న మంత్రి లోకేష్

## ప్రతి శనివారం 'నో బ్యాగ్'డే

**ఉపాధ్యాయులకు ఇక ఒకటే యాప్: మంత్రి లోకేష్ ఆదేశం**

**విజయవాడ,జనవరి28,ప్రభాతవార్తప్రతినిధి:** పాఠశాల విద్యలో గత వైసీపీ ప్రభుత్వం అనాలోచితంగా తీసుకువచ్చిన జీవో 117 ఉపసంహరణపై క్షేత్రస్థాయిలో ఉపాధ్యాయులు, వివిధ సంఘాల నుంచి అభిప్రాయ సేకరణ చేసిన తర్వాత అందరికీ ఆమోదయోగ్యమైన పరిష్కారాన్ని సూచించాలని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ అధికారులను ఆదేశించారు. పాఠశాల, ఇంటర్మీడియట్ విద్యపై అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. జీవో 117 ఉపసంహరణపై ఆయా జిల్లాల కలెక్టర్ల ఆధ్వర్యంలో క్షేత్రస్థాయిలో పాఠశాల విద్య డైరెక్టర్ నిర్వహించిన సన్నాహక సమావేశాలలో వచ్చిన అభిప్రాయాలను, సూచనలను ఈ సందర్భంగా అధికారులు మంత్రికి వివరించారు. ఆయా సూచనలను పరిగణనలోకి తీసుకుని ఏ విద్యార్థి డ్రాప్ అవుట్ అవకుండా చర్యలు చేపట్టాలని మంత్రి ఆదేశించారు.అతిత్వరలోనే చేపట్టబోయే ఉపాధ్యాయ బదిలీ చట్టం పైనా >>2

## పోలవరం ఎడమకాల్వ 6 నెలల్లో పూర్తి

**జైకా, నాబార్డు త్రిబుల్‌ఆర్ వంటి పథకాల నుండి నిధుల మంజూరుపై సమీక్ష జరిపిన మంత్రి నిమ్మల**



**విజయవాడ,జనవరి28,ప్రభాతవార్తప్రతినిధి:** పోలవరం ఎడమ కాల్వ పనులు ఈఏడాది జూలై నాటికి పూర్తిచేయాలని అధికారులు, ఎజెన్సీలకు మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు ఆదేశాలు ఇచ్చారు.ఇదొక రికార్డును సృష్టించేదిగా ఉండాలన్నారు. అధికారులు దృష్టి పెడితే నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా పోలవరం ప్రాజెక్టును సమగ్రంగా పూర్తి చేయడానికి వీలు చేకూరుతుందన్నారు. విజయవాడ ఇరిగేషన్ క్యాంపు కార్యాలయంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ సాయిప్రసాద్, ఇఎన్సీ వెంకటేశ్వరరావు,ఇతర ఇరిగేషన్ అధికారులతో మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు సమీక్షను మంగళవారం నిర్వహించారు. ఇరిగేషన్ శాఖాపరమైన అడ్డంకులను అధిగమించి, డిఇఇ, ఇఇ ప్రమోషన్స్ ఇవ్వడంపై చర్చ. జైకా, నాబార్డ్, ఆర్ఆర్ఆర్ వంటి పథకాల నుండి నిధులు మంజూరుపై నివేదికలు సిద్ధం చేసుకోవడంపై సమీక్ష నిర్వహించారు.ఎఇఇల డైరెక్ట్ రిక్రూట్మెంట్, లష్కర్ల స్థితిగతులు ఇతర ఇరిగేషన్ అంశాలపై సమాలోచన చేసారు.ఈ సమావేశంలో వరుసగా రెండవ రోజున నిమ్మల పోలవరం లెఫ్ట్ కెనాల్ పనులపై అధికారులుతో పలు అంశాలపై సమగ్రంగా చర్చించారు..గత 5సంవత్సరాలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విధ్వంశకర పాలనకు ఇరిగేషన్ శాఖే ఒక నిదర్శనమని, పడకేసిన ప్రాజెక్టున్నింటినీ పునర్నిర్మాణం చేసే దశలో ఒక్కో ప్రాజెక్టుపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక దృష్టిపెట్టి, రాష్ట్రాన్ని కరువు రహితంగా మార్చే తలంపుతో పని చేస్తున్నారని తెలిపారు. నాడు తెలుగు దేశం ప్రభుత్వం అధికారంలో ఉండి ఉంటే, పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసి, గోదావరి జలాలు అటు ఉత్తరాంధ్రకు, ఇటు రాయలసీమకు తరలించేవారమన్నారు.
దురదృష్టవశాత్తూ 2019లో అధికారం మారడంతో, 17 నెలలు పోలవరం ప్రాజెక్ట్‌లో ఏజెన్సీలను లేకుండా చేసి, అక్కడ పని చేసే అధికారులందరినీ బదిలీలు చేసారన్నారు. పోలవరం ప్రాజెక్టు ఆలనా పాలనా పట్టించుకోకపోవడంతో, 2020లో వచ్చిన వరదలకు డయాఫ్రమ్ వాల్ ధ్వంశమైంది అని అన్నారు. 2024 ఎన్నికల్లో ఎన్డీయే కూటమి గెలిచిన తరువాత, చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేసిన మొదటి వారంలోనే పోలవరం ప్రాజెక్టును సందర్శించారంటే, పోలవరం ప్రాజెక్టుకు ఈ ప్రభుత్వం ఇచ్చే ప్రాధాన్యత అర్థమౌతోందన్నారు. రెండో క్షేత్ర పర్యటన కూడా పోలవరం లెఫ్ట్ కెనాల్‌ను సందర్శించారంటే, గోదావరి జలాలను ఉత్తరాంధ్ర ప్రాంతానికి తీసుకెళ్లడానికి ఎంత ప్రాధాన్యత ఇస్తున్నారో తెలుస్తుందన్నారు. పోలవరం ప్రాజెక్టు పైన గానీ, ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్టుల పైనా ముఖ్యమంత్రి చంద్రబాబు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు.
క్లిష్టతరమైన ఆర్థిక పరిస్థితులున్నాకూడా పోలవరం ప్రాజెక్టు పూర్తయ్యేలోపుగానే, పుష్కర, పురుషోత్తమపట్నం ఎత్తిపోతల పథకాల ద్వారా కొంత నీరైనాసరే ఉత్తరాంధ్రకు తరలించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యంతో ఉన్నారని వివరించారు. ఆయన లక్ష్యానికి అనుగుణంగా పోలవరం లెఫ్ట్ కెనాల్ పనులు 2025 జూలై నాటికి పూర్తి చేసి, ఉత్తరాంధ్రకు గోదావరి జలాలు తీసుకెళ్లాలనే తలంపుతో 1050 కోట్ల రూపాయలు నిధులు కేటాయించి, మొదటి దశలో టెండర్లు పిలిచి, ఏజెన్సీలకు పనులు అప్పగించడం జరిగిందని పేర్కొన్నారు. ఈరోజు సంబందిత అధికారులు, ఏజెన్సీలతో సమీక్ష నిర్వహించడం >>2

## విశాఖలో భారీగా 'డేటా సిటీ'

- 90 రోజుల్లో ప్రారంభం కానున్న టిసిఎస్
- కొత్త క్యాంపస్‌కోసం ఇన్ఫోసిస్ పరిశీలన
- వచ్చే నెల ఐకానిక్ భవనం ప్రారంభించనున్న సిఎం చంద్రబాబు

**విశాఖపట్నం, జనవరి 28, ప్రభాతవార్త:** ఆర్థిక రాజధానిగా వెలుగొందుతున్న విశాఖలో హైదరాబాద్ తరహాలో డేటా సిటీని ఏర్పాటు చేయాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కల నెరవేరబోతోంది. 2014లో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు విశాఖకు కొన్ని ఐటీ కంపెనీలు వచ్చాయి. విశాఖ ఐటీ సెజ్ నుంచి అంతంత మాత్రంగానే ఐటీ ఎగుమతులు జరిగాయి. ఆ తర్వాత వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, ఒకటి రెండు ప్రముఖ ఐటీ కంపెనీలు విశాఖ వైపు మొగ్గు చూపాయి. ఆ సమయంలో ఏపీలో ఐటీ రంగంలో వచ్చిన కొత్త ఉద్యోగాలు అంతంత మాత్రమే. చంద్రబాబు నాయుడు మళ్లీ అధికారంలోకి వచ్చాక, ఆంధ్రప్రదేశ్‌కు మరి ముఖ్యంగా విశాఖకు ఐటీ కంపెనీలు పెద్ద ఎత్తున తరలివస్తున్నాయి. హైదరాబాదులోని హైటెక్ సిటీ మాదిరి విశాఖలో డేటా సిటీ ఏర్పాటు చేసేందుకు మధురవాడలోని 500 ఎకరాలను కూడా సిద్ధం చేశారు. ఇందులో హౌసింగ్ డేటా సెంటర్స్, కృత్రిమ మేధా హబ్‌లు ఏర్పాటు కానున్నాయి. ఇదిలా ఉండగా డేటా సిటీ ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చిన గూగుల్ సంస్థకు 80 ఎకరాలు స్థలాన్ని మంజూరు చేయటానికి ప్రభుత్వం సంసిద్ధత వ్యక్తం చేసింది.
టిసిఎస్ సంస్థ విశాఖలో తన కార్యకలాపాలను 90 రోజుల్లో ప్రారంభించనుంది. ఈ సంస్థ రానున్న రెండేళ్లలో శాశ్వత భవనాన్ని నిర్మించేందుకు ప్రణాళికలు రూపొందిస్తుంది. దీనికోసం 30 ఎకరాలను ప్రభుత్వం కేటాయించింది. విశాఖ ఐటీ సెజ్‌లో తాత్కాలిక భవనంలో కార్యకర్తలు కొనసాగిస్తున్న ఇన్ఫోసిస్, శాశ్వత భవన నిర్మాణానికి చర్యలు చేపట్టింది. ఇదిలా >>2



ప్రారంభానికి సిద్ధమవుతున్న విశాఖలోని ఐకానిక్ భవనం

## పేర్ని నాని ముందస్తు బెయిలుపై తీర్పు రిజర్వు

**విజయవాడ,జనవరి28,ప్రభాతవార్తప్రతినిధి:** మాజీ మంత్రి పేర్ని నాని ముందస్తు బెయిల్ పిటిషన్‌పై తీర్పును ఎపి హైకోర్టు రిజర్వ్ చేసింది. పేర్నినాని, ఆయన సతీమణి జయసుధపై ఉన్న గోడౌన్‌లో రేషన్ బియ్యం మాయం కేసులపై హైకోర్టులో ఈరోజు వాదనలు జరిగాయి. మచిలీపట్నంలో పేర్ని సతీమణి జయసుధ పేరుతో ఉన్న గోడౌన్‌లో పౌరసరఫరాల శాఖకు చెందిన బియ్యం మాయం కేసులో పేర్ని నానిని పోలీసులు నిందితులుగా చేర్చారు. ఈ కేసులో ప్రభుత్వం తరఫున అడ్వకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్, పేర్ని తరపున సీనియర్ న్యాయవాది రవి వాదనలు వినిపించారు. ఇరుపక్షాల వాదనలు >>2



సమావేశంలో మాట్లాడుతున్న డిజిపి ద్వారకా తిరుమలరావు

## రాష్ట్రాన్ని గంజాయి రహితం చేద్దాం

**- డిజిపి ద్వారకా తిరుమలరావు**

**విజయనగరం, జనవరి 28 ప్రభాతవార్త ప్రతినిధి :** ఆంధ్రప్రదేశ్‌ను గంజాయి రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్క పోలీసు అధికారి కృషి చేయాలని రాష్ట్ర డిజిపి , ఎపిఎస్ఆర్‌టిసి ఎం.డి సిహెచ్. ద్వారకా తిరుమలరావు అన్నారు. విజయనగరం జిల్లా పోలీస్ కార్యాలయాన్ని ఆయన మంగళవారం సందర్శించారు. తొలుత ఆయనకు జిల్లా ఎస్‌పి వకుల్ జిందల్‌తో పాటు మన్యం జిల్లా ఎస్‌పి ఎస్‌వి మాధవరెడ్డి, ఎపిఎస్‌పి కమాండెంట్ మల్లికా గార్గ్ తదితరులు పూలమొక్కలు అందజేసి మర్యాద పూర్వకంగా స్వాగతం పలికారు. అనంతరం ద్వారకా తిరుమలరావు పోలీసుల నుంచి గౌరవ వందనాన్ని స్వీకరించారు. జిల్లా పోలీస్ అధికారులతో సమావేశమయ్యారు. శాంతి భద్రతల పరిరక్షణకు నేరాల నియంత్రణకు జిల్లా పోలీస్ శాఖ చేపట్టిన చర్యలు సమీక్షించారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ నేరాలు నమోదయిన >>2



## జ్యోతి సురేఖకు ధ్యాన్‌చంద్ ఖేల్‌రత్న ప్రదానం చేయండి




**కేంద్ర కీడల శాఖకు హైకోర్టు ఆదేశం**

**విజయవాడ.జనవరి28,ప్రభాతవార్తప్రతినిధి:** ఆర్చరీ(విలు) క్రీడాకారిణి వెన్నం జ్యోతి సురేఖకు మేజర్ ధ్యాన్ చంద్ ఖేల్ రత్న అవార్డును ప్రదానం చేయాలని కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రికి హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. జ్యోతి సురేఖకు భారతదేశ అత్యున్నత క్రీడా గౌరవం కల్పించాలని హైకోర్టు సూచించింది. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఆమె సాధించిన విజయాలు పరిగణలోకి తీసుకోవాలని ఉత్తర్వుల్లో పేర్కొంది. అన్ని విషయాలు క్షుణ్ణంగా సమీక్షించిన తర్వాత న్యాయస్థానం తీర్పు వెలువరించింది. తనకు ధ్యాన్ చంద్ ఖేల్ రత్న అవార్డు విషయంలో అన్యాయం జరిగిందంటూ 2023లో హైకోర్టులో జ్యోతి సురేఖ రిట్ పిటిషన్ వేశారు. పిటిషనర్ తరపున సీనియర్ న్యాయవాది ఉన్నం మురళీధర్ రావు, ఉన్నం అఖిల్ చౌదరిలు వాదనలు వినిపించారు. కేంద్ర క్రీడలశాఖ నిర్ణయించిన ప్రమాణాల ప్రకారం 148.74 పాయింట్లు పొందారని ఆమె తరపు న్యాయవాది వాదనలు వినిపించారు. ఖేల్‌రత్నకు ఎంపికైన ఇండియన్ బ్యాడ్మింటన్ క్రీడాకారులు సాత్విక్ సాయిరాజ్ రంకిరెడ్డి, చిరాగ్ శెట్టి 58.5 పాయింట్లు పొందారని న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. ఒకేసారి 3 బంగారు పతకాలు: పిటిషనర్ సాధించిన పాయింట్లను ఎంపిక కమిటీ (సెలక్షన్ కమిటీ) పరిగణనలోకి తీసుకోకపోవడం, సహేతుకమైన కారణం లేకుండా పిటిషనర్‌కు ఖేల్‌రత్న అవార్డును >>2

# వార్త

పనిని ఎందుకు తప్పుగా చేశారో తెలియచేయడానికి పట్టే కాలం కంటే ఆ పనిని సరిగ్గా చేయడానికి తక్కువ సమయం పడుతుంది.

న-లాంగ్‌ఫెలో

## సుడిగుండంలో 'సహకారం'

'అప్పిచ్చువాడు, వైద్యుడు, ఎప్పుడు ఎడతెగక పారు యేరున్, ద్విజుడున్ చొప్పడిన ఊర నుండున్ చొప్పడకున్నటి ఊరు చొరకుమ్ సుమతీ అంటూ కొత్త ప్రదేశాలు స్థిరపడాలనేవారికి సుమతీ శతకకారుడు కొన్ని స్పష్టమైన సూచనలు చేశారు. అందులో మొట్టమొదటిది అప్పు. అప్పుకు అంతటి ప్రాధాన్యం ఇచ్చారు ఆనాటి పెద్దలు. ఆరోగ్యం, నీరు కంటే అప్పిచ్చువారికే అగ్రతాంబూలం ఇచ్చారు. ఇది కొత్తగా వచ్చింది కాదు, కొత్తగా చెప్పేది కాదు. ఎంతో అనుభవంతో కాచివడబోసి సుమతీ శతకకారుడు వెల్లడించిన నీతి ఇది. పూర్వీకుల నుంచి గ్రామీణ రంగంలో రైతులను ఆదుకునేందుకు అప్పులు అందించే వ్యవస్థ ఏదో ఒకరూపంలో కొనసాగుతూనే ఉంది. రాజుల కాలంలో కానీ, ఆ తర్వాత కానీ గ్రామంలోఅ వసరాన్ని బట్టి రుణసహాయం అందించేవారు. ఆనాడు లాభాపేక్ష ఉండేదికాదు. రైతులు, అప్పులు ఇచ్చేవారి మధ్య అవినాభావ సంబంధం ఉండేది. ఎంతో మానవతా విలువలు ఉండేది. ఒకరినొకరు ఆదుకోవాలనే తపన, ఆరాటం ఉండేవి. కానీ దిగజారుతున్న మానవ విలువలతోపాటు ఆ వ్యవస్థ కూడా కేవలం లాభాపేక్ష ధ్యేయంగా మారి అధిక వడ్డీలు, అపరాధ వడ్డీలు అంటూ అమాయకులను దోపిడీ చేయడం ఆరంభించింది. రైతు అవసరాలను ఆసరాగా తీసుకొని 'నాగు'లంటూ పంటకాలానికి బస్తాకు రెట్టింపు వసూలు చేసే విధానం చోటు చేసుకున్నది. ఈ నాగులు, అపరాధ వడ్డీలు చెల్లించలేక ఎన్నో కుటుంబాలు వీధినపడ్డాయి. దీన్ని నుంచే వెట్టిచాకిరి ఆవిర్భవించింది. ఒక దశలో ఆనాటి బ్రిటిష్ ప్రభుత్వానికి కూడా ఇదొక సమస్యగా రూపాంతరం చెందింది. అప్పులభారం భరించలేక అప్పులు ఇచ్చేవారి దౌర్జన్యాలను ఎదిరించలేక అసలు వ్యవసాయానికే మంగళం పాడే పరిస్థితులు ఏర్పడ్డాయి. దీంతో అటు వడ్డీవ్యాపారులను కట్టడి చేయలేక, ఇటు రైతులను ఆదుకోలేక ఆనాటి బ్రిటిష్ పాలకులు సతమతమయ్యారు. ఎన్నో కమిటీలు, సుదీర్ఘ అధ్యయనాల అనంతరం గ్రామీణ పరిస్థితులను అర్థం చేసుకొని 1904లో సహకార వ్యవస్థకు శ్రీకారం చుట్టారు. 1911 మార్చి 17న గుంటూరులో జిల్లాస్థాయి సహకారబ్యాంకు ఆవిర్భవించింది. ఆ తర్వాత అయ్యదేవర కాళేశ్వరరావు, భోగరాజుపట్టాభి సీతారామయ్య వంటి పెద్దలు కలిసి విజయవాడ కో ఆపరేటివ్ బ్యాంకు స్థాపించారు. మరికొంత కాలానికి అందులో నుంచి విడిపోయిన పట్టాభి సీతారామయ్య భూములను తనఖాపెట్టుకొని దీర్ఘకాలరుణాలు ఇచ్చే భూతనఖా బ్యాంకులను భారతదేశంలోనే మొట్టమొదటిసారిగా కృష్ణాజిల్లా గుడ్లవల్లూరులో 1925 అక్టోబరు31వ తేదీన శ్రీకారం చుట్టడంతో గ్రామీణ రంగంలో రుణవసతి కల్పించడంలో విప్లవాత్మక మార్పులు చోటుచేసుకున్నాయి. అందరు రైతులు కాకపోయినా కొందరికి కొంతమేర ఈ బ్యాంకులు ఊరట కల్పించాయి. ఈ వ్యవస్థను నీరుగార్చేందుకు అప్పట్లోనే కొందరు భూస్వాములు, వడ్డీ వ్యాపారులు ఎవరివంతు వారుకృషిచేశారు. అయినా అదిరైతుల విశ్వాసం చూరగొంటూ అంచలంచెలుగా ఎదిగింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి 1964లో సహకార చట్టం వచ్చింది. రైతుల కష్టాన్నివడ్డీ, చక్రవడ్డీ రూపంలో దోచుకుంటున్న కొందరువ్యాపారులకు పెత్తందార్లకు ఇది ఇబ్బంది కలిగించినా రైతులకు మాత్రం వరప్రసాదంగా పరిణమించింది. ఆనాడు వడ్డీ వ్యాపారులు డబ్బు వసూలు చేయడంలో ఎంతటి కర్కశంగా వ్యవహరించేవారో ఇప్పటికీ కథలు కథలుగా చెప్పుకుంటారు. మొత్తం మీద సహకార వ్యవస్థ గ్రామీణ రంగంలో ఆ బాధలు తప్పిపోయాయనే రైతులు ఆనందించారు. అంచలంచెలుగా ఎదిగి వేలాది కోట్ల రూపాయలు అప్పులు ఇచ్చేస్థాయికి సహకార రంగం చేరుకున్నది. మరెన్నోరైతు సహకార సంఘాలు ఆవిర్భవించి దేశానికి ఆదర్శంగా నిలిచాయి. కానీ ఈ వ్యవస్థలో రాజకీయాలు ప్రవేశించడంతో క్రమేపి క్షీణదశ ఆరంభమైందని చెప్పొచ్చు. ఎన్నోసహకార సంఘాల ఆర్థిక పరిస్థితి అంతకంతకు దిగజారిపోయింది. నష్టాల ఊబిలో కూరుకుపోయాయి. కొన్ని సహకార సంఘాలు తమ ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితులు ఎదుర్కొంటున్నాయి. ఎంతో పవిత్ర ఆశయంతో ప్రవేశపెట్టిన ఈ వ్యవస్థ రాజకీయ జోక్యంతో కనుమరుగౌతుందేమోననే అనుమానాలు, ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. అన్నదాతలకు క్రమేణ సహకార రంగానికి దూరమైపోతున్నారు. పాలకులు ప్రకటిస్తున్న రుణమాఫీ సకాలంలో అందివ్వకపోవడం, నిబంధనల్లో మార్పులు చేయడంతో గందరగోళ పరిస్థితులు ఏర్పడుతున్నాయి. సహకార చట్టంలో కూడా ఎన్నిమార్పులు, చేర్పులు చేశారోచెప్పలేం. భూములున్న రైతులే కాదు. భూములు లేనివారిని కూడా సభ్యులుగా చేర్చుకున్నారు. ఓట్ల కోసం ఇష్టానుసారంగా సభ్యత్వాన్ని పెంచారు. 'ఒకరి కోసం అందరు, అందరి కోసం ఒకరు నిలిచి' అన్న సహకార స్ఫూర్తికి ప్రమాదం వాటిల్లే పరిస్థితులు ఏర్పడ్డాయి. వీటిని అధిగమించేందుకు సహకారరంగాన్ని మరింత పటిష్టం చేసేందుకు కేంద్ర పాలకులు ఇటీవలకాలంలో కొన్నిచర్యలు చేపట్టారు. కేంద్ర ప్రభుత్వం 2021 లో సహకార రంగం కోసం ప్రత్యేక మంత్రిత్వశాఖను ఏర్పాటు చేసింది. గత రెండేళ్లలో తెలంగాణ, తమిళనాడు, కేరళ, ఉత్తరప్రదేశ్, ఉత్తరాంచల్, మహారాష్ట్రల్లో ప్రాథమిక వ్యవసాయసహకార రుణసంస్థల కంప్యూటరీకరణ చేపట్టారు. ఏదిఏమైనా కోట్లాది మందికి సేవలందిస్తున్న సహకార రంగంలో రాజకీయజోక్యం తగ్గించి పటిష్టతకు రాజకీయాలకు అతీతంగా కేంద్ర, రాష్ట్ర పెద్దలు త్రికరణ శుద్ధిగా కృషి చేయాలి.

క్రమశిక్షణ నుంచే జీవితం తన విలువను పొందుతుంది. కాబట్టి జీవితపు క్రమశిక్షణ అన్నది జీవితం కంటే చాలా అమూల్యమైనది.

తిరుక్కురళ్

అనుభవించడం కంటే అనుభవం కోసం ఎదురు చూడటంలోనే మనిషి జీవితం ఎక్కువ కాలం గడిచిపోతుంది.

వోల్టేర్

## ప్రజావాక్కు



### ప్రవాస భారతీయులపై ప్రభావం పడనుందా!

రెండోసారి అధికారంలోకి వచ్చిన డొనాల్డ్ ట్రంప్, అధ్యక్ష బాధ్యతలు చేపట్టగానే ఆదేశంలో ఉంటున్న విదేశీయులకు ముచ్చెమటలు పట్టిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇప్పటి వరకూ అమెరికాలో పుట్టిన ప్రతీ వ్యక్తికి లభించే జన్మతః పౌరసత్వాన్నిరద్దుచేస్తూ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌జారీ చేయడంతో అక్కడ ఉంటున్న విదేశీయులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ప్రతీ సంవత్సరం అమెరికాకు వెళ్లి అక్కడే స్థిరపడుతున్నభారతీయుల సంఖ్యభారీగా పెరుగుతుంది. ఇందులో అధికంగా మన తెలుగువారు ఉండటంతో అసలు ఏం జరుగుతోందోనే భయం వారిని వెంటాడుతుంది. 2024చివరినాటికి అమెరికాలో 54లక్షల మంది ప్రవాస భారతీయులు ఉంటున్నారు.

-దాసం వెంకటరెడ్డి, బెంగుళూరు

### హోం మంత్రి వివరణ ఇవ్వాలి!

రాష్ట్ర శాసనసభ ఉపసభాపతి రఘురామ కృష్ణంరాజు గారిని పోలీసు కస్టడీలో వేధింపులకు గురి చేసిన కేసులో దర్యాప్తులో పలులోపాలను రాజుగారు ప్రతి సందర్భంలో నూమీడియా ద్వారా ప్రజలకు తెలియజేస్తున్నారు. వారు చెబుతున్న దర్యాప్తు వైఫల్యాలపై హోంమంత్రి లేదా రాష్ట్ర డిజిపివివరణ ఇవ్వాలి. అప్పటి అధికార పార్టీ పార్లమెంటు సభ్యుడుగా ఉన్న రఘురామ కృష్ణంరాజు గారిపైనే పోలీసు జులుం ప్రదర్శించారు. అయినా ఇప్పటికీ ఆయనకు న్యాయం జరగడం లేదు. ఆయన పరిస్థితే ఇలా ఉంటే ఇక సామాన్యులకు ఈ పాలనలో ఏం భరోసా ఉన్నట్లు? ఎవ్వరినీ వదలం, రెడ్‌బుక్ అంటూ మాటలు చెబితే జనం విశ్వసించరు!

- గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరు జిల్లా

### కరవు భత్యం మంజూరులో జాప్యం

తెలంగాణప్రభుత్వంరాష్ట్రంలోనిఉద్యోగ, ఉపాధ్యాయులు, పెన్షనర్స్‌కు కరువు భత్యం మంజూరు చేయడంలో తీవ్ర జాప్యం చేస్తోంది. ఇప్పటికే సుమారు నాలుగు డి.ఏ లు పెండింగ్‌లో వున్నాయి. ప్రభుత్వం డి.ఏ మంజూరులో జాప్యం వల్ల ఆయా ఉద్యోగులు అసంతృప్తిలో వున్నారు. ఒకవైపునిత్యావసర వస్తువులధరలుఆకాశాన్ని అంటాయి. పెరుగుతున్నధరల కనుగుణంగా కరువు భత్యం ఇవ్వాలి. పెండింగ్‌లో వున్న అన్ని డి.ఏలను మంజూరు చేయాలి.

-కామిడి సతీష్ రెడ్డి జయశంకర్ భూపాలపల్లి జిల్లా

### అధిక ధరలపోటు

దేశంలోని అధిక ధరల పోటు ఆర్థిక వ్యవస్థను మందగించేలా చేస్తున్నాయన్నవార్తలుఆందోళన కలిగిస్తున్నాయి. నానాటికీ పెరుగుతున్న ద్రవ్యోల్బణంతో ప్రజలకొనుగోలుశక్తి హరించుకుపోవడంతో ఆ ప్రభావం వృద్ధి రేటుపై స్పష్టంగా కనబడుతోంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో జిడిపి 6.4 శాతానికి పరిమితం కానుందని అంచనా వేస్తూ నేషనల్ స్టాటిస్టిక్స్ ఆఫీసు (ఎన్ఎస్ఓ)తాజాగా విడుదల చేసిన గణాంకాలు ఆందోళన కలిగిస్తున్నాయి. ద్రవ్యోల్బణపు ధరల మంట కారణంగా పట్టణ, నగర ప్రాంతాల్లోని ప్రజల కొనుగోలుశక్తి గణనీయంగా పడిపోయింది. దీని ప్రభావం దేశ ఆర్థికవ్యవస్థవృద్ధిరేటును మందగమనంలోకి నెట్టింది. ప్రత్యేకించి ఆహార ఉత్పత్తులు, సరుకుల ధరలు మండిపోవడం వల్ల ప్రజలు ఖర్చులను తగ్గించారు.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### అవినీతిని కట్టడి చేయాలి

భారత దేశంలో అవినీతి రూపుమాపటంకోసం ఏర్పడిన మొట్టమొదటిఅవినీతినిరోధక సంస్థలోక్‌పాల్. రాష్ట్రాలలో లోకాయుక్త ఐదేండ్ల క్రితం ఇదితన కార్యకలపాలను ప్రారంభించింది. లోక్‌పాల్ గత ఐదేండ్లకు సంబంధించిన సమాచారం ఈ విషయాన్ని వెల్లడిస్తున్నది. దీంతో లోక్‌పాల్, లోకాయుక్త పనితీరుపై అవినీతి అరికట్టడానికి సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. ఇతర పాలకులునాయకులు అధికారులపై ఇలా కేంద్ర ప్రభుత్వ లోక్‌పాల్ చట్టం, 2013లో ఆమోదం పొందింది. అయితే, దేశంలో లోక్‌పాల్, రాష్ట్రంలో లోకాయుక్తను బలోపేతం చేయాలి. అవినీతి అక్రమాలను నిరోధించడానికి ప్రజల సంపదను కాపాడినట్లుగా అధికారులు నాయకులు అవినీతి పాల్పడుతున్నారని కావున వీటివల్ల లోక్‌పాల్, లోకాయుక్తను బలోపేతం చేయాలి.

-సింగు లక్ష్మీనారాయణ, చింతకుంట, కొత్తపల్లి, కరీంనగర్

### బనకచర్ల తెలంగాణాకి లాభదాయకమే!

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సముద్రంలోకి వృధాగా పోతున్న గోదావరి వరద జలాలను రాయలసీమకు తరలించే బనకచర్ల ప్రాజెక్టుకి తెలంగాణా అడ్డుచెప్పడం అవగాహనా రాహిత్యంతో చేస్తున్న బాధ్యతారాహిత్యంతో కూడిన వెకిలి చేష్ట తప్ప మరోటి కాదు! నిజానికి కృష్ణా డెల్టాకు గోదావరి జలాలతో, నాగార్జునసాగర్ ప్రాజెక్టుకి దిగువన వస్తున్న కొద్దిపాటివరదతో పంటలను కాపాడుతున్న విషయం తెలిసిందే. బనకచర్ల ప్రాజెక్టు అందుబాటులోకివస్తే రాయలసీమ నీటిఅవసరాలు చాలావరకు తీరుతాయి.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణా జిల్లా.

మనవి | ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# స్మార్ట్ వ్యవసాయంతో అధిక లాభాలు!

**వ్యవసాయంలో పెరుగుతున్న ఖర్చులను తగ్గించడం, వాతావరణ మార్పులకు అనుగుణంగా వ్యవసాయం చేయడం, కార్మికుల కొరతను తగ్గించడం, వనరులను సమర్థవంతంగా వినియోగించడం, పంట దిగుబడిని పెంచడం, గ్రామీణాభివృద్ధికి సహాయపడడం వంటివి సాంకేతిక డిజిటల్ వ్యవసాయం లక్ష్యాలుగా చెప్పవచ్చు. డిజిటల్ వ్యవసాయం రైతులకు సకాలంలో విలువైనసమాచారం ఇస్తుంది. తద్వారా వారు ఉత్తమ పద్ధతులను అవలంబించగలరు. పొలాలను మరింత సమర్థవంతంగా నిర్వహించగలరు. తద్వారా నష్టాలను తగ్గించడం లాభాలను పెంచడం. అధునా తన వ్యవసాయానికి అనుగుణంగా సాంకేతికతను ఉపయోగించి వ్యవసాయం చేయవచ్చు. మనం ఎక్కడో ఉన్నా కూడా మన వ్యవసాయ క్షేత్రంలో అనేక పనులను చేయవచ్చు.**

డాక్టర్ మోటె చిరంజీవి

వ్యవసాయ క్షేత్రంలో నీరు పెట్టాలంటే ఇంటి నుండి లేదా మనం ఎక్కడ ఉన్నా కూడా మోటర్ వేసి నీరు పెట్టవచ్చు. మందు కొట్టాలన్న మనం ఎక్కడో ఉండి కూడా ఆపరేట్ చేయవచ్చు. ఇలా మన మొబైల్లో సాఫ్ట్వేర్ను డౌన్లోడ్ చేసుకుని డిజిటల్ వ్యవసాయం చేస్తూ, అనేక లాభాలను రైతులు ఆర్జిస్తున్నారు. వివిధ పంటలకు మందులను పిచికారి చేయడం, నీరు కట్టడం, ఔషధాలను వేయడం, వరి నాటు నాటడం, కలుపు తీయడం, పాలు పితకడం వంటి వాటిని ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో అతి సులభంగా చేస్తున్నారు రైతులు. ప్రపంచంలో నేడు అత్యంత ముఖ్యమైన సమస్య ఆహార సరఫరా. గత 35ఏళ్లలో జనాభా పెరుగుదల రేటు కంటే ఆహార డిమాండ్ రెండింతలు పెరిగింది. వాస్తవానికి, ఫుడ్అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్ నివేదికప్రకారం, ప్రపంచ జనాభాలో దాదాపు10శాతం లేదా 815 మిలియన్ల మంది ప్రజలు పోషకాహార లోపంతో ఉన్నారు. చురుకైన, ఆరోగ్యకరమైన జీవితాలను గడపడానికి తగినంత ఆహారం లేదు. వ్యవసాయ రంగంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగం విస్తృతమైంది. రైతులకు అనేక విధాలుగా సహాయం చేసింది. కొత్త, మెరుగైన సాంకేతికతలను స్వీకరించడం వల్ల పంటల ఉత్పత్తి ఉత్పాదకత పెరిగింది. ఇది ఉత్పత్తి ఖర్చును తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. ఆధునిక సాంకేతికతను వ్యవసాయంలో ఉపయోగించడం వల్ల వ్యవసాయ ఉత్పత్తి పెరుగుతుంది. దీనిని అగ్రోటెక్నాలజీ అని కూడా అంటారు. సాంకేతికత వినియోగం కూడా వ్యవసాయ ప్రక్రియను సులభతరం చేస్తుంది. వ్యవసాయ సాంకేతికత వేల సంవత్సరాల నాటిది. ఏది ఏమైనప్పటికీ, మెరుగైన ప్రణాళిక చురుకైన నిర్వహణ ద్వారా పంట దిగుబడిని పెంచడానికి వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడం దీని ప్రాథమిక దృష్టి. మరింత సమర్థవంతమైన స్థిరమైన వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించడం ద్వారా వ్యవసాయంలో అధునాతన సాంకేతికత నేటి వ్యవసాయ వ్యాపారంలో రైతులు అభివృద్ధి చెందడానికి సహాయపడుతుంది. యంత్రాలు ఉపగ్రహ చిత్రాలు లేదా ప్రత్యేక వ్యవసాయ సాఫ్ట్‌వేర్‌తో క్షేత్ర ఉత్పాదకతను పర్యవేక్షించడం వంటి పంట భ్రమణం కొత్త వ్యవసాయ సాంకేతికతలు వంటి సమయపరీక్షా పద్ధతులు వ్యవసాయం సాధ్యతకు దోహదం చేస్తాయి. వ్యవసాయ ఉత్పత్తిని మెరుగుపరిచే విస్తృత పరికరాలు వున్నాయి. వాటిలో వాహనాలు, రోబోటిక్స్, కంప్యూటర్లు, ఉపగ్రహాలు, డ్రోన్లు, మొబైల్ పరికరాలు సాఫ్ట్‌వేర్ ఉన్నాయి. వ్యవసాయంలో బిగ్ డేటా అనలిటిక్స్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీని ఉపయోగించడం కూడా వ్యవసాయ రంగం సాంకేతిక పురోగతిగా చెప్పవచ్చు. ప్రతి సంవత్సరం, కొత్త కొత్త వ్యవసాయ ఆవిష్కరణలు జరుగుతున్నాయి. అగ్రిబిజినెస్ ఆధునీకరించడం అభివృద్ధి చెందడం కొనసాగిస్తున్నందున, వ్యవసాయ, ఆహార ఉత్పత్తి దారులు సాంకేతిక నిర్వాహకులు తాజా సాంకేతిక ప్రమాణాలతో రూపొందించడం జరుగుతుంది. అధునాతన సాంకేతికతలు జంతువుల పెంపకం సంరక్షణను మెరుగుపరచడానికి, అలాగే వ్యవసాయ నిర్వహణ, మొత్తం ఉత్పాదకతను ఆప్టిమైజ్ చేయడానికి సెన్సార్లు, డేటా ప్రాసెసింగ్ అల్గారిథమ్‌లను ఉపయోగించడానికి రైతులు ఉత్సాహం చూపుతున్నారు. అంట పెట్టినప్పటి నుండి కట్ చేసే వరకు అనేక రకాలు అయినటువంటి అధునాతన పద్ధతులు ఉపయోగించి పంట దిగుబడి పెంచుకుంటూ, కూలీల కొరత తగ్గించుకుంటూ వివిధ పంటలను పండిస్తున్నారు రైతులు. సాంకేతికతలు, పశువుల పెంపకానికి అనుకూలం. కొన్ని దేశాలలో కూడా మంచి ఫలితాలను రైతులు పొందుతున్నారు. రిమోట్ మానిటరింగ్ టెక్నాలజీలు గతంలో కంటే జంతువుల ఆరోగ్యం సంక్షేమంపై మరింత డేటాను అందిస్తాయి. రైతులు ఇప్పుడు పశువులు, పందులు ఇతర పశువులకు నిర్దిష్ట సమూ



హం అవసరాలను తీర్చడానికి ప్రత్యేకంగా అభివృద్ధి చేసిన మొత్తంలో ప్రీమిక్స్ ఫీడ్‌నుఅందించవచ్చు. పాల దిగుబడిని కచ్చితంగా కొలుస్తుంది. ఆవు పొదుగులను రక్షించడానికి పాలు పితికే పరికరాన్ని తొలగించడానికి అత్యంత అనుకూలమైన సమయాన్ని అంచనా వేస్తుంది. ఇది ఖచ్చితమైన వ్యవసాయం, స్మార్ట్ నీటిపారుదల, బయోటెక్నాలజీ, ఆటోమేషన్ వంటి అనేకరకాల సాంకేతికతలను కలిగిఉంటుంది. అదనంగా, ఇండోర్ వర్టికల్ ఫార్మింగ్, పశువుల సాంకేతికత, ఆధునిక గ్రీన్‌హౌస్ పద్ధతులు, కృత్రిమ మేధస్సు బ్లాక్ చెయిన్ వంటి రంగాలలో గణనీయమైన సాంకేతిక పురోగతులను రైతులు వాడుతున్నారు. 20వ శతాబ్దంలో సింథటిక్ ఎరువులు పురుగుమందుల అభివృద్ధితోసహావ్యవసాయ సాంకేతికతలలో పెద్దపురోగతి కనిపించింది. పురుగు మందుల వైమానిక వినియోగానికి భారీ ఉత్పత్తి ట్రాక్టర్లు వ్యవసాయ విమానాలతో సహ కొత్త వ్యవసాయ యంత్రాలు ఉన్నాయి. ఇటీవలి పురోగతులలో వ్యవసాయ ప్లాస్టిక్‌లు, జన్యుపరంగా మార్పు చెందిన పంటలు, మెరుగైన బిందు సేద్యం, సమీకృత తెగులు నిర్వహణ హైడ్రోపోనిక్స్, ఆక్వాపోనిక్స్, ఏరోపోనిక్స్ వంటి నేలలేని వ్యవసాయ పద్ధతులు ఉన్నాయి. 21వ శతాబ్దపు మొదటి దశాబ్దాలలో, సమాచార యుగ సాంకేతికతలు వ్యవసాయానికి ఎక్కువగా వర్తింపజేయబడ్డాయి. వ్యవసాయ రోబోట్‌లు, వ్యవసాయ డ్రోన్‌లు డ్రైవర్‌లెస్ ట్రాక్టర్‌లు పొలాల్లో సాధారణ వినియోగాన్ని కనుగొన్నాయి. అయితే డిజిటల్ వ్యవసాయం ఖచ్చితమైన వ్యవసాయం వ్యవసాయ సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి విస్తృతమైన డేటా సేకరణ గణనను ఉపయోగించారు. కచ్చితమైన వ్యవసాయంలో కచ్చితమైన తేనెటీగల పెంపకం, పశువుల పెంపకం, పండ్ల సాగు వంటి ప్రాంతాలున్నాయి. ఆధునిక వ్యవసాయ సాంకేతికతలతో పొలాలకు సాధికారత కల్పించడం జరుగుతుంది. లేజర్ ల్యాండ్ లెవలింగ్, రోబోటిక్ రైతులు, పంటలు నేల కోసం అధునాతన సెన్సార్లు, ఆప్టిమైజ్డ్ లైట్ మేనేజ్‌మెంట్, ఐసొబుస్ టెక్నాలజీ, ఏ ఐ ద్వారా వాతావరణం వాతావరణ అంచనా, డ్రిప్‌లు, మల్చింగ్ వంటి వాటిని విరివిగా వాడుతున్నారు. పంట ఉత్పత్తి ప్రధానంగా భూసార పరీక్ష, నిర్దిష్ట ప్రదేశంలో వాతావరణం ద్వారా నిర్ణయించబడుతుంది. వ్యవసాయ డిజిటలైజేషన్ వ్యవసాయ రంగంలోకి ప్రవేశిస్తోంది. పెరుగుతున్న జనాభా అవసరాలను తీర్చడానికి వేగం పుంజుకుంది. విజయవంతమైన సాగు చక్రాన్ని నిర్ధారించడానికి వివిధ వాటాదారులు రైతుల మధ్య సహకారాన్ని ఎనేబుల్ చేయడానికి వ్యవసాయం డిజిటలైజేషన్ అంతర్భాగంగా మారింది. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అవలంబించే రైతులు అధిక దిగుబడి లాభదాయకతతో సహ గణనీయమైన ప్రయోజనాలను అనుభవించడానికి సిద్ధంగా ఉన్నారు. సకాలంలో ఖచ్చితమైన సమాచారాన్ని యాక్సెస్ చేయడంద్వారా, వారుమెరుగైన ఫలితాలకు దోహదపడే మరింత ఖచ్చితమైన నిర్ణయాలు తీసుకోగలరు. డిజిటల్ వ్యవసాయం అంటే వ్యవసాయంలో డేటా ఎకోసిస్టమ్‌లు, సాంకేతిక పరిజ్ఞానం, డిజిటలైజేషన్‌ను ఉపయోగించడం. దీనిద్వారా వ్యవసాయాన్ని లాభదాయకంగా, స్థిరంగా, సమర్థవంతంగా చేయవచ్చు. డిజిటల్ వ్యవసాయం వల్ల వ్యవసాయ సామర్థ్యం పెరుగుతుంది. పంట దిగుబడులు పెరుగుతాయి, పర్యావరణ ప్రభావంతగ్గుతుంది. వ్యవసాయంలో డిజిటలైజేషన్‌ను ఉపయోగించి పంట నిర్వహణ చేయడం. దీనిలో డేటా అనలిటిక్స్, కృత్రిమ మేధస్సు, మెషీన్ లెర్నింగ్, రిమోట్ సెన్సార్‌లు, డ్రోన్‌లు, జిపిఎస్ గైడెడ్ మెషినరీ వంటి సాంకేతికతలు ఉపయోగిస్తారు. డిజిటల్ వ్యవసాయాన్ని స్మార్ట్ వ్యవసాయం, ఈ వ్యవసాయం అని కూడా పిలుస్తారు. వ్యవసాయంలో పెరుగుతున్న ఖర్చులనుతగ్గించడం, వాతావరణ మార్పులకు అనుగుణంగా వ్యవసాయం చేయడం, కార్మికుల కొరతను తగ్గించడం, వనరులను సమర్థవంతంగా వినియోగించడం, పంట దిగుబడినిపెంచడం, గ్రామీణాభివృద్ధికి సహాయపడడం వంటివి సాంకేతిక డిజిటల్ వ్యవసాయం లక్ష్యాలుగా చెప్పవచ్చు. డిజిటల్ వ్యవసాయం రైతులకు సకాలంలో విలువైనసమాచారం ఇస్తుంది. తద్వారా వారు ఉత్తమ పద్ధతులను అవలంబించగలరు. పొలాలను మరింత సమర్థవంతంగా నిర్వహించగలరు. తద్వారా నష్టాలను తగ్గించడం లాభాలను పెంచడం. అధునాతన వ్యవసాయానికి అనుగుణంగా సాంకేతికతను ఉపయోగించి వ్యవసాయం చేయవచ్చు. మనం ఎక్కడో ఉన్నా కూడా మన వ్యవసాయ క్షేత్రంలో అనేక పనులను చేయవచ్చు. ●

# విశ్వవిద్యాలయాల్లో ఆచార్యులేరీ?

సభావట్ కళ్యాణ్

రాష్ట్రంలోని ప్రభుత్వ విశ్వవిద్యాలయాల్లో ఆచార్యులు కనిపించడం లేదు. రాష్ట్రంలోని యూనివర్సిటీలో బోధన సంక్షోభంలో చిక్కుకున్నయి. ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులు కొరత, నిధుల లేమితో నిర్వీర్యం అవుతున్నాయి. విశ్వవిద్యాలయాల్లో ప్రొఫెసర్లు రిటైర్ అవుతున్నారు కానీ నియామకాల ప్రక్రియ మాత్రం చేపట్టడం లేదు. దీంతో విశ్వవిద్యాలయాలు ఖాళీగా మారే పరిస్థితి దాపురించింది. ఒకప్పుడు దేశంలో ఒక వెలుగు వెలిగిన మన విశ్వవిద్యాలయాలు నేడు ప్రతిభను కోల్పోతున్నాయి. రాష్ట్రంలో 12విశ్వవిద్యాలయాల పరిధిలో 2,857 పోస్టులను ప్రభుత్వం మంజూరు చేసింది. అందులో 757 (26.50 శాతం) మంది ఆచార్యులు మాత్రమే పనిచేస్తున్నారు. 2,060 (73.50 శాతం) పోస్టులు ఖాళీగా ఉండడం గమనార్హం. రాష్ట్రంలో ప్రతిష్టాత్మకమైన ఉస్మానియా విశ్వవిద్యాలయం (ఓయూ)లో 1,267 ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులుంటే, వాటిలో 376 (29.68 శాతం)మంది మాత్రమే పనిచేస్తున్నారు. ఏకంగా 891 (70.32 శాతం) ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఇక కాకతీయ విశ్వవిద్యాలయం (కేయూ)లో 409 ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులుంటే, 86 (21.03 శాతం) మంది మాత్రమే విధుల్లో ఉన్నారు. దాదాపు 323 (78.97 శాతం) ప్రొఫెసర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఈ పరిస్థితి ప్రతిష్టాత్మకమైన ఆ రెండు విశ్వవిద్యాలయాలకే పరిమితం కాలేదు. రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాల్లోనూ ఇలాంటి పరిస్థితే ఉన్నది. ప్రతినెలా ప్రొఫెసర్లు ఉద్యోగ విరమణ పొందుతున్నారు. 12ఏండ్లుగా నియామకాల ప్రక్రియ మాత్రంచేపట్టడం లేదు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో చివరిసారిగా 2013లో విశ్వవిద్యాలయాల్లో ప్రొఫెసర్ పోస్టుల నియామకాల ప్రక్రియ సాగింది. తెలంగాణ ఆవిర్భవించిన తర్వాత వర్సిటీల్లో నియామకాల ప్రక్రియను ప్రభుత్వం చేపట్టకపోవడం గమనార్హం. తెలంగాణ వచ్చినా వర్సిటీల్లో పోస్టుల భర్తీ ఊసే లేదని విద్యార్థులు, నిరుద్యోగులు ఆందోళన వ్యక్తం చేస్తున్నా సర్కారు పట్టించుకోవడంలేదు. ఇంకోవైపు పలు విశ్వవిద్యాలయాల్లో ప్రొఫెసర్లు లేని కారణంగా ఇతర వర్సిటీలకుచెందిన ప్రొఫెసర్లను రిజిస్ట్రార్‌గా నియమిస్తున్నారు. శాతవాహన విశ్వవిద్యాలయంగా ఓయూకు చెందిన రవికుమార్ జాస్తి నియమితులు కావడమే ఇందుకు నిదర్శనం. ప్రొఫెసర్ పోస్టులు ఖాళీగా ఉండడంతో పలు విభాగాలు మూతపడే ప్రమాదమున్నది. పరిశోధనలు కుంటుపడుతున్నాయి. దీంతో ప్రొఫెసర్ల వయోపరిమితిని 60 ఏండ్ల నుంచి 65ఏండ్లకు పెంచాలన్న ప్రతిపాదనను రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్నత విద్యామండలి పంపించింది. దీనిపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సి ఉన్నది. విశ్వవిద్యాలయాల్లో ఆచార్యుల పోస్టులను త్వరలోనే భర్తీచేస్తామంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. కానీ విశ్వవిద్యాలయాల్లో ఆచార్యుల పోస్టుల భర్తీకి విధానమే లేకపోవడం గమనార్హం. గతంలో విశ్వవిద్యాలయం యూనిట్‌గా ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి వర్సిటీలే నోటిఫికేషన్లను విడుదల చేసినియామకాల ప్రక్రియను చేపట్టేవిధానం ఉండేది. బిఆర్ఎస్ ప్రభుత్వం ఆ విధానానికి స్వస్తి పలికింది. రాష్ట్రమంత ఒకే యూనిట్‌గా పరిగణనలోకి తీసుకుని ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులనుభర్తీ చేయాలని నిర్ణయించింది. గతపాలకులు చేసిన దాన్నే అనుసరించి ముందుకెళ్తారా లేదా ఈపాలకులు ఏమైనా మార్పులు చేర్పులు చేస్తారా అనేది వేచి చూడవలసిన అంశం. రాష్ట్రంలోని కాకతీయ, మహాత్మాగాంధీ, శాతవాహన, పాలమూరు, పీఎస్టీయూ, ఆర్జీయూకేటీ యూనివర్సిటీల్లో అసలు ప్రొఫెసర్లే లేరు. అసోసియేట్, అసిస్టెంట్ ప్రొఫెసర్లతోనే బోధననునెట్టుకొస్తున్నారు. అధికారంలోకి రాగానే యూనివర్సిటీలకు నిధులు పెంచుతామని, ఉన్నతవిద్యను ప్రక్షాళన చేస్తామనిహామీ ఇచ్చినకాంగ్రెస్ ఏడాదిగడిచినా ఆదిశగా కనీస చర్యలు చేపట్టలేదు. ఎన్నికల్లోహామీ ఇచ్చినట్టుగా కాంగ్రెస్ పాలకులువెంటనే స్పందించి ఉన్నత విద్యారంగం అభ్యున్నతిపై దృష్టిపెట్టాలని లేకపోతే సామాజిక, శాస్త్రీయరంగాల్లో వెనుక బడిపోవాల్సి వస్తుందని విద్యారంగ నిపుణులు హెచ్చరిస్తున్నారు. ●

# కృత్రిమ మేధస్సుపై మీడియా సంస్థల 'వార్'!

ఎం కె కుమార్

భారతీయ న్యూస్ సంస్థలు ఓపెన్ ఏఐపై కాపీరైట్ ఉల్లంఘన కేసు దాఖలుచేశాయి. నేటి డిజిటల్ యుగంలో, కృత్రిమ మేధస్సు (ఏఐ) అభివృద్ధి ప్రపంచవ్యాప్తంగా విస్తృతంగా జరుగుతోంది. డేటా సేకరణ, ప్రక్రియల వ్యవస్థీకరణ, అభివృద్ధి కోసం ఏఐ ప్లాట్‌ఫార్మ్‌లు పెద్దఎత్తునఇంటర్నెట్ డేటాను ఉపయోగిస్తున్నాయి. అయితే, డేటా సేకరణ పద్ధతులలో నైతికత, చట్టబద్ధత వంటి అంశాలు ప్రశ్నార్థకంగా మారుతున్నాయి. దీనికి తాజా ఉదాహరణగా, భారతదేశంలోని ప్రముఖ డిజిటల్ న్యూస్ సంస్థలు ఓపెన్ ఏఐపై కాపీరైట్ ఉల్లంఘన కేసునమోదు చేశాయి. ఈ చర్య భారతదేశంలో, ప్రపంచవ్యాప్తంగా కొత్తచర్చలకు కారణమవుతోంది. గౌతమ్ అదానీకి చెందిన ఎన్ డి టి వి, ముఖేష్ అంబానీకి చెందిన న్యూస్ 18 వంటి మీడియా సంస్థలు, అలాగే భారతీయ ఎక్స్‌ప్రెస్, హిందుస్థాన్ టైమ్స్ వంటి ప్రసిద్ధ న్యూస్ సంస్థలు ఓపెన్ ఏ ఐ పై కాపీరైట్ ఉల్లంఘన ఆరోపణలతో కోర్టుకు ఎక్కాయి. వీరి ప్రధాన ఆరోపణ ఏమిటంటే, ఓపెన్ ఏఐ తమ వెబ్‌సైట్ల నుండి కాపీరైట్ రక్షణ కలిగిన కంటెంట్‌ను అనుమతి లేకుండా సేకరించి, తన ఏఐ టూల్ అయిన చాట్‌జీపీటీ అభివృద్ధి కోసం ఉపయోగించిందని. ఈ కేసు 'అని' న్యూస్ ఏజెన్సీ గతంలో తీసుకొచ్చిన ఆరోపణల కొనసాగింపుగా ఉంది. 'అని' కూడా ఓపెన్ ఏఐ పై కాపీరైట్ ఉల్లంఘన ఆరోపణలు చేస్తూ కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. వీటి వల్ల ఓపెన్ ఏ ఐ డేటా వినియోగం, ముఖ్యంగా కాపీరైట్ విధానాలపై విమర్శలు ఉధృతమవుతున్నాయి. ఓపెన్ ఏఐ తన డేటా సేకరణను న్యాయమైనది అని సమర్థించుకుంది. ఇది ఇంటర్నెట్‌లో అందుబాటులో ఉన్న పబ్లిక్ డేటాను ఉపయోగించి తమ మోడళ్లను శిక్షణ పొందించిందని స్పష్టం చేసింది. అయితే, ఇది భారతదేశంలోని మీడియా సంస్థలతో ఎటువంటి ఒప్పందాలను ఏర్పాటు చేయలేదు. ఫలితంగా, ఈ డేటా వినియోగం చట్టపరమైనదా, లేదా అనే ప్రశ్న చర్చనీయాంశమైంది. అంతర్జాతీయంగా కూడా ఓపెన్ ఏఐ మీదఇలాంటి ఆరోపణలు వస్తున్నాయి. గతంలో కొంతమంది రచయితలు, పబ్లిషింగ్ కంపెనీలు కూడా ఓపెన్ ఏఐ మీద కాపీరైట్ ఉల్లంఘన కేసులు పెట్టారు. ఇది ఏ ఐ పరిశ్రమలో పాత చర్చ అయిన "ఫెయిర్ యూజ్" హోదాను మరోసారి ప్రముఖంగా తెరమీదకు తెచ్చింది. భారతదేశం కృత్రిమ మేధస్సు అభివృద్ధి కోసం పెద్ద మార్కెట్‌గా మారుతోంది. 2023 నాటికి, భారతదేశంలో ఏఐ ఆధారిత టెక్నాలజీల విక్రయం



30 బిలియన్ డాలర్ల మార్క్‌దాటింది. ఓపెన్ ఏఐవంటి సంస్థలు భారతదేశాన్ని అత్యంత ప్రాముఖ్యమైన మార్కెట్‌గా భావిస్తున్నాయి. ముఖ్యంగా భారతదేశంలో స్మార్ట్‌ఫోన్ వినియోగదారుల సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. 2021లో, సుమారు 75 కోట్ల మంది స్మార్ట్‌ఫోన్‌లను ఉపయోగించారు. ఈ సంఖ్య 2026 నాటికి 100 కోట్లకు చేరుకోవచ్చని అంచనా. అదేవిధంగా, 2030 నాటికి స్మార్ట్‌ఫోన్ కనెక్షన్లు 120 కోట్లకు చేరుకోవచ్చని, వీరిలో సగం మంది 5జీ స్మార్ట్‌ఫోన్‌లను ఉపయోగిస్తారని నివేదికలు సూచిస్తున్నాయి. భారతదేశంలోని కంపెనీలు ఏఐని ఉపయోగించి తమ వ్యాపారాలను విస్తరిస్తున్నాయి. ఫైనాన్స్, హెల్త్‌కేర్, విద్యవంటి రంగాలలో ఏ ఐ ఆధారిత పరిష్కారాలు రోజురోజుకు పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో, ఏ ఐ కంపెనీలకు న్యాయపరమైన దిశానిర్దేశాలు అవసరమవుతున్నాయి. ఇంటర్నెట్‌లోని పబ్లిక్ డేటాను ఉపయోగించడం సులభమైనది. కానీ దానికి నైతిక, చట్టపరమైన పరిమితులు ఉన్నాయి. భారత న్యూస్ సంస్థలు దాఖలు చేసిన కేసుఒక కొత్త కోణాన్ని తెస్తుంది. ముఖ్యంగా, కాపీరైట్ కలిగిన కంటెంట్‌ను ఏఐ కోసం ఉపయోగించడం కేవలం చట్ట ఉల్లంఘనే కాకుండా, ఆ సంస్థల ఆర్థిక వనరులకు నష్టం కలిగించే అవకాశం ఉంది. వేరే కంపెనీలు ఈ కంటెంట్‌ను సేకరించి తమ మోడళ్లకు ఉపయోగిస్తే, ఇది ఆ కంపెనీలకు ఆర్థిక నష్టం కలిగించవచ్చు. పైగా, ఏఐ జనరేటెడ్ కంటెంట్ నాణ్యతకు దోహదపడినప్పటికీ, మూలకంటెంట్ క్రియేటర్లకు సరైన ఆదాయం అందడంలేదు. ఓపెన్ ఏఐ మీద ఇలాంటి ఆరోపణలు రావడం కంపెనీ నైతికతను ప్రశ్నార్థకంగా నిలిపే అవకాశం ఉంది. ఈ విషయంలో ఏఐ కంపెనీ పరిష్కారాలు వెతుక్కోవాలి. ఓపెన్ ఏఐ వంటి సంస్థలు మీడియా సంస్థలతో స్పష్టమైన ఒప్పందాలను చేసుకోవాలి. కంటెంట్ ఉపయోగానికి చెల్లింపులు జరపాలి. ప్రభుత్వం డిజిటల్ డేటా వినియోగం కోసం కొత్త చట్టాలు, మార్గదర్శకాలను రూపొందించాలి. ఏఐ, డేటా ప్రాసెసింగ్‌కు సంబంధించిన కాపీరైట్ రక్షణలకు స్పష్టమైన నిబంధనలు అవసరం. ఏఐ మోడల్స్ తమ డేటా మూలాలను వెల్లడించగలగాలి. ఇది పరిశ్రమలో నైతిక ప్రవర్తనకు దోహదపడుతుంది. ఈ కేసు భారతదేశంలో ఏఐ పరిశ్రమ అభివృద్ధిని ప్రభావితం చేసే అవకాశముంది. ఒకవైపు, ఏఐ అభివృద్ధి కోసం డేటా అవసరం ఉండగా, మరోవైపు, ఆ డేటా వినియోగం చట్టపరమైన పద్ధతిలో ఉండాలి. మీడియా సంస్థలు తమ హక్కులను రక్షించుకోవడం అవసరం. కానీ అదే సమయంలో ఏఐ పరిశోధనకు మద్దతు కూడా అవసరం. సమగ్ర పరిష్కారం కోసం ఏ ఐ పరిశ్రమ, మీడియా సంస్థలు, ప్రభుత్వాలు కలిసి పని చేయాల్సిన అవసరం ఉంది. ఈ ఘటన, కృత్రిమ మేధస్సు ఆధారిత టెక్నాలజీలకు సంబంధించిన చట్టపరమైన సమస్యలపై ప్రాథమిక చర్చకు దారితీస్తుంది. కృత్రిమ మేధస్సు ప్రపంచాన్ని విప్లవాత్మకంగా మార్చడానికి సిద్ధంగా ఉంది, కానీ ఈ మార్పు న్యాయపరమైన, నైతిక సమస్యలను ఎదుర్కొనాల్సి ఉంటుంది. ●

# మంగళగిరిలో వంద పడకల ఆసుపత్రి నిర్మాణానికి శరవేగంగా అడుగులు

**-త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు మంత్రి లోకేష్ ఆదేశం**

**మంగళగిరి,జనవరి 28,ప్రభాతవార్త :** రాష్ట్ర విద్య,ఐటి శాఖల మంత్రి నారాలోకేష్ ప్రాతినిధ్యం వహిస్తున్న మంగళగిరి నియోజకవర్గం చినకాకాని వద్ద వంద పడకల ఆస్పత్రి నిర్మాణానికి శరవేగంగా



అడుగులు పడుతున్నాయి.ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న వంద పడకల ఆస్పత్రిని దేశంలోనే అత్యుత్తమంగా తీర్చిదిద్దాలని మంత్రి లోకేష్ అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా అధికారులు ప్రదర్శించిన ఆస్పత్రి భవన నమూనాను పరిశీలించారు.అనంతరం మంత్రి మాట్లాడుతూ మంగళగిరి నియోజకవర్గ ప్రజల దశాబ్దాల కల వంద పడకల ఆస్పత్రి కూటమి ప్రభుత్వం వచ్చిన మూడు నెలల్లోనే ఆస్పత్రిని మంజూరు చేయడం జరిగింది.దేశంలోనే అత్యుత్తమంగా ఉండేలా ఆస్పత్రిని తీర్చిదిద్దాలి.ఆస్పత్రి భవన నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తిచేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు.కార్యక్రమంలో ది భార్గవ్ గ్రూప్ ఎండి ఎం.భార్గవ్,డిఏంఐ కిషోర్,సీనియర్ ఇంజనీర్ అనిల్,ఏపిఎంఎస్ఐడిసి ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు,విసి అండ్ ఎండి పిఎస్ గిరీష,వాస్తు కన్సల్టెంట్ జయరామిరెడ్డి,ఏపిఎంఎస్ఐడిసి సీఈ కె.శ్రీనివాసరావు,ఎస్ఈ వి.చిట్టిబాబు,ఈఈ సివి రమణ,డీఈఈ ఎమ్.హనుమంతరావు నాయక్,ఏఈ జి.గోపిచంద్,తదితరులు పాల్గొన్నారు.

# తపాలా శాఖ ఆర్థికంగా బలోపేతం కావాలి

**-కుంచనపల్లి,ఎర్రబాలెం పోస్టాఫీసుల పరిశీలన**

**మంగళగిరి, జనవరి 28,ప్రభాతవార్త :** తపాలా శాఖను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ఎన్నో వనరులు అందుబాటులో ఉన్నాయి.కాస్ట్ సెంటర్ నుంచి ప్రాఫిట్ సెంటర్‌గా ఎలా చేయాలి అనే అంశంపై నేడు పరిశీలన చేశాం.గ్రౌండ్ రియాల్టీ తెలుసుకునేందుకు ఉద్యోగుల నుంచి అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నామని గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. మంగళగిరి నియోజకవర్గంలోని కుంచపల్లి, ఎర్రబాలెం గ్రామాల్లో గల పోస్టాఫీసులను పెమ్మసాని మంగళవారం పరిశీలించారు. ఉద్యోగుల



జీతాలు,ఇన్సెంటివ్‌లు ఎలా అందుతున్నాయి. ఇన్సూరెన్స్‌లు ఎలా జరుగుతున్నాయి అని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఉద్యోగులతోమాట్లాడుతూ తపాలాశాఖకు ప్రస్తుతం రూ.13వేల కోట్ల ఆదాయం ఉంటే ఖర్చులు రూ.35వేల కోట్లు ఉన్నాయని,ఈ క్రమంలో ప్రతి ఒక్క ఉద్యోగి శాఖ ఉన్నతికి కృషిచేయాలని చెప్పారు.కాగా పెమ్మసాని రాకను పురస్కరించుకొని తపాలా శాఖలు వచ్చిన స్థానికులు స్పందిస్తూ తపాలాశాఖ అభివృద్ధికి తమ వంతు సూచనలు అందించారు.కార్యక్రమంలో మంగళగిరి నియోజకవర్గ పరిశీలకులు సత్యనారాయణ,గ్రామ అధ్యక్షులు అరుణ,అలాగే తపాల శాఖ అధికారులైన సిపిఎంజి ఆంధ్రప్రదేశ్ సర్కిల్ కె.ప్రకాష్,పోస్టుమాస్టర్ జనరల్ డిఎస్‌విఆర్ మూర్తి సూపరింటెండెంట్ ఆఫ్ పోస్టాఫీస్ యు.యలమందయ్య తదితరులు పాల్గొన్నారు.

# క్షేత్రస్థాయి పర్యటనతో సమస్యలు వెలుగుచూస్తున్నాయి : మంత్రి మనోహర్

**తెనాలి, జనవరి 28 (ప్రభాతవార్త) :** పట్టణంలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా పారిశుద్ధ్య కార్మికులను పెంచుకోవాల్సిన అవసరం ఉందని వార్డు పర్యటనల ద్వారా గుర్తించామని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. క్షేత్ర స్థాయిలో ప్రజల సమస్యలను తెలుసుకుని వారి అవసరాలు కను



గుణంగా పర్యటన చేపట్టేందుకు గాను రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, వార్డు పర్యటనల్లో భాగంగా మంగళవారం 39,40వార్డుల్లో పర్యటించారు. మున్సిపల్ ఛైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక రమేష్, కమిషనర్ బి.శేషన్న తదితర పార్టీ శ్రేణులు వెంటరాగా, వార్డులోని ప్రజల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి ఆ ప్రాంత వాసులు సాదర స్వాగతం పలికారు. ప్రజలు తమ దృష్టికి తీసుకువచ్చిన సమస్యలు పరిష్కరించే క్రమంలో అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రధానంగా శానిటేషన్ సైడ్ కాలువల పరిశుభ్రత అంశాలకు ప్రాధాన్యత కల్పించాలని అధికారులకు సూచించారు. పెరిగిన జనాభా అనుగుణంగా పారిశుద్ధ్య కార్మికులను పెంచాల్సిన అవసరాన్ని గుర్తించారు. పొట్టి శ్రీరాములు పార్కులో గతంలో ఈ ప్రాంత ప్రజాప్రతినిధిగా, నిర్మించిన కమ్యూనిటీ హాల్‌ను పరిశీలించిన మంత్రి గత వైసిపి పాలకుల హయాంలో నిర్వహణ లోపం పట్ల అసహనం వ్యక్తం చేశారు. వార్డు పర్యటన క్రమంలో తమ దృష్టికి వచ్చిన సమస్యలను మంత్రి మనోహర్ మీడియాకు వివరించారు. క్షేత్రస్థాయిలో సమస్యలు తెలుసుకోవడానికి పాదయాత్ర చేపడుతున్నామన్నారు. తాము చేపట్టిన అభివృద్ధి పనులను వైసిపి పాలనలో కట్టడాల నిర్వహణ సక్రమంగా లేని కారణంగా అవి నిరుపయోగంగా మారుతున్నాయని అన్నారు. రాబోయే రోజుల్లో నియోజకవర్గాన్ని సంక్షేమంతో పాటు అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ అత్తోట నాగవేణి, ఎంహెచ్ఓ నిర్మల, కన్నెగంటి మురళి, వివిధ విభాగాల అధికారులు, కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# మార్చి 1 నుండి హెల్మెట్ పెట్టుకోకపోయినా,త్రిబుల్ రైడింగ్,సెల్‌ఫోన్ డ్రైవింగ్ చేసే వారికి జరిమానా,జైలుశిక్షలు : సిపి రాజశేఖరబాబు

**విజయవాడ క్రైం,జనవరి 28,ప్రభాతవార్త:** హైకోర్టు ఆదేశాల మేరకు మార్చి ఒకటి నుండి జరిమానాలు మారతాయని, హెల్మెట్ ధరించక పోవడం,ఓవర్‌స్పీడ్,త్రిబుల్ రైడింగ్,సెల్‌ఫోన్ డ్రైవింగ్ లాంటి విషయాల్లో జరిమానా పెరగడమే



కాక జైలు శిక్షలు కూడ పడే అవకాశాలున్నాయని సిపి రాజశేఖరబాబు పేర్కొన్నారు. రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా ది కృష్ణా డిస్ట్రిక్ట్ లారీ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైకోర్టు ఆదేశాలను ఖచ్చితంగా అమలు చేస్తామని,రవాణా శాఖ నిర్వహిస్తున్న 36వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలలో భాగంగా పోలీసు,రవాణా శాఖల ఆధ్వర్యంలో పలు అవగాహనా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. ద్విచక్ర వాహనదారులు ఖచ్చితంగా హెల్మెట్‌ను ధరించాలనే నిబంధన కఠినంగా అమలు చేస్తామన్నారు. ప్రస్తుతం నగరంలో 84 శాతం వాహనదారులు హెల్మెట్ వాడుతున్నామన్నారు. అస్త్రం అనే ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ సాఫ్ట్‌వేర్ ద్వారా ఎప్పటికప్పుడు గమనిస్తున్నామని, ఫ్లెక్సీలు,అవగాహన ర్యాలీలు,ఇతర కళారూపాల ద్వారా ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ వాడకంపై అవగాహన కల్పిస్తున్నామన్నారు.రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువగా ద్విచక్ర వాహనాలపై ప్రయాణించేవారే మృత్యువాత పడుతున్నారన్నారు. దీనికి ప్రధాన కారణం ద్విచక్ర వాహనంపై ప్రయాణించే వారు హెల్మెట్ ధరించకపోవడమేనన్నారు. ద్విచక్ర వాహనంపై ఇంటి నుండి బయటకు వెళ్ళిన వ్యక్తి క్షేమంగా తిరిగి వస్తాడన్న నమ్మకం లేదని,పెద్ద దిక్కును కోల్పోతే ఆ నరకం వేరేగా ఉంటుందని, రోడ్డు ప్రమాదాలు ఒక్కరినే బలిగొనవని,మొత్తం కుటుంబాన్నే విచ్ఛిన్నం చేస్తాయన్నారు. ఇలాంటి విపత్కర పరిస్థితులను నిత్యం కళ్ళముందు చూస్తూనే ఉంటామని నష్టం జరిగిన అనంతరం ఆలోచించే కంటే ముందే జాగ్రత్త పడితే మంచిదన్నారు. జరిమానాలు, కేసులకు భయపడి చాలా మంది హెల్మెట్‌ను కొంటున్నా,వాటిని వినియోగించడంలో శ్రద్ధ చూపడం లేదన్నారు. వెంట తెచ్చుకొని పోలీసులు కనిపిస్తే ధరించడం,లేదంటే బండి హ్యాండిల్‌కు తగిలించుకోవడం జరుగుతోందన్నారు. హెల్మెట్ ధరించకపోవడంతో ద్విచక్ర వాహనదారులు మృత్యువాత పడుతున్నారన్నారు. అదే విధంగా ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను పాటించి సురక్షితంగా వారి గమ్యస్థానాలకు చేరుకోవాలని తెలిపారు.ప్రజలకు రోడ్డు సేఫ్టీ,భద్రతపై చైతన్య పెంపొందిచేందకు ది కృష్ణా డిస్ట్రిక్ట్ లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు నాగమోతు రాజా అధ్వర్యంలో లారీ అసోసియేషన్ హాల్ నుండి బందరు రోడ్డులోని పిడబ్ల్యుడి గ్రౌండ్ వరకు సుమారు 200 మందితో రోడ్ సేఫ్టీ ర్యాలీని సిపి రాజశేఖరబాబు జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో నగర పోలీస్ కమీషనర్‌తో పాటు ట్రాఫిక్ డిసిపి కృష్ణమూర్తి నాయుడు,ఏడిసిపి ఏవిఎల్ ప్రసన్నకుమార్, రవాణా శాఖ అధికారులు, ది.కృష్ణా డిస్ట్రిక్ట్ లారీ ఓనర్స్ అసోసియేషన్ మెంబర్స్,ఎన్‌సిసి విద్యార్థినీ విద్యార్థులు సుమారు 200 మంది వరకు పాల్గొన్నారు.

## అమరావతి వార్త

# సత్తెనపల్లి నియోజకవర్గ అభివృద్ధికి చేయూత నివ్వండి : ఎమ్మెల్యే కన్నా

**సత్తెనపల్లి, జనవరి 28 ప్రభాతవార్త :** సత్తెనపల్లి నియోజకవర్గ అభివృద్ధికి ఊతమివ్వాలని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. పట్టణంలోని ముంపు సమస్య పరిష్కారానికి, వరద నీటి కాలువ నిర్మాణానికి రూ.22 కోట్లు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును మంగళవారం కన్నా లక్ష్మీనారాయణ కోరారు. మంగళవారం ముఖ్యమంత్రి చంద్రబాబు నివాసంలో కన్నా కలిశారు. ఈ సందర్భంగా కన్నా లక్ష్మీనారాయణ పట్టణంలో ఆటోనగర్ ఏర్పాటుకు అనుమతులు ఇవ్వాలని, అలాగే నకరికల్లులో బఫెలో బ్రీడింగ్ సెంటర్‌కు, నూతన వ్యవసాయ కళాశాల ఏర్పాటుకు అనుమతులను కోరారు. దీనిపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నుండి తమకు హామీ వచ్చిందని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ తెలియజేశారు.

# జిల్లా అధికారులతో మంత్రుల సమీక్షా సమావేశం

**గుంటూరు కలెక్టరేట్,జనవరి 28,ప్రభాతవార్త :** ప్రభుత్వ సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో సక్రమంగా అమలుచేసి జిల్లాను అన్నిరంగాల్లో సర్వతోముఖాభివృద్ధిగా చేసి అగ్రగామిగా నిలిపేందుకు ప్రజాప్రతినిధులు,అధికారులు సమన్వయంతో కలసి పనిచేయాలని జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి, మరియు పర్యాటక,సాంస్కృతిక,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ ఆదేశించారు. కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ హాల్లో జరిగిన జిల్లా సమీక్షా సమావేశంలో జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి కందుల



దుర్గేష్,పౌరసరఫరాలు శాఖమంత్రి నాదెండ్ల మనోహర్,ఎమ్మెల్సీ చీఫ్ విప్ పంచుమర్తి అనురాధా,కలెక్టర్ నాగలక్ష్మీ,రాజ్యసభ సభ్యులు ఆళ్ళ ఆయోధ్య రామిరెడ్డి,ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు,చంద్రగిరి ఏసురత్నం,కల్పలతారెడ్డి,మురుగుడు హనుమంతరావు,ఎమ్మెల్యే రామాంజనేయులు,దూళిపాళ్ళ నరేంద్రకుమార్,తెనాలి శ్రావణ్‌కుమార్ ,గళ్ళా మాధవి,మహ్మద్ నసీర్ అహ్మద్,సంయుక్త కలెక్టర్ ఏ.భార్గవతేజ,జిఎంసి కమీషనర్ పులి శ్రీనివాసులు,తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సింహ,అసిస్టెంట్ కలెక్టర్ స్వప్నిల్ పవార్ జగన్నాథ్ జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు.ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్‌కళ్యాణ్ నూతన విధానంతో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకువెళుతున్నారన్నారు.ప్రధాని నరేంద్ర మోడీ సహకారంతో ప్రభుత్వం రాజధాని పనులు త్వరలోనే పూర్తి చేస్తుందని దీనితో జిల్లాలోని ప్రజలా జీవన ప్రమాణాలు పెరుగుతాయన్నారు. రాష్ట్ర పౌర సరఫరాలు,వినియోగదారులు వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ మాటాడుతూసిసిఆర్సీ కార్డులు ఇచ్చిన వారందరికీ రుణాలు మంజూరు చేసేలా నియోజకవర్గం వారీగా డ్రైవ్ చేపట్టాలన్నారు.రేషన్ బియ్యం అక్రమ రవాణా చేసేవారిని ఉక్కుపాదంతో అణచివేసేలా కేసులునమోదు చేయాలని సీఎం చంద్రబాబు నాయుడు జిల్లా ఎస్పీలకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారన్నారు.ఉచిత గ్యాస్ సిలిండర్ పథకంపై మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 1.48కోట్ల తెల్లరేషన్ కార్డులు,1.55కోట్ల గ్యాస్ కనెక్షన్‌లు ఉన్నాయన్నారు. రాష్ట్రంలో 87లక్షలకు పైగా గ్యాస్ సిలిండర్‌లు లబ్ధిదారులకు అందించామన్నారు.గుంటూరు జిల్లాలో 3.83లక్షల ఉచిత గ్యాస్ సిలిండర్ లు పంపిణీ







చేశామన్నారు.శాసనమండలి చీఫ్‌విప్ పంచుమర్తి అనురాధ మాట్లాడుతూ విద్యాశాఖమంత్రి నారా లోకేష్ మంగళగిర నియోజకవర్గ పరిధిలో రైతులకు సాగునీరు సక్రమంగా అందించేలా కె.డబ్ల్యూ కెనాల్ మరమ్మత్తులు చేపట్టాలన్నారు.జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ మాట్లాడుతూ కౌలు రైతులకు రుణాలు మంజూరు చేసేలా లీడ్ బ్యాంక్ మేనేజర్,వ్యవసాయశాఖ బ్యాంకర్లను సమన్వయం చేసుకొని నిర్ధేశించిన లక్ష్యాలను అధిగమించాలన్నారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి ఖాజావలి,జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# దొంగతనాల కేసుల్లో ఇద్దరు నిందితుల అరెస్టు

**-ఎవరైనా దొంగతనాలకు పాల్పడితే సొంత ఆస్తులను కేసుల్లో అటాచ్ చేస్తాం గుంటూరు ఎస్పీ**

**గుంటూరు క్రైమ్,జనవరి 28,ప్రభాతవార్త :** గుంటూరు నగరంలో వరుస దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు వ్యక్తులను క్రైమ్ పోలీసులు అరెస్టు చేసి వారివద్ద రూ.28లక్షల విలువ చేసే బంగారం,వెండి ఆభరణాలను స్వాధీన పరచుకున్నారు.గుంటూరు ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ముద్దాయిని హాజరు పరిచి పోలీసులు వివరాలను వెల్లడించారు. గుంటూరు జిల్లాలోని పలు పోలీస్‌స్టేషన్ల పరిధిలో జరిగిన దొంగతనాల కేసులను తీవ్రంగా పరిగణించి,దొంగతనాలకు పాల్పడే వారిని కనిపెట్టి,కఠినంగా శిక్షించాలని ఈ దొంగతనాల కేసుల ఛేదనను జిల్లా నేర విభాగ అదనపు ఎస్పీ కె.సుప్రజ ఆధ్వర్యంలోని సిసిఎస్ పోలీసువారికి అప్పగించడం జరిగింది.వారిలో పాత రాజీవ్





గృహకల్ప ఆపార్ట్‌మెంట్,అడవితక్కెళ్ళపాడుకు చెందిన ఆకుల శ్రీను,గుంటూరు కొత్తపేట సాయిభాస్కర్ ఆస్పత్రి వద్ద నివాసముంటున్న నాగ దాసరి అనే ఇద్దరు చెడు వ్యసనాలకు బానిసై సులభంగా డబ్బులు సంపాదించాలని ఉద్దేశ్యంతో పలు దొంగతనాలకు అలవాటుపడ్డారు.గుంటూరు జిల్లా అదనపు ఎస్పీ కే.సుప్రజా ఆధ్వర్యంలో పోలీసులు వారిని అరెస్టుచేసి విచారించగా నల్లపాడు,పెదకాకాని,మంగళగిరి రూరల్,వట్టిచెరుకూరు పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఇంటి దొంగతనాలు,లాలాపేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని గోల్డ్‌షాప్‌లో మోసం చేసి బంగారం దొంగతనం,కృష్ణాజిల్లా కృత్తివెన్ను పోలీస్‌స్టేషన్ పరిధిలోని దొంగతనం చేసిన కేసుల గురించి వివరాలు రాబట్టడం జరిగింది.వారి వద్ద నుండి దొంగిలింపబడిన సుమారు 318గ్రాముల బంగారం,1.5కేజీల వెండి ఆభరణాలను రికవరీ చేయడం జరిగింది.దొంగతనాలకు ఉపయోగించిన అశోక్ లేలాండ్ దోస్త్ ఆటోను మరియు ఒక ద్విచక్రవాహనాన్ని కూడా స్వాదీన పరచుకోవడం జరిగింది.వీటన్నింటి విలువ సుమారు 28లక్షలు ఉంటుంది.మొదటి దొంగ అయినా అకుల శ్రీను కృష్ణాజిల్లా కృత్తివెన్ను పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగిన దొంగతనం కేసులో చేసిన సొత్తును గుంటూరులోని లాడ్జి సెంటర్ మరియు బ్రాడీపేట లోని అట్టిక గోల్డ్ ఫైనాన్స్‌లో అమ్మి వేసి వచ్చిన డబ్బుల్లో నుంచి సుమారు 9లక్షల రూపాయలతో గుంటూరు జిల్లా వట్టిచెరుకూరు మండలం అనంతపురం గ్రామంలో తన పేరుతోటి ఇంటిని కొనుగోలు చేసినట్లు దర్యాప్తు లో తేలింది.ప్రైవేటు బంగారు నగల తాకట్టు వ్యాపారస్తులు తమవద్దకు నగలు తాకట్టు పెట్టడానికి లేదా విక్రయించడానికి వచ్చే వారి యొక్క వివరాలను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే నగల తాకట్టు లేదా కొనుగోలు చేయాలని సూచిస్తున్నాం. ముమ్మందు రోజుల్లో ఏవైనా కేసుల్లో దొంగతనం చేసిన సొత్తును ఎవరైనా తాకట్టు పెట్టుకోవడం గాని కొనడం కాని చేసినట్లుయితే వారిని కూడా కేసుల్లో నిందితులుగా చేర్చుతామని హెచ్చరిస్తున్నాం. కావున ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకోవాలని కోరుతున్నాం.ఈ దొంగతనాల ఫేసులకు సంబంధించి విలువైన సమాచారాన్ని సిసి టివి కెమెరా ద్వారా సేకరించడం జరిగింది.లాలాపేట బంగారం షాపులో జరిగిన దొంగతనాన్ని కేవలం సిసి టీవీల ద్వారామాత్రమే ఛేధించగలిగాము. కావున ప్రజలు వ్యాపార సంస్థల వారు తమ పరిసరాల్లో తప్పనిసరిగా సీసీ టీవి కెమెరాలను అమర్చుకోవాలని,దూర ప్రాంతాలకు వెళ్ళేవారు తమ గృహాలకు పోలీస్‌శాఖకు అందించే సిస్టమును అమర్చుకోవాలని మనవి చేస్తున్నాం.ఈ దొంగతనాల కేసులు ఛేధించుటలో కృషిచేసిన అడిషనల్ ఎస్పీ కె.సుప్రజని,సిసిఎస్ డిఎస్పీ శివాజీ రాజు,సిఐలు సుబ్బారావు,బత్తుల శ్రీనివాసరావు,అల్తాఫ్ హుస్సేన్ వారి సిబ్బందిని ఎస్పీ అభినందించిప్రశంసాపత్రాలు అందజేశారు.

# విద్యారంగం అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి

**-ఏపీ ప్రభుత్వ చీఫ్‌విప్ జీ.వీ**

**వినుకొండ,జనవరి28,ప్రభాతవార్త:** రాష్ట్రంలో విద్యారంగం అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని ఏపీ ప్రభుత్వ చీఫ్‌విప్ జీ.వీ ఆంజనేయులు తెలిపారు. స్థానిక జూనియర్ కాలేజి మైదానం నందు రాష్ట్ర విద్యార్థి యువసేన వార్షికోత్సవ మహాసభ మంగళవారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య



అతిథిగా ఏపీ ప్రభుత్వ చీఫ్‌విప్, ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జీ.వీ మాట్లాడుతూ గత వైకాపా పాలనలో విద్యారంగం పూర్తిగా నిర్వీర్యమైందని కనీసం విద్యార్థులకు మౌలిక వసతులు కూడా కల్పించలేదని విమర్శించారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమానికి ఎంతో కృషి చేస్తుందన్నారు. విద్యాశాఖామంత్రి లోకేష్ నూతన విధానాలు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతున్నారని అభినందించారు. రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ వద్ద యానిమేటర్ల దీక్ష

**గుంటూరు కలెక్టరేట్,జనవరి 28,ప్రభాతవార్త :** స్థానిక కలెక్టరేట్ వద్ద యానిమేటర్లు సామూహికదీక్షలు చేపట్టారు. 7నెలలుగా బకాయి వేతనాలు చెల్లించాలని,3సంవత్సరాల కాలపరిమితి సర్క్యులర్ వేంటనే రద్దుచేయాలని,రాజకీయ వేధింపులు,తొలగింపులు విరమించు కోవాలని,కోర్టు ఉత్తర్వులు అమలుచేయాలని ఈ సందర్భంగా యానిమేటర్లు డిమాండ్ చేశారు.

# వ్యవసాయం, పశుపోషణ రెండు కళ్ళులాంటివి

**- ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలిచ - పశు సంరక్షణ అవగాహన సదస్సులో ఎమ్మెల్యే నసీర్**

**గుంటూరు తూర్పు, కార్పోరేషన్ జనవరి 28 ప్రభాతవార్త :** వ్యవసాయం, పాడి పరిశ్రమ ప్రభుత్వానికి రెండు కళ్ళులాంటివని, వీటిని కాపాడుకునేందుకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుంటుందని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. మంగళవారం గుంటూరు



నెహ్రూనగర్‌లోని గోశాలలో ఉచిత పశు ఆరోగ్య శిబిరాన్ని ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ పశు పోషకులు ప్రభుత్వం అందించే పథకాలను సద్వినియోగం చేసుకోవడంలో వెనుకంజలో ఉంటారని, అలాంటి వారికి అవగాహన కల్పించడం సంతోషకరమని చెప్పారు. పశువులకు ఉచిత బీమా చేయడం ద్వారా పశు పోషకులు ధీమాగా ఉంటారన్నారు. సిఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో పశువుల సంరక్షణకు ప్రత్యేక పథకాలు అమలు చేస్తుందన్నారు. రాష్ట్రంలో పశు వైద్య శిబిరాలు నిర్వహించి, పశువులకు మందులు అందించడంతో పాటు అవసరమైన వాటికి ఉచితంగా శస్త్ర చికిత్సలు చేస్తారన వెల్లడించారు. పశువులు, దూడలు, సన్న జీవాలకు నట్టల మందు తాపిస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా పశువుల గురించి శాస్త్రీయ యాజమాన్య పద్ధతులు వివరించి రైతులకు అవగాహన కల్పిస్తున్నట్లు వెల్లడించారు. గోకులం షెడ్ల ప్రాధాన్యత గురించి తెలుసుకుంటే రైతులకు అదనంగా ఆదాయం లభిస్తోందని వివరించారు. శాస్త్రీయ పద్ధతులు అవలంభించడం ద్వారా పాల దిగుబడి నాణ్యంగా, అధికంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో పశు సంవర్ధకశాఖ వైద్యులు గుడిపల్లి వాణి, మేకపోతుల సోమశేఖర్, బత్తిన శంకర్, పాటిబండ్ల బలరాం, పులిగడ్డ నాగేశ్వరరావు, గుడిపల్లి నవీన్, హరిహరణ, వెంకటశివరావు, రమేష్, గొడుగు శంకర్, లోకేశ్వరి, కుమారి, ఏద్దాల రమేష్, ముకుందురావు తదితరులు పాల్గొన్నారు.

# పసర సంచిలో రాళ్ళను తొలగించిన జిజిహెచ్ వైద్యులు

**గుంటూరు తూర్పు, కార్పోరేషన్ జనవరి 28 ప్రభాతవార్త :** గుంటూరు ప్రభుత్వ హాస్పటల్‌లోని వైద్యులు పసర సంచిలో రాళ్ళు, పెరిగిన బల్లను తొలగించారు. డాక్టర్ కిరణ్‌కుమార్ బృందం రూ.10 లక్షల ఖరీదు చేసే శస్త్ర చికిత్సను ఎన్టీఆర్ వైద్యసేవలో ఉచితంగా చేశారు. కిరణ్‌కుమార్ అనే 23 సంవత్సరాల వయస్సు కలిగిన బాలునికి రక్తహీనత సమస్య ఉంది. కళ్ళుతిరిగి షెడన్‌గా పడిపోతుండటంతో తల్లిదండ్రులు విజయవాడలో చికిత్స చేయించారు. ఏలూరు హాస్పటల్‌లోనూ చికిత్స చేయించడం జరిగింది. అయితే సమస్య మాత్రం తగ్గలేదు. ప్రభుత్వ హాస్పటల్



ప్రొఫెసర్ డాక్టర్ కిరణ్‌కుమార్, డాక్టర్ రాణిలు బాలునికి వైద్య పరీక్షలు నిర్వహించి పసరతిత్తిలో రాళ్ళు, బల్ల వంటి పదార్థం ఉబ్బినట్లు గుర్తించారు. ప్రొఫెసర్ డాక్టర్ పోలయ్య ఆధ్వర్యంలో ల్యాప్రోస్కోపి సర్జరీ ద్వారా రెండు పెద్ద రాళ్ళను విజయవంతంగా తొలగించారు. సర్జరీలో డాక్టర్ శ్రీలక్ష్మి, డాక్టర్ నాగసంతోష్, డాక్టర్ బాషా, డాక్టర్ విష్ణు, డాక్టర్ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రేడ్ లైసెన్స్‌లపై ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలి : కమిషనర్

**గుంటూరు, కార్పోరేషన్ జనవరి 28 ప్రభాతవార్త :** గుంటూరు నగరంలో వార్డు సచివాలయాల వారీగా డి అండ్ ఓ ట్రేడ్ లైసెన్స్‌లపై ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని, తమ రోజువారీ పర్యటనల్లో ట్రేడ్ లైసెన్స్‌లను కూడా తనిఖీ చేస్తామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ప్రజారోగ్య అధికారులు, కార్యదర్శులకు స్పష్టం చేశారు. మంగళవారం కమిషనర్ వసంతరాయపురం, శారదాకాలనీ, రెడ్డిపాలెం, ఇన్నర్ రింగ్‌రోడ్డు తదితర ప్రాంతాల్లో పర్యటించారు. మస్టర్ పాయింట్స్ తనిఖీ, పారిశుద్ధ్య పనులు, అభివృద్ధి పనులను పరిశీలించి ఇంజనీరింగ్, ప్రజారోగ్య



అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ వసంతరాయపురం మస్టర్ పాయింట్‌ని తనిఖీ చేసి, కార్మికుల, కార్యదర్శుల హాజరుని పరిశీలించి సెలవుల రిజిస్టర్ లేకపోవడం గమనించి, తక్షణం రిజిస్టర్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రజారోగ్య కార్మికులకు ఇప్పటికే డెప్యుటేషన్లు రద్దు చేశామని, వారికి ఎఫ్ఆర్ఎస్ ద్వారానే జీతాలు ప్రాసెస్ చేయాలని స్పష్టం చేశారు. కార్యదర్శులు మస్టర్ సమయానికి విధులకు రావాలని, పారిశుద్ధ్య నిర్వహణ విధుల్లో నిర్లక్ష్యంగా ఉంటే కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు. పర్యటనలో సిఎంఓహెచ్ డాక్టర్ అమృతం, సిటి ప్లానర్ రాంబాబు, డిసిపి సూరజ్‌కుమార్, డిఈఈలు కళ్యాణరావు, రమేష్‌బాబు, ఏసిపి మల్లికార్జున, ఆర్డీవో రవికిరణ్‌రెడ్డి, ఎస్ఎస్ ఆయూబ్ ఖాన్, ఏఈలు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

# మంత్రి లోకేష్ సహకారంతో 80మంది మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లు పంపిణీ

**మంగళగిరి,జనవరి 28,ప్రభాతవార్త :** రాష్ట్ర విద్య,ఐటి మంత్రి నారా లోకేష్ ఆర్థికసాయంతో స్త్రీశక్తి కార్యక్రమం ద్వారా మంగళగిరి టౌన్,రూరల్ మండలంలో కుట్టుమిషన్ శిక్షణ పూర్తిచేసుకున్న 80మంది మహిళలకు మంగళవారం ఉచితంగా కుట్టుమిషన్లు,సర్టిఫికేట్స్ పంపిణీ చేశారు.68వ బ్యాచ్‌లో 60రోజుల పాటు శిక్షణ పొందిన మహిళలకు టిడిపి కార్యాలయంలో నియోజకవర్గ తెలుగు మహిళలు కుట్టుమిషన్లు అందజేశారు.లబ్ధిదారులు మంత్రి నారా లోకేష్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.కార్యక్రమంలో టిటిడి పాలకమండలి సభ్యులు తమ్మిశెట్టి జానకీదేవి,రాష్ట్ర తెలుగు మహిళా ప్రధాన



కార్యదర్శి ఆకుల జయసత్య,మంగళగిరి పట్టణ తెలుగు మహిళా అధ్యక్షురాలు ఊట్ల దుర్గా మల్లేశ్వరీ,మంగళగిరి మండల తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి అప్పలశాంతి,మంగళగిరి పట్టణ తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి వాసా పద్మ,మంగళగిరి నియోజకవర్గ తెలుగు మహిళా అధికార ప్రతినిధి ఎలమంచిలి పద్మజ,మంగళగిరి పట్టణ తెలుగు మహిళా కార్యదర్శి ఉడతా లావణ్య తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండువగా శ్రీప్రసన్నాంజనేయస్వామి రథోత్సవం

పిడుగురాళ్ల, జనవరి 28 ప్రభాతవార్త: పట్టణంలోని ప్రజాశక్తినగర్‌లో గల మండల పరిషత్ కార్యాలయం ఎదురుగా ఉన్న శ్రీప్రసన్నాంజనేయస్వామి రథోత్సవ తిరునాళ్ల మహోత్సవం మంగళవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు, ఆయన తనయుడు నిఖిల్‌బాబు పాల్గొన్నారు. కమిటి సభ్యులు వారికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. సుప్రభాత సేవతో మొదలైన శ్రీసీతారాముల కళ్యాణం మహోత్సవం వైభవంగా నిర్వహించారు. అనంతరం మహా అన్నదానం జరిపారు. వేలాధిగా భక్తులు పాల్గొన్నారు. మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభించిన రథోత్సవం అడితి సెంటర్లో వేంచేసియున్న శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయం వరకు రథాన్ని తీసుకువచ్చి మరలా దేవాలయం వరకు తీసుకెళ్లారు. మహిళలచే కోలాటం, భజనా కార్యక్రమాలు నిర్వహించారు. దాతలు భక్తులకు ఉచితంగా మంచినీరు, మజ్జిగను అందించారు. పట్టణ ఎస్‌హెచ్‌వో ఎస్ వెంకట్రావు,



రాజుపాలెం, మాచవరం, దాచేపల్లి మండలాల ఎస్ఐలు తమ సిబ్బందితో రథోత్సవాన్ని పర్యవేక్షించారు. రెవెన్యూ, విద్యుత్, మున్సిపల్ సిబ్బంది పాల్గొని భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా తమ సేవలను అందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు, పిడుగురాళ్ల పట్టణ అధ్యక్షుడు పాండురంగ శ్రీనివాసరావు, దేవస్థాన కమిటి అధ్యక్షుడు కాకు మాను మల్లికార్జున రావు, ప్రధాన కార్యదర్శి ఆముదాల చిన గంగాధర రావు, కోశాధికారి కాకు మాను గోపాల నరసింహా రావు, గౌరవ అధ్యక్షుడు కొత్త వెంకటట సుబ్బారావు, టీడీపీ వాణిజ్య విభాగం అధ్యక్షుడు కనిగిరి శ్రీనివాస రావు, వడ్డవల్లి సర్వేశ్వర రావు, గుండా నారాయణ తదితరులు పాల్గొన్నారు. దేవాలయ ప్రధాన అర్చకులు వేదాంతం రామ్మోహనరావు, అనిల్‌కుమార్‌లు ప్రత్యేక పూజలు జరిపారు.



# కలెక్టర్ గ్రీవెన్స్‌కు స్పందించిన అధికారులు

పొన్నూరు, జనవరి 28,ప్రభాతవార్త: ప్రతి సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగే ప్రజా ఫిర్యాదుల పరిష్కారవేదిక(పిజిఆర్ఎస్)కు అధికారులు ఎట్టకేలకు స్పందించారు. అందుకు సంబంధించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. పట్టణంలోని అవ్వారు బుర్రయ్య ధర్మసత్రం అనువంశిక ధర్మకర్త అవ్వారు వెంకట సాంబశివరావు ఆరోగ్య పరిస్థితి బాగలేకపోవడంతో అందుకు సంబంధించిన బాధ్యతలను వేరొక కుటుంబ సభ్యులకు అప్పగించేందుకు అవసరమైన ధర్మశాసన విధి విధాన పత్రిక కోసం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగే పీజీఆర్ఎస్‌లో గత నెల 23వ తేదీన అర్జీని అందజేశారు. జిల్లా కలెక్టర్ సదరు అర్జీని దేవాదాయశాఖకు పంపించారు. దేవాదాయ శాఖాధికారులు అర్జీదారు అడిగిన ధర్మశాసన విధి విధాన పత్రికను మంగళవారం అర్జీదారు అవ్వారు వెంకట సాంబశివరావుకు అప్పగించారు. గ్రీవెన్స్‌లో ఇచ్చిన అర్జీ కావడంతో అధికారులు ధర్మశాసన విధి విధాన పత్రికను అందజేశాక, అర్జీ దారునుంచి ముట్టినట్లు తిరుగు రశీదు తీసుకున్నారు. అవ్వారు బుర్రయ్య ధర్మ సత్రం కార్యనిర్వహణాధికారి భవాని ప్రసాద్ అందుకు సంబంధించిన పత్రాలను అర్జీదారుకు అందజేశారు. ఈ సందర్భంగా అర్జీదారు జిల్లా కలెక్టర్‌కు, ఇతర దేవాదాయశాఖాధికారులు కృతజ్ఞతలు తెలిపారు.



# లింగంగుంట్ల భూముల సమస్యను పరిష్కరిస్తాం : ఎమ్మెల్యే డాక్టర్ అరవింద్‌బాబు

నరసరావుపేట, జనవరి 28 ప్రభాతవార్త : దశాబ్దాలుగా రైతులు ఎదుర్కొంటున్న లింగంగుంట్ల అగ్రహారం భూముల సమస్యకు అతి త్వరలోనే పరిష్కారం చూపుతామని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. నరసరావుపేటకు చెందిన మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు భూముల సమస్య పరిష్కారానికి ఎంతో కృషి చేశారని తెలిపారు. సాంకేతిక కారణాలతో ఎన్నోసార్లు ఆటంకం ఏర్పడిందన్నారు. రైతులు పరిష్కారమార్గం కోసం ఎదురు చూస్తున్నారని తెలిపారు. వారి కుటుంబాలు భూములు ఉన్నప్పటికీ ప్రయోజనం లేకుండా ఇబ్బందులు పడుతున్నారని తెలియజేశారు. పుష్పగిరి పీఠాధిపతి విద్యాశంకరభారతీ మహాస్వామిని ఈ సందర్భంగా కలిసి ప్రస్తుతం ఉన్న పరిస్థితిని వివరించారు. రైతులు చెప్పున్న సమస్యలను, ప్రభుత్వపరంగా తీసుకుంటున్న చర్యలను, అధికారుల విధానాలను ఎమ్మెల్యే డాక్టర్ అరవింద్‌బాబు స్వామివారికి వివరించారు. అదే విధంగా స్వామివారి ఆశీర్వచనాలను ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు కుటుంబసమేతంగా అందుకున్నారు.



# ఉచిత పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి : కలెక్టర్

నరసరావుపేట, జనవరి 28 ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా పశు ఆరోగ్య శిబిరాలను నిర్వహిస్తుందని జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు అన్నారు. మండలంలోని ములకలూరు గ్రామంలో మంగళవారం పశు వైద్య శిబిరాన్ని ఆర్డీవో మధులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అరుణ్‌బాబు మాట్లాడుతూ లేగదూడల ప్రదర్శనను అభినందించారు. లేగదూడల సంరక్షణతో పాడి పశువులను తయారు చేసుకోవచ్చున్నారు. పశు పోషకులు 1962 పశువైద్య సంచారవాహనాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మిని గోకుళం, బహు వార్షిక క్షేత్ర సాగు పథకాలను వినియోగించుకోవాలన్నారు. మూడు దూడలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను కలెక్టర్ అరుణ్‌బాబు అందజేశారు. పశు సంవర్ధకశాఖ అధికారి కాంతారావు, ఉప సంచాలకులు డాక్టర్ బాలశంకర్, డాక్టర్ కోటిరత్నం, డాక్టర్ శ్రీధర్‌రెడ్డి, డాక్టర్ స్వర్ణలత, డాక్టర్ సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.



# రొంపిచర్లలో మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి పర్యటన

రొంపిచర్ల, జనవరి 28 ప్రభాతవార్త : మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మంగళవారం మండలంలో పర్యటించారు. నల్లగార్లపాడు గ్రామ సర్పంచ్ కట్టా రాజేశ్వరి భర్త వెంకటరెడ్డి గుండెపోటుతో మృతిచెందడంతో ఆయన మృతదేహాన్ని సందర్శించారు. పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మృతిపట్ల సంతాపాన్ని, వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. నల్లగార్లపాడు గ్రామాభివృద్ధికి వారు చేసిన కృషిని గుర్తు చేశారు. అదే విధంగా పార్టీ పటిష్టతకు వారు అందించిన సేవలను మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలియజేశారు. కార్యక్రమంలో ఆయన వెంట రొంపిచర్ల మండల పార్టీ అధ్యక్షులు కురుగుంట్ల శ్రీనివాసరెడ్డి, పార్టీ నాయకులు పచ్చవ రవి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



# రీ-సర్వేకు సహకరించండి : తహశీల్దారు ఫణీంద్రకుమార్

దుర్గి, జనవరి 28, ప్రభాతవార్త : మండలంలో జరుగుతున్న భూముల రీసర్వేకు రైతులు సహకరించాలని తహశీల్దారు ఫణీంద్రకుమార్ తెలిపారు. మంగళవారం రీసర్వేపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. తహశీల్దారు కార్యాలయం నుంచి దుర్గి వేణుగోపాలస్వామి దేవాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. రీసర్వేపై రైతులకు పలు సూచనలు చేశారు. ప్రస్తుతం ఉన్న భూ సమస్యలు రీసర్వేలో పరిష్కారమవుతాయన్నారు. సర్వే సమయంలో ఎటువంటి అభ్యంతరాలున్న తెలియచేయాలన్నారు. భూములపై ఎటువంటి సమస్యలు లేకుండా ఉండేందుకు ప్రభుత్వం రీసర్వే చేస్తుందన్నారు. కార్యక్రమంలో విఆర్వో కోటేశ్వరరావు, విఆర్ఏలు, సర్వే సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొన్నారు.




# నాదెండ్ల గ్రామ ఉపసర్పంచి రామారావు కుటుంబసభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి

నాదెండ్ల,జనవరి28,ప్రభాతవార్త: మండలంలోని నాదెండ్ల గ్రామ ఉపసర్పంచిగా పనిచేస్తున్న పాటిబండ్ల రామారావు ఇటీవల మృతిచెందారు. కాగా వారి నివాసానికి మంగళవారంమాజీమంత్రి, స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు వెళ్లి రామారావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. ప్రత్తిపాటితో పాటు నాదెండ్ల మండల టిడిపి అధ్యక్షుడు బండారుపల్లి సత్యనారాయణ, చిలకలూరిపేట మండల టిడిపి అధ్యక్షుడు జవ్వాజి మదన్‌మోహన్, నాదెండ్ల టిడిపి నాయకులు నల్లమోతు హరిబాబు తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.



# రైతుల అదాయం పెంచేందుకే ప్రభుత్వం పశుపోషణ ప్రోత్సహిస్తుంది : ప్రత్తిపాటి

యడ్లపాడు, జనవరి 28, ప్రభాతవార్త : రైతుల అదాయం పెంచేందుకే కూటమి ప్రభుత్వం పాడి రైతులను ప్రోత్స హిస్తుందని, పశుపోషణను రైతులు నికర అదాయ వనరుగా మార్చుకోవాలని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. పశు సంవర్ధక శాఖ, రాష్ట్రీయ గోకుల్



మిషన్ అధ్వర్యంలో యడ్లపాడులో మంగళవారం నిర్వహించిన ఉచిత పశు అరోగ్య శిబిరం, మేలుజాతి పశు లేగదూడల ప్రదర్శన ప్రారంభించారు. జీవాలకు నట్టల నివారణ మందు వేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో ఎమ్మెల్యే మాటా్లడారు. పశు శిబిరాలు, పశు భీమా పథకం, పశు సంచార వైద్యం, కిసాన్ క్రెడిట్ కార్డులు, ఊరూరా పశుగ్రాస క్షేత్రాలు, గోకులం షెడ్లు, రాయితీపై సంపూర్ణ మిశ్రమ దాణా, పిండ మార్పిడి పరిజ్ఞానం తదితర సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. పశు పోషణతో అదాయం, అరోగ్యం, అత్మ సంతృప్తి తదితర



బహుళ ప్రయోజనాలు ఉన్నాయని తెలిపారు. అనంతరం పాడి రైతులకు లివర్ టానిక్‌లు, మినరల్ మిక్చర్ దాణా, ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పశు సంవర్ధక శాఖ డీడీ రామారావు, ఏడీలు రాధాకృష్ణ, శ్రీనివాసరావు, పశు గణాభివృద్ధి సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ బాలశంకర్, ఎంపీడీవో హేమలత, తేదేపా నేతలు కామినేని సాయిబాబు, పోపూరి రాఘవయ్య, రామారావు, వెంకయ్య, వెంకటరత్తయ్య, కుర్రా రత్తయ్య, జనసేన నేత తోట రాజారమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పండరీపురం రోటరిక్లబ్ ఆధ్వర్యంలో ఆర్వోప్లాంట్‌కు శంకుస్థాపన

చిలకలూరిపేటరూరల్,జనవరి28,ప్రభాతవార్త: రోటరి ఇంటర్నేషనల్ ఫౌండర్ పాల్ హారీస్ వర్ధంతి పురస్కరించుకొని మంగళవారం పండరీపురం రోటరిక్లబ్ ఆధ్వర్యంలో మండలంలోని రాజాపేట గ్రామంలో ఉన్న గురుకుల పాఠశాలలో ఆర్వోప్లాంట్‌కు సభ్యులు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పండరీపురం రోటరిక్లబ్ మరియు హైదరాబాద్‌కు చెందిన డెక్కన్ సంయుక్తంగా ఆర్వోప్లాంట్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. విద్యార్థులకు సురక్షితమైన మంచినీరు అందించే ఉద్దేశంతో ఆర్వోప్లాంట్ ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన రోటరిక్లబ్ సభ్యులకు వారు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు వారణాసి శరత్‌కుమార్, కార్యదర్శి కొల్లా సుబ్బారావు, అలంగార్ మోహన్, కెఎస్ఆర్ ఎ ప్రసాద్‌రాజు, బి చెంచుపున్నయ్య, కొల్లా సింగారావు తదితరులు పాల్గొన్నారు.

# మార్వాడి విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో విద్యాసదస్సు

గుంటూరు విద్య,జనవరి 28,ప్రభాతవార్త : మార్వాడి విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో గుంటూరులో ఎడ్యూకేటర్స్ విద్యాసదస్సు జరిగింది.కార్యక్రమానికి వర్సిటీ వైస్‌చాన్సలర్ డాక్టర్ రాజేంద్ర సిన్హా జడేజా ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.సదస్సుకు నగరంలోని పలు విద్యాసంస్థల డైరెక్టర్లు,కళాశాలల ప్రిన్సిపాల్,వివిధ సబ్జెక్టుల ఫ్యాకల్టీ తదితర ప్రముఖులు హాజరయ్యారు.ఈ సందర్భంగా గుజరాత్ రాజ్‌కోట్‌లోని మార్వాడి విశ్వవిద్యాలయంలో అందుబాటులో ఉన్న వివిధ కోర్సులు,ఫీజులు, విశ్వవిద్యాలయంలో మౌలిక వసతులు,వనరులు,తదితర అంశాలపై వర్సిటీ వైస్ చాన్సలర్లు పూర్తిస్థాయిలో వివరించారు.కార్యక్రమంలో వెంకీ ఎడ్యుకేషనల్ గైడెన్స్ ఫౌండర్ వెంకట్,మారా్వడి వర్సిటీ అసోసియేట్ ప్రొఫెసర్ హార్థిక్ దోషి,లీలావతి ఎడ్యూకేషనల్ చారిటబుల్ ట్రస్ట్ మార్వాడి విశ్వవిద్యాలయ ఆలిండియా ఛానల్ పార్ట్‌నర్ మేకల హరికృష్ణ యాదవ్,అడ్మిషన్ యారో ఎడ్యుకేషన్ సర్వీసెస్ ఫౌండర్ డైరెక్టర్ వెంకట్ కోటబోయిన,తదితరులు కార్యక్రమంలో పాల్గొని వివిధ కళాశాలల నుంచి వచ్చిన ప్రముఖులును ఉద్దేశించి మాట్లాడారు.విద్యా ప్రమాణాలకి నెలవు మార్వాడి విద్యాలయం అని వక్తలు పేర్కొన్నారు.




# నిత్యఅవసర సరుకులు అందజేత

యడ్లపాడు, జనవరి 28, ప్రభాతవార్త : విధులలో భాగంగా చేతి వేళ్లు కోల్పోయి జరుగుదలకు ఇబ్బందికరంగా ఉంది అర్థిక సహాయం అందజేయమని నరేంద్ర ఫౌండేషన్‌ను బోప్పూడి, ఎస్సీ కాలనీకు చెందన చు ంద్రు వెంకటరమణ కోరటం జరిగిందని, వారి కోరిక మీద నరేంద్ర నిర్వాహకులు రాలు నరేంద్ర సువర్ణకుమారి వారి కుటుంబ సభ్యులకు నిత్య అవసర సరుకుల అందజేయటం జరిగిందని అమె తెలిపారు. కార్యక్రమంలో ఎన్ శ్యామ్‌ఫణీత్, ఉపాధ్యక్షుడు ప్రసాదరావు పాల్గొన్నారు.



# హైకోర్టు ఉత్తర్వుల మేరకు మరల శవ పంచనామా

యడ్లపాడు, జనవరి 28, ప్రభాతవార్త : మండల పరిధిలోని కోట గ్రామానికి చెందిన మహ్మద్ కరిముల్లా గత 18మాసాల క్రితం బావిలో పడి చనిపోగా అప్పటిలో అతని కుమారుడు సాదిక్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసారు. మృతుని కుటుంబీకులకు సంబంధించిన అస్తుల వివాధంలో తన తండ్రి మరణం పై అనుమానంతో మత పెద్దలను సంప్రదించడగా మత అచారం ప్రకారం మరలా శవ పంచనామా చేయుటకు ఒప్పుకొనగపోగా మృతుని కుమారు హైకోర్టును అశ్రయించి మరలా శవ పంచనామా చేయుటకు ఉత్తర్వులు పొంది ఈ రోజు పల్నాడు జిల్లా డిఎస్పీ కె నాగేశ్వరరావు, ఈస్ట్ ఎమ్అర్వో నగేష్, యడ్లపాడు ఎస్సై వి బాలకృష్ణ సమక్షంలో మెడికల్ కళాశాల ప్రొఫెసర్ బృంధం ఈ రోజు శవ పంచనామా నిర్వహించారు.

# షిర్డి సాయిబాబా మందిరంలో టివి ఉపన్యాసకులు మైలవరపు శ్రీనివాసరావుచే అనుగ్రహ భాషణం

చిలకలూరిపేట,జనవరి28,ప్రభాతవార్త: పట్టణంలోని నరసరావుపేట రోడ్డులో గల షిర్డి సాయిబాబా మందిరంలో మంగళవారం జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో ప్రముఖ ప్రవచనాల ధార్మిక టివి ఉపన్యాసకులు మైలవరపు శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించడమే కాకుండా భక్తులకు అనుగ్రహ భాషణం చేశారు. కాగా ఆలయ ట్రస్ట్ చైర్మన్ చల్లా విజయ్‌కుమార్ శ్రీనివాసరావుకు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆయనను సత్కరించారు.



# ఎక్కడ పనిచేసినా పేదల సమస్యలను పరిష్కరించే ఐఏఎస్ మైలవరపు కృష్ణతేజ

చిలకలూరిపేట,జనవరి28,ప్రభాతవార్త: ఎక్కడ పనిచేసినా పేదల సమస్యలను సవినయంగా వినటమే కాకుండా వాటిని వెంటనే



పరిష్కరించే మనసున్న మంచి అధికారి మైలవరపు కృష్ణతేజ ఐఏఎస్. కృష్ణతేజ కేరళలోని అల్లెప్పి జిల్లా కలెక్టర్‌గా పనిచేస్తున్న సమయంలో కార్యాలయం బయట ఒక వృద్ధురాలు తన సమస్య పరిష్కారం కోసం రోజుల తరబడి దిగాలుగా కూర్చునేది. ఇది గమనించిన కృష్ణతేజ ఆమెను పలకరించి కార్యాలయం లోపలికి తీసుకువెళ్లి ఆమె సమస్యను అక్కడకక్కడే వెంటేనే పరిష్కరించారు. తన సమస్య వేగవంతంగా పరిష్కారం చేయడంతో వృద్ధురాలు ఎంతో సంతోషించి, ఆనందభాష్పాలతో నిండిన కళ్లతో నిండునూరేళ్లు చల్లగా ఉండాలని కృష్ణతేజ ఐఏఎస్‌ను ఆశీర్వదించింది. ఆ కృష్ణతేజ పనితనాన్ని గుర్తించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌లు అతనిని కేరళ రాష్ట్రం నుంచి మన రాష్ట్రానికి రప్పించుకొని గ్రామీణాభివృద్ధికి అవసరమైన భావించి రాష్ట్ర పంచాయితీ రాజ్ కమీషనర్‌గా పోస్టింగ్ ఇచ్చారు. ఆయన పంచాయితీరాజ్ కమీషనర్‌గా పదవీభాద్యతలు స్వీకరించిన నాటినుంచి ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రుల మనసెరిగి గ్రామీణాభివృద్ధికి కావలసిన సలహాలు ఇస్తూ వాటిని అమలు పరుస్తూ రాష్ట్రాభివృద్ధిలో పాలు పంచుకుంటున్నారు. అటువంటి వ్యక్తి చిలకలూరిపేట పట్టణానికి చెందిన వాడు కావడం చిలకలూరిపేట ప్రాంత ప్రజలు కృష్ణతేజకు అభినందనలు తెలియచేస్తున్నారు.

# రాజ్యాంగ సంవిధాన్ దివస్

గుంటూరు విద్య,జనవరి 28,ప్రభాతవార్త : రాజ్యాంగ సంవిధాన్ దివస్ కార్యక్రమం తూర్పు అసెంబ్లీ లోని ఆటోనగర్‌లో జరిగిన కార్యక్రమానికి తూర్పు అసెంబ్లీ కోకన్వీనర్ షేక్ రఫీ సభ అధ్యక్షత వహించగా ముఖ్యవక్తగా బిజేపి రాష్ట్ర పబ్లిసిటీ అండ్ లిటరేచర్ డిపార్ట్‌మెంట్ ప్రముఖ్ పాలపాటి రవికుమార్ విచ్చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం అంటే కనీసం గౌరవం లేని కాంగ్రెసు ఈ రోజున రాజ్యాంగాన్ని రాహుల్‌గాంధీ చేత పట్టుకొని ప్రజల్లో విద్వేషాలను రెచ్చగొడుతున్నారని ఆరోపించారు.బిజేపి జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు మాట్లాడుతూ కాంగ్రెస్ కి తన పార్టీ రాజ్యాంగం మీదనే విశ్వాసం లేదని దేశ రాజ్యాంగాన్ని గౌరవించాలంటే ఒకప్రజాస్వామ్య స్ఫూర్తి కావాలి అది వారి దగ్గరలేదు.మొట్టమొదటి ప్రధానమంత్రి ఎన్నిక సమయంలో పటేల్‌కి 16ఓట్లురాగా నెహ్రూకి ఒక్కటంటే ఒక్క ఓటు కూడాల పడలేదు అయినా రాజ్యాంగ ప్రకారం సర్దార్ వల్లభాయ్ పటేల్ ప్రధానమంత్రి అవ్వాల్సిన పరిస్థితి ఉంటే కానీ దేశ రాజ్యాంగం పట్ల గాని తమ పాత్ర రాజ్యాంగం పట్లగానీ విశ్వాసం లేని కాంగ్రెస్‌పార్టీ నెహ్రూను స్వయంగా ప్రధానమంత్రి పీఠం పైన కూర్చోపెట్టిన ఘనత కాంగ్రెస్ పార్టీదని అలాంటి కాంగ్రెస్ ఈరోజు రాజ్యాంగాన్ని గురించి మాట్లాడటం సిగ్గుచేటన్నారు.కార్యక్రమంలో బిజేపి చరక కుమార్ గౌడ్,రాజ్యాంగ సంవిధాన్ దివస్‌కార్యక్రమ కన్వీనర్ వై.వి.సుబ్బారావు మేరి సరోజిని,శివయ్య, పద్మనాభం,రమణ జయరామ్,శ్రీనివాసరెడ్డి,నవీన్,సురేష్,రౌఫ్ తదితరులు పాల్గొన్నారు.

# పల్లాకు తెగులు నివారణపై రైతులు శ్రద్ధ పెట్టాలి

-మండల వ్యవసాయాధికారి డేగల వెంకట్రామయ్య

పొన్నూరు, జనవరి 28,ప్రభాతవార్త: ప్రస్తుతం మినుము, పెసర పంట పొలాల్లో పల్లాకు తెగులు కనిపిస్తుందని దీని నివారణకు రైతులు శ్రద్ధ పెట్టాలని మండల వ్యవసాయాధికారి డేగల వెంకట్రామయ్య సూచించారు. మండల పరిధిలోని కొండముది, వడ్డిముక్కల గ్రామాల్లో మంగళవారం



పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకట్రామయ్య మాట్లాడుతూ మినుము, పెసర పంటలో బూడిద తెగులు ఆశించి ఉన్నట్లు చెప్పారు. ప్రస్తుతం ఉన్న వాతావరణంలో దీని ఉధృతి పెరిగే అవకాశం ఉందన్నారు. దీని నివారణకు మైక్‌లో బుటానిల్ 10శాతం(ఇండెక్స్) అనే తెగులు మందు 100నుంచి 120గ్రాములు ఒక ఎకరానికి 200లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలన్నారు. మినుము, పెసర పంటల్లో పల్లాకు తెగులు ఆశించి కనిపిస్తుందన్నారు. ఈ తెగులు తెల్లదోమ ద్వారా ఒకచోట నుండి ఇంకో చోటకి వ్యాప్తి చెందుతుందన్నారు. దీని నివారణకు తయామితాగ్జం 25శాతం డబ్ల్యుజి(అక్టారా) అనే మందును 100గ్రాములు ఒక ఎకరానికి 200లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేసినట్లయితే తెల్లదోమ ఉధృతి తగ్గి పల్లాకు తెగులు వ్యాప్తి తగ్గుతుందన్నారు. మినుము, పెసర పంటలలో పోషకాలుపైపాటుగా అందించేందుకు ఫార్ములేషన్ నెంబర్ 4ను 400గ్రాముల ఒక ఎకరానికి, పొటాషియం నైట్రేట్ ఒక కిలో ఒక ఎకరానికి కలిపి పిచికారి చేసినట్లయితే నీటి ఎద్దడి నుంచి పైరుని కాపాడుకోవచ్చన్నారు. అదేవిధంగా కాయ బాగా నిండుగా వస్తుందన్నారు. బరువు కూడా పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్రం సిబ్బంది ప్రియాంక, వర్షా, సురేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఫారుక్‌ను కలిసి నాయకులు

పొన్నూరు, జనవరి 28,ప్రభాతవార్త: మైనార్టీ హక్కుల పరిరక్షణ కమిటి రాష్ట్ర అధ్యక్షుడు ఫారుక్ షిబ్లిని పొన్నూరుకు చెందిన టిడిపి నాయకులు సుఖవాసి సుధీర్‌చంద్, షేక్ జాఫర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మైనార్టీల అభ్యున్నతికి కృషి చేయాలని, మైనార్టీల కోసం ప్రత్యేకమైన కార్యక్రమాల గురించి ఆలోచన చేయాలని జాఫర్, సుధీర్‌చంద్‌లు సూచించారు. ఈ సందర్భంగా ఫారుక్ షిబ్లి మాట్లాడుతూ మైనార్టీల హక్కుల రక్షణకు, సాధనకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని వారితో చెప్పారు.



# అందరూ రక్తదానం చేయాలి


-విజ్ఞాన్స్ వైస్ చాన్స్‌లర్ కల్నల్ ప్రొఫెసర్ పి.నాగభూషణ్

పొన్నూరు, జనవరి 28,ప్రభాతవార్త: రక్తదానం ప్రాణదానంతో సమానమని, విద్యార్థులు అందరూ రక్తదానానికి పూనుకోవాలని విజ్ఞాన్స్ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ కల్నల్ ప్రొఫెసర్ పి.నాగభూషణ్ పిలుపునిచ్చారు. చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో మంగళవారం విద్యార్థులు రక్తదానం చేశారు. యూనివర్సిటీలోని ఎన్ఎస్ఎస్ విభాగం, గుంటూరు జీజీహెచ్, నీడ్స్ బ్లడ్ బ్యాంక్‌ల సంయుక్త ఆధ్వర్యంలో ఈ రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన విజ్ఞాన్స్ వీసి నాగభూషణ్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ప్రతి రెండు సెకన్లకు ఎక్కడో ఓ చోట ఎవరో ఒకరికి రక్తం అవసరం అవుతూనే ఉందన్నారు. విద్యార్థులు తాము రక్తదానం చేయడంతోపాటు మిత్రులను కూడా ఈ మహత్తర కార్యక్రమంలో భాగస్వాములను చేయాలని కోరారు. రక్తదానం చేశాక శరీరం తాను కోల్పోయిన రక్తాన్ని 48గంటల్లోగా తిరిగి భర్తీ చేసుకొంటుందన్నారు. రక్తాన్ని కృత్రిమంగా తయారుచేయలేమని, ఎవరైనా దానం చేస్తేనే లభిస్తుందని తెలిపారు. ప్రమాదల సమయంలో బాధితులకు రక్తం అవసరం ఎంతో ఉంటుందని చెప్పారు. రక్తదానం వల్ల నేడు ఎంతో మందిని వైద్యులు బతికించగలుగుతున్నారని తెలిపారు.ఈ సందర్భంగా విజ్ఞాన్స్ యూనివర్సిటీ, విజ్ఞాన్స్ లారా, విజ్ఞాన్స్ ఫార్మసీ కళాశాలకు చెందిన 552మంది విద్యార్థులు రక్తదానం చేశారు. అనంతరం రక్తదానం చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేశారు. కార్యక్రమంలో యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.శ్రీనివాసబాబు, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.



# పొగాకు బార్నిలో అగ్ని ప్రమాదం

నూజెండ్ల,జనవరి28,ప్రభాతవార్త: మండలంలోని కొత్తకొత్త పాలెం గ్రామంలో అనమోలు రమణారెడ్డికి చెందిన పొగాకు బార్ని అగ్ని ప్రమాదంలో దగ్ధమైంది. మంగళవారం ఉదయం బార్నిలో అగ్ని ప్రమాదం జరగడంతో అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇచ్చారు. సిబ్బంది వచ్చి ఆర్పేలోపే మంటలు పూర్తి వ్యాపించడంతో సుమారు రూ. 4లక్షలు ఆస్తినష్టం వాటిల్లింది. ఫైర్ సిబ్బంది ప్రభాకర్‌రెడ్డి, కోటేశ్వరరావు, రవికుమార్, భాష మంటలను అదుపు చేశారు.



# ఈపూరు నందు ఉచిత పశు వైద్య శిబిరం

ఈపూరు,జనవరి28,ప్రభాతవార్త: మండలకేంద్రమైన ఈపూరు గ్రామం నందు ఉచిత పశు వైద్య శిబిరం మంగళవారం నిర్వహించారు. పశుసంవర్ధకశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ పయ్యావుల శ్రీనివాసమూర్తి ముఖ్య అతిథిగా హాజరై పాడి రైతులకు కార్యక్రమ ఉద్దేశాలను తెలియజేశారు. ఈ శిబిరాల నందు చూడి పరీక్షలు ఎదరాని పవువులకు చికిత్స, గొర్రెలకు మేకలకు, దూడలకు ఎద్దులకు, గేదెలకు నట్టల నివారణ మందులు పంపిణీ చేయడం జరుగుతుందని రైతులు, పశుపోషకులు సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు.



# పేదలందరికీ ఇళ్ళు ప్రభుత్వ ప్రకటనపై హర్షం : నాగోతు శౌరయ్య

నకరికల్లు, జనవరి 28 ప్రభాతవార్త : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీలలో భాగంగా పేదలందరికీ ఇళ్ళు హామీలలో భాగంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేయడం పట్ల తెలుగుదేశంపార్టీ రాష్ట్ర కార్యదర్శి నాగోతు శౌరయ్య హర్షం వ్యక్తం చేశారు. స్థానిక కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ మహిళలకు పెద్దపీత వేస్తూ గ్రామాలలో మూడు సెంట్లు, పట్టణాలలో రెండు సెంట్ల స్థలం ఇచ్చేందుకు ప్రభుత్వం ముందుకు వచ్చిందన్నారు. అదే విధంగా పదేళ్ళ తర్వాత భూమిపై యజమానికి పూర్తి హక్కులు దక్కే విధంగా ప్రభుత్వం మార్గదర్శకాలను జీవోలో పేర్కొందన్నారు. ఇళ్ళ స్థలంతో పాటు ఇంటి నిర్మాణాలను టిడ్కో, ఇతర స్కీముల కింద ఇళ్ళు నిర్మించి ఇచ్చేందుకు సైతం నిర్ణయం తీసుకోవడం హర్షణీయమన్నారు. అర్హులైనవారికి ఇళ్ళను కేటాయించి గ్రామ, పట్టణ యూనిట్‌గా లబ్దిదారులను ఎంపిక చేస్తామన్నారు. ప్రజల సమక్షంలోనే లబ్దిదారుల జాబితాను ప్రకటించడం జరుగుతుందన్నారు. ఇంటి స్థలానికి ఆధార్, రేషన్‌కార్డును అనుసంధానం చేస్తారని, పెద్ద ఎత్తున భూములను సేకరించే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తుందన్నారు. పేదలకు ఈ నిర్ణయం ఎంతో మేలు చేస్తుందని నాగోతు శౌరయ్య తెలియజేశారు.



# నీడ్స్ స్వచ్ఛంధ సేవా సంస్థకు ప్రశంసాపత్రం

నరసరావుపేట, జనవరి 28 ప్రభాతవార్త : నీడ్స్ స్వచ్ఛంధ సేవా సంస్థకు పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు ప్రశంసాపత్రం అందజేశారు. సంస్థ అధ్యక్షులు జీవనకుమారి, డైరెక్టర్ ప్రేమానందంలు గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ప్రశంసాపత్రం అందుకున్నారు. ఉప్పలపాడు కేంద్రంగా నిర్వహిస్తున్న న్యూ ఎడ్యుకేషన్ అండ్ ఎకనామిక్ డెవలప్‌మెంట్ సొసైటీకి ప్రశంసాపత్రాన్ని అందించారు. పేద పిల్లల విద్యాభివృద్ధికి తమ సంస్థ కృషి చేస్తుందన్నారు. 2005 నుండి విద్యార్థులకు హాస్టల్‌ను ఏర్పాటు చేసి మంచి భోజనంతో పాటు విద్యను అందిస్తున్నట్లు తెలిపారు.

## 36వ జాతీయ రహదారి భద్రత పై అవగాహన సదస్సు

**కొల్లూరు, జనవరి 28 (ప్రభాతవార్త) :** మండల కేంద్రమైన కొల్లూరులోని 36వ జాతీయ రహదారి భద్రత మాస ఉత్సవాలలో భాగంగా మంగళవారం కొల్లూరు ఎంప్లాయిస్ రిక్రియేషన్స్ క్లబ్ నందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బాపట్ల మోటారు వెహికల్ ఇన్స్పెక్టర్



ప్రసన్నకుమారి, అసిస్టెంట్ మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ అంకమ్మరావు, ఎస్సై ఏడుకొండలు, డాక్టర్ నరేంద్రలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోటారు వెహికల్ ఇన్స్పెక్టర్ ప్రసన్నకుమారి మాట్లాడుతూ టూ వీలర్పై ప్రయాణించే వారు హెల్మెట్ తప్పని సరిగా ధరించాలని, అత్యంత విలువైన ప్రాణాన్ని చిన్నపాటి నిర్లక్ష్యంతో తొందరపాటుతో పోగొట్టుకోరాదని, రహదారి భద్రత మీద అవగాహన పెంచుకోవాలని, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలని తెలిపారు. అదే విధంగా హెల్మెట్ లేకుండా టూ వీలర్ డ్రైవింగ్ చేస్తే మోటార్ వెహికల్ చట్టం 194 వెయ్యి రూపాయల అపరాధ రుసుము మరియు మూడు నెలల పాటు డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేయబడుతుందని, అలాగే మద్యం సేవించి వాహనం నడిపిన యడల సెక్షన్ 185ప్రకారం ఆరు నెలల వరకు జైలు శిక్ష లేదా పదివేల రూపాయలు జరిమానా రెండు విధించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ అంకమ్మరావు మాట్లాడుతూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలని రోడ్డుకి ఎడమవైపు మాత్రమే ప్రయాణం చేయాలని వాహన యజమానులు వెహికల్ యొక్క ఫిట్నెస్ పాటించాలని అధిక లోడుతో రోడ్డు మీద వెళ్ళరాదని, రోడ్డు మీద తిరిగే ప్రతి ఒక్క డ్రైవర్లు డ్రైవింగ్ లైసెన్సు తప్పని సరిగా ఉండాలని తెలిపారు. ఎస్సై ఏడుకొండలు మాట్లాడుతూ ఏదైనా యాక్సిడెంట్ జరిగినప్పుడు అక్కడ ఉన్నటువంటి వ్యక్తి హాస్పటల్లో జాయిన్ చేస్తే వారి మీద ఎలాంటి కేసులు ఉండవని కోర్టు చుట్టూ తిరిగే అపోహలు నమ్మవద్దని తెలిపారు. అలాగే కొత్తగా సెంట్రల్ గవర్నమెంట్ ఫుడ్ సమాయాక్ట్ కింద హాస్పటల్లో చేర్పించినటువంటి వ్యక్తికి ఐదు వేల రూపాయలు బహుమానంగా ఇస్తారని తెలిపారు. అలాగే ఆటో డ్రైవర్లు పరిమితికి మించి జనాలను ఎక్కించరాదని ప్రతి ఒక్కరూ యూనిఫారం ధరించాలని ట్రాఫిక్ రూల్స్ పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో లారీ యూనియన్ అధ్యక్షులు సుధాకర్, మరియు ట్రాక్టర్ యూనియన్ నాయకులు గళ్ళ శివ, కోటయ్య, ఆటో యూనియన్ ప్రెసిడెంట్ రాజు, వినయ్, కోటేశ్వరరావు, డ్రైవర్లు పాల్గొన్నారు.

## అపరాల పైరుల్లో తెగుళ్ల నివారణకు సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

**అమృతలూరు, జనవరి 28, ప్రభాతవార్త:** రైతులు అపరాల సాగులో బూడిద తెగులు, పూతను ఆశించు మరుకా మచ్చల పురుగుల ఉధృతిని గమనించి సస్యరక్షణ చర్యలు చేపట్టాలని ఏఓ వి.లోకేశ్వరి తెలిపారు. మండలంలోని గోవాడ, యలవర్రు గ్రామాల్లో మంగళవారం వ్యవసాయ శాఖ సిబ్బంది "పొలం పిలుస్తోంది" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో జరిగిన సభల్లో ఏఓ లోకేశ్వరి మాట్లాడుతూ వాతావరణంలో పొగమంచు కారణంగా అపరాల పంటల్లో బూడిద తెగులు ఎక్కువగా కనిపిస్తుందని, దీని నివారణకు



ఎకరాకు ఇండెక్స్ 100గ్రాములు పిచికారి చేయాలని తెలిపారు. పైరు పూత సమయంలో మరుకా మచ్చల పురుగు ఆశిస్తుందని, ఆకుల్లో గుడుకట్టుకొని పూతకు నష్టం చేస్తుందని దీని నివారణకు ఎకరాకు రిమాన్ 100ఎంఎల్ నీటిలో కలిపి పిచికారి చేయాలని సూచించారు. ఈ పంట నమోదు చేయించుకొన్న రైతులు తప్పనిసరిగా "ఇకెవైసి" చేయించుకోవాలని తెలిపారు. తెల్లదోమ వలన "ఎల్లో మొజాయిక్ వైరస్" కనిపిస్తుందని, నివారణకు ఎకరాకు 100గ్రాములు ఫైడ్ పిచికారి చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎఇఓ శ్రీ క్రాంత్, విఏఏలు బి.సాయిమణికుమార్, ఎస్.ప్రవల్లిక, రైతులు పాల్గొన్నారు.

## మోపర్రు గ్రామ వైకాపా అధ్యక్షునిగా వినయ్

**అమృతలూరు, జనవరి 28, ప్రభాతవార్త:** మండలంలోని మోపర్రు గ్రామ వైకాపా అధ్యక్షులుగా కొండపల్లి వినయ్ ఏకగ్రీవంగా నియమితులయ్యారు. మాజీ సిఎం జగన్మోహన్రెడ్డి ఆదేశాల మేరకు వైకాపా రాష్ట్ర అధికార ప్రతినిధి, వేమూరు నియోజకవర్గ సమన్వయకర్త వరికూటి అశోక్బాబు సూచనలు, సలహాలు మేరకు గ్రామస్తులు వినయ్కుమార్ను ఏకగ్రీవంగా గ్రామ పార్టీ అధ్యక్షులుగా ఎన్నుకున్నారు. మోపర్రు గ్రామ వైయస్ఆర్సిపి అధ్యక్షునిగా ఎన్నికైన వినయ్ అశోక్బాబుకు, గ్రాస్తులకు అభినందనలు తెలిపారు.



## సాగర్ సిమెంట్ కంపెనీపై చర్యలు తీసుకోవాలి

**రాజుపాలెం, జనవరి 28 ప్రభాతవార్త :** సాగర్ సిమెంట్ ప్రైవేట్ లిమిటెడ్కు చెందిన లారీ మహిళా కూలీలను ఢీ కొట్టింది. రాజుపాలెం మండలం అనుపాలెం గ్రామం దగ్గర జనవరి 25వ తేదీ శనివారం సాయంత్రం ఈ సంఘటన జరిగింది. అయితే సంఘటనలో గాయపడినవారికి సర్జరీ సైతం చేశారు. దీనిపై సిమెంట్ కంపెనీ స్పందించకపోవడాన్ని నేషనల్ యాంటీక్రైం అండ్ హ్యూమన్ రైట్స్ ఇండియా, సిపిఐ, సిపిఎం, ఆర్టీఐ, ప్రజా సంఘాలు, దళిత సంఘాలు ఖండిస్తున్నాయి. రోజువారీ కూలీ పనులకు వెళ్ళేవారిని ఆదుకోవాలని ఆయా సంఘాలు డిమాండ్ చేశాయి.



## ప్రజాచైతన్యభారతీ గౌరవాధ్యక్షులు ఇర్మియా మృతి

**సత్తెనపల్లి, జనవరి 28 ప్రభాతవార్త :** ప్రజాచైతన్యభారతీ గౌరవాధ్యక్షులు ఇర్మియా మాస్టారు కనుమూశారు. ఆయన గుండెపోటుతో మంగళవారం తెల్లవారుజామున మృతిచెందారు. వారి పవిత్రమైన ఆత్మకు శాంతికలగాలని ప్రజా చైతన్యభారతీ అధ్యక్షులు బి.జానకి రామారావు అన్నారు.



## సత్తెనపల్లి సర్కిల్ పరిధిలో గీతా కులాలకు మూడు మద్యం షాపులు : సి.ఐ. విజయ్కుమార్

**సత్తెనపల్లి, జనవరి 28 ప్రభాతవార్త :** సత్తెనపల్లి



సర్కిల్ పరిధిలో గీతా కులాలకు మూడు మద్యం షాపులను కేటాయిస్తున్నట్లు ఎక్సైజ్ సి.ఐ. విజయ్ కుమార్ మంగళవారం తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 335 షాపులను వారికి కేటాయించార న్నారు. గౌడ ఉప కులానికి సత్తెనపల్లి మున్సిపాల్టి, ముప్పాళ్ళ, రాజుపాలెం మండలాల్లో ఒక్కొక్కటి చొప్పున కేటాయించారన్నారు. ఫిబ్రవరి 5న గౌడ ఉప కులానికి చెందినవారి నుండి దరఖాస్తులు స్వీకరిస్తామన్నారు. దరఖాస్తుదారులు తహశీల్దార్ వద్ద కుల ధృవీకరణపత్రాలు తెచ్చుకోవాలన్నారు. సత్తెనపల్లిలో మద్యం షాపుకు రూ.21,66, 667లు, రెండవ ఏడాది రూ.35,75000లు, రాజుపాలెం, ముప్పాళ్ళ మండలాల్లో మొదటి ఏడాది రూ.18,33,334లు, రెండవ ఏడాది రూ.30, 25000 వేలు చెల్లించాల్సి ఉంటుందన్నారు.

## లింగనిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరం

**సత్తెనపల్లి, జనవరి 28 ప్రభాతవార్త :** లింగనిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరమని న్యాయవాది దివ్వెల శ్రీనివాసరావు అన్నారు. ప్రభుత్వ వైద్యశాలలో లింగనిర్ధారణ పరీక్షలపై మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో సదస్సును నిర్వహించారు. ఆడ శిశువుల పట్ల వివక్షత చూపడం నేరమన్నారు. స్కానింగ్ సెంటర్లు ముందుగానే ఇటువంటివి ప్రకటిస్తే వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కేసుల్లో ఐదేళ్ళ పాటు జైలుశిక్ష, రూ.లక్ష జరిమానా విధిస్తారన్నారు. కార్యక్రమంలో పారా లీగల్ వాలంటీర్ షేక్.సుభాని పాల్గొన్నారు.



## ఎన్జీవో క్యాలెండర్ ఆవిష్కరణ

**సత్తెనపల్లి, జనవరి 28 ప్రభాతవార్త :** ఏపి ఎన్జీవో క్యాలెండర్ను సత్తెనపల్లి ఆర్డీవో మంగళవారం ఆవిష్కరించారు. ఎన్జీవో సెక్రటరీ అంబేద కర్, ట్రెజరర్ కోటేశ్వరరావు, వైస్ ప్రెసిడెంట్ చందు, అసోసియేట్ ప్రెసిడెంట్ కుమార్, రవిచంద్రకుమార్, జాయింట్ సెక్రటరీ శ్రీనివాసరావు, ఏపి హంస అధ్యక్షులు ఇబ్రహీం, బాషా, మహేష్ పాల్గొన్నారు. ఉమెన్ వైస్ ప్రెసిడెంట్ కుసుమ పాల్గొన్నారు. ఉద్యోగుల సంక్షేమం కోసం ఏపి నాన్ గజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ కృషి చేస్తుందన్నారు.



## ముప్పాళ్ళ గ్రామంలో జనసేన దిమ్మె తొలగింపుపై నిరసన

**సత్తెనపల్లి, జనవరి 28 ప్రభాతవార్త :** ముప్పాళ్ళ గ్రామంలో జనసేన పార్టీ దిమ్మెను తొలగించడంపై నియోజకవర్గ పార్టీ సమన్వయకర్త బొర్రా వెంకట అప్పారావు మంగళవారం నిరసన తెలియజేశారు. జెండా దిమ్మెను ఎటువంటి సమాచారం ఇవ్వకుండా కూల్చడం అమానుషమన్నారు. దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ కార్యక్రమాలకు అడ్డం వస్తే తమ దృష్టికి తీసుకువచ్చినట్లయితే ఖచ్చితంగా వేరొక చోటకు తరలించేవారమన్నారు. జనసైనికుల మనోభావాలను దెబ్బతీయవద్దని బొర్రా వెంకట అప్పారావు పేర్కొన్నారు.



## మహాశివరాత్రి ఉత్సవ ఏర్పాట్లలో అధికారులు సమన్వయంతో పనిచేయండి: ఎమ్మెల్యే జూలకంటి

**రెంటచింతల, జనవరి 28 ప్రభాతవార్త:** ప్రాచీన శైవక్షేత్రం సత్రశాలలో నిర్వహించే మహాశివరాత్రి మహోత్సవానికి తరలివచ్చే భక్తజనానికి ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అధికార యంత్రాంగం సమన్వయంతో ఏర్పాట్లను చేపట్టాలని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదేశించారు. మంగళవారం సత్రశాలలో శివరాత్రి ఏర్పాట్లపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే వివిధ శాఖల అధికారులతో కూలంకషంగా చర్చించి సమర్థవంతంగా నిర్వహించేందుకు సిబ్బంది కృషి చేయాలన్నారు. వైదిక సిబ్బంది, ఆలయ ధర్మకర్త మండలి పరస్పర సమన్వయంతో ఉత్సవ కార్యక్రమాలు సంప్రదాయబద్ధంగా జరిపించాలన్నారు. శాఖల వారీగా సమీక్షించి అవసరమైన ప్రతిపాదనలను ఆలయ ఈఓకు నివేదిస్తే ఏర్పాట్లపై దృష్టి సారిస్తామన్నారు. మహాశివరాత్రి ఉత్సవాలకు క్షేత్రానికి వేలాదిగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున దేవస్థానం, పోలీసు శాఖతో మిగతా శాఖల అధికారులు సమన్వయంతో వ్యవహరించి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రత్యేకించి భక్తులకు సంతృప్తికరమైన దర్శనం కలిగేలా చూడాలని శీఘ్రదర్శనానికి తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. అదేవిధంగా క్షేత్ర పరిధిలో బందోబస్తు, వైద్యసదుపాయం, పారిశుద్ధ్యం, మరుగుదొడ్లు, పార్కింగ్ తదితర ఏర్పాట్లలో ఎలాంటి లోపాలు తలెత్తకుండా



చూడాలన్నారు. అంతకుముందు ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు అర్చకులు పూర్ణకుంభంతో స్వాగం పలికి వేద వచనాలతో ఆలయంలోకి శాస్త్రోక్తంగా తోడ్కొని వెల్లారు. సమావేశంలో ఆర్డీవో మురళీకృష్ణ, ఎంపీడీఓ సరోజినీదేవి, ఆర్ఐ పల్లా రామకృష్ణ, తెదేపా మండల అధ్యక్షుడు చపారపు అబ్బిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వేలాదిమంది పేద ప్రజలకు సేవా కార్యక్రమాలను అందించిన సంస్థ ఒయాసిస్ : అధ్యక్షురాలు డాక్టర్ కందిమళ్ల జయమ్మ

**చిలకలూరిపేట, జనవరి28, ప్రభాతవార్త:** చిలకలూరిపేట పట్టణంలో 2006వ సంవత్సరంలో 11మంది మహిళలచే ప్రారంభించబడిన స్వచ్ఛంద సేవాసంస్థ ఒయాసిస్ నేడు160మంది సభ్యులతో 18వ వార్షికోత్సవాన్ని బుధవారం జరుపుకుంటుందని సంస్థ అధ్యక్షురాలు, నియోజకవర్గ మాజీ శాసనసభ్యురాలు, ప్రముఖ వైద్యురాలు కందిమళ్ల జయమ్మ తెలిపారు. బుధవారం తన నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత 18 సంవత్సరాల కాలంలో వేలాదిమంది మహిళలకు, విద్యార్థులకు, వరద బాధితులకు, కరోనా సమయంలో బాధితులకు షుమారు రూ7కోట్ల రూపాయిలతో సహాయసహకారాలు అందించినట్లు ఆమె తెలిపారు. పాఠశాలలలో విద్యార్థులకు కావలసిన వసతులను ఒయాసిస్ అందిస్తూ వస్తుంది. ప్రాణాంతక వ్యాధి అయిన క్యాన్సర్ను గుర్తించేందుకు ప్రతి సంవత్సరం మూడుసార్లు క్యాన్సర్ నిర్ధారణ శిబిరాలను ఏర్పాటుచేసి, దానిలో మహిళలకు అన్నిరకాల పరీక్షలు నిర్వహించడమే కాకుండా వారికి తగిన సూచనలు, ప్రారంభదశలో ఉన్నవారికి విషయం తెలియచేసి మందులను ఉచితంగా అంద చేయడం జరిగిందని ఆమె తెలిపారు. అదేవిధంగా కరోనా సమయంలో పట్టణంలో, ఉమ్మడి గుంటూరు, ప్రకాశం జిల్లాలలో కరోనా బాధితులకు కావలసిన అన్ని వస్తువులను, నిత్యావసర సరుకులను అందచేయడం పాఠశాల విద్యార్థులకు కావలసిన సదుపాయాలతో పాటు, పుస్తకాలు, క్రీడా సామాగ్రి, పాఠశాలలో విద్యార్థులు కూర్చోవడానికి బెంచీలు, విద్యార్థినీలకు మరి ముఖ్యంగా కిశోర్ బాలికలకు శానిటరీ నాప్కిన్స్ను తొలిసారిగా ప్రభుత్వం అందించకముందే సంస్థ గుర్తించి పాఠశాలలలో చదువుతున్న విద్యార్థినిలకు అందివ్వడం జరిగింది. ఆ తదుపరి అదే పథకాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందని వివరించారు. మురికిపూడి గ్రామంలో మాజీమంత్రి, ప్రస్తుత శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సహకారంతో ప్రభుత్వం నుంచి 3 ఎకరాలు తీసుకొని దానిలో వృద్ధాశ్రమ నిర్మాణం చేపట్టామన్నారు. షుమారు 35లక్షలతో దాని చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మాణం చేస్తున్నామని వివరించారు. దానిలో కులమతాలకు అతీతంగా పేదలకు వృద్ధాశ్రమంలో వసతి కల్పించనున్నట్లు ఆమె వివరించారు. దాతల సహకారంతో ఆ స్థలంలో గదులు కూడా నిర్మించబోతున్నట్లు ఆమె తెలిపారు. అదే విధంగా సంస్థ ప్రారంభించిన మొదటి సంవత్సరంలోనే పట్టణంలో మహిళల ఆర్థికాభివృద్ధి కోసం ఉచిత కుట్టుమిషన్ కేంద్రం ఏర్పాటుచేసి దానిలో మహిళలకు ఉచితంగా శిక్షణ ఇప్పించడమే కాకుండా, శిక్షణ పూర్తయిన తరువాత వారికి కుట్టుమిషన్లు అందచేసి వారి ఆర్థికాభివృద్ధికి తోడ్పాటు అందించడం జరిగిందన్నారు. అదేవిధంగా ఇప్పటివరకు షుమారు 1000 ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటుచేసి దానిలో వివిధ స్పెషలిస్ట్ వైద్యులను పిలిపించి శిబిరంలో పాల్గొన్న పేద ప్రజలకు ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులు అందచేయడం జరిగిందన్నారు. అదేవిధంగా 600 కుట్టుమిషన్లు, 400 ట్రైసైకిళ్లు అందచేయడం జరిగిందన్నారు. మొక్కలు నాటే కార్యక్రమాన్ని కూడా అన్ని పాఠశాలలతోపాటు పార్కులు, నివాసాల వద్దకూడా చేపట్టినట్లు ఆమె వివరించారు. యువత దేశానికి ఎంతో అవసరమని, వారు నేడు అనేకరకాల చెడు అలవాట్లకు బానిసలై తమ జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని, వారికి ప్రత్యేకంగా అవగాహన శిబిరాలను ప్రత్యేక నిపుణులచే ఇప్పిస్తున్నామని ఆమె వివరించారు. రాజధాని నిర్మాణానికి సంస్థ తరుపున లక్షరూపాయిలు, వ్యక్తిగతంగా మరో లక్షరూపాయిలు ముఖ్యమంత్రి చంద్రబాబుకు అందచేయడం జరిగిందన్నారు.



అదేవిధంగా ఇటీవల కృష్ణానది వరదబాధితులకు రూ5లక్షలు చెక్కును మంత్రి నారా లోకేష్కు ఎమ్మెల్యే ప్రత్తిపాటి ద్వారా అందచేయడం జరిగిందని ఆమె వివరించారు. డాక్టర్ జయమ్మ చిలకలూరిపేట రోటరిక్లబ్ తొలి మహిళా అధ్యక్షురాలిగా పనిచేయడమే కాకుండా ఉత్తమ అధ్యక్షురాలిగా అవార్డులు పొందారు. అదేవిధంగా జాతీయ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ నుంచి ఇటీవల ఢిల్లీలో జాతీయ అధ్యక్షుడి చేతులమీదుగా ఉత్తమ సేవా అవార్డును డాక్టర్ జయమ్మ అందుకున్నారు. గతంలో రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఉగాది పురస్కారాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు చేతులమీదుగా డాక్టర్ జయమ్మ అందుకున్నారు. ఇవిగాక మరెన్నో అవార్డులు ఆమె అందుకున్నారు. కాగా బుధవారం జరగనున్న 18వ వార్షికోత్సవ కార్యక్రమంలోముఖ్య అతిధులుగా నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు, టిడిపి పార్లమెంట్ నాయకుడు లావు శ్రీకృష్ణదేవరాయలు, మాజీమంత్రి, స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు, జనసేన నియోజకవర్గ సమన్వయకర్త తోట రాజారమేష్లు పాల్గొంటున్నారని ఆమె తెలిపారు. విలేకరుల సమావేశంలో సంస్థ ప్రధాన కార్యదర్శి కరణం విజయలక్ష్మీ, మెడికల్ కో ఆర్డినేటర్ డాక్టర్ ప్రపుల్లాదేవి, సంస్థ అడ్వైజరీ కమిటి సభ్యులు కందిమళ్ల నారాయణమూర్తి పాల్గొని ప్రసంగించారు.

## వల్లపుచెరువులో చెత్తాచెదారం, వ్యర్థాలు వేయకుండా చర్యలు తీసుకోవాలి

**నరసరావుపేట టౌన్, జనవరి 28 ప్రభాతవార్త :** వల్లపుచెరువులో చెత్తాచెదారం, వ్యర్థాలు వేయకుండా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ జశ్వంత్రావుకు మంగళవారం పట్టణ వినియోగదారుల సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు కుంచాల స్వామి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వినతిపత్రం అందించిన అనంతరం స్వామి మాట్లాడుతూ పట్టణంలో సేకరించిన వ్యర్థాలను చెరువులో వేయడం సరికాదన్నారు. వల్లపుచెరువు ఒడ్డున వ్యర్థాలను వేయడం వలన కుక్కలు,



పందులతో ఆ ప్రాంతం దుర్గంధం వెదజల్లుతుందన్నారు. చెరువులోని నీరు సైతం కలుషితం అవుతుందన్నారు. అదే విధంగా చెరువు వద్ద ఉన్న గంగా మహాలక్ష్మి దేవాలయం, కేదార్నాథ్ సోమేశ్వరస్వామివారి ఆలయం, షిర్డిసాయిబాబా దేవాలయాలకు ఇబ్బంది కలుగుతుందన్నారు. సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కమిషనర్కు కుంచాల స్వామి విజ్ఞప్తి చేశారు.

## ఆర్టీసీ డిపోలో రోడ్డు భద్రతా మాసోత్సవాలు

**రొంపిచర్ల, జనవరి 28 ప్రభాతవార్త :** నరసరావుపేట ఆర్టీసీ డిపోలో రోడ్డు భద్రతా మాసోత్సవాలు మంగళవారం జరిగాయి. జిల్లా ప్రజా రవాణా అధికారి ఎస్.వి.శ్రీనివాసరావు కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. జిల్లా రవాణా అధికారి బి.సంజీవ్కుమార్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎన్.శివనాగేశ్వరరావు, ఎంవిఐ వంశీకృష్ణ, అధికారులు నవ్య కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రమాదాలు జరిగే తీరును వివరించారు. వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేశారు. రోడ్డు ప్రమాదాలకు 90 శాతం నిర్లక్ష్యం కారణంగానే జరుగుతాయన్నారు. ప్రమాదాలు సంభవించిన సమయంలో సిపిఆర్ వంటి చికిత్సను ఏ విధంగా చేయాలో డెమో చేసి చూపారు. కార్యక్రమంలో ఎన్జీవో సంస్థ ప్రతినిధులు బంగారయ్య, గ్యారేజి ఇన్ఛార్జి లావణ్య, మెకానిక్లు, డ్రైవర్లు, వివిధ అసోసియేషన్ల నాయకులు పాల్గొన్నారు.



## చంద్రబాబుతోనే గ్రామాల అభివృద్ధి : గోళ్ల సురేష్యాదవ్

కారంపూడి, జనవరి 28 ప్రభాతవార్త: చంద్రబాబుతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని పల్నాడు జిల్లా అధికార ప్రతినిధి గోళ్ల సురేష్యాదవ్ అన్నారు. కారంపూడి మండలం ఇనుపరాజుపల్లె గ్రామంలో సీసీ రోడ్డు పనులను సురేష్యాదవ్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. చంద్రబాబు పాలనలో గ్రామాల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి



చేయాలంటే చంద్రబాబుతోనే సాధ్యమని సురేష్యాదవ్ అన్నారు. మాచర్ల నియోజకవర్గంలో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి సారథ్యంలో అభివృద్ధి పరుగులు పెడుతుందన్నారు. గత ప్రభుత్వ హయాంలో గ్రామాలు అభివృద్ధికి నోచుకోలేదని అన్నారు. ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి నియోజకవర్గంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి అభివృద్ధి వైపు తీసుకెళ్తున్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో గుర్రపుసాల శ్రీనివాసరావు, రాజనీల కొండలు, నాగరాజు, కోటేశ్వరరావు, చల్లా సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## పశుసంపద గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక: ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి

### - రెంటచింతలలో రాష్ట్రస్థాయి ఎడ్ల పోటీలు ప్రారంభించిన ఎమ్మెల్యే

**రెంటచింతల, జనవరి 28 ప్రభాతవార్త:** పశుసంపద గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక అని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి



అన్నారు. మంగళవారం రెంటచింతలలోని సెయింట్ జోసెఫ్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో వారం రోజులపాటు నిర్వహించనున్న రాష్ట్రస్థాయి ఎడ్ల పోటీలను ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించి మాట్లాడారు. రైతు జీవితం అనేక అంశాలపై ఆధారపడి ఉంటుందని, ప్రకృతి, చీడపీడ, మార్కెటింగ్ వంటి అంశాలు ప్రభావితం చేస్తాయన్నారు. రైతులకు వ్యవసాయంలో చేదుడుగా ఉంటున్న పశుసంపద దైవంతో సమానం అన్నారు. రైతులు లాభసాటి పంటలతోపాటు వ్యవసాయానికి మూలాధారమైన పశుసంపదను కాపాడుకోవాలని, రైతు సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పశు సంపద పరిరక్షణకు ప్రత్యేకంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. తిరునాళ్ల సంస్కృతికి పల్నాడు ప్రసిద్ధి అన్నారు. ఎడ్ల పోటీలు రైతులలో ఉత్సాహం నింపుతాయని, సుదీర్ఘకాలం తర్వాత గ్రామంలో తిరునాళ్లకు ఎడ్ల పోటీలు నిర్వహించడం హర్షదాయకమన్నారు. రైతు జీవితంపై చిన్నారులు చేసిన నృత్య ప్రదర్శనను తిలకించిన ఎమ్మెల్యే వారికి నగదు బహుమతి అందజేశారు. కార్యక్రమంలో విచారణ గురువులు పీటర్ పావయ్య, వైఎస్ మర్రెడ్డి, ఎలీషారాజు, కానుకమాత కోడెగిత్తల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## బండలాగుడు పోటీలలో సత్తెనపల్లి మండల ఎద్దు ప్రథమం

రెంటచింతల, జనవరి 28 ప్రభాతవార్త: కానుకమాత 175వ వార్షికోత్సవం సందర్భంగా స్థానిక సెయింట్ జోసెఫ్స్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో జాతీయ ఒంగోలు జాతి ఎద్దుల బండలాడుగు పోటీలు మంగళవారం ప్రారంభించారు. మొదటిగా పాలపళ్ళ విభాగంలో హోరాహోరీగా సాగిన పోటీల్లో బాపట్ల జిల్లా రేపల్లెకు చెందిన బోయిన నాగరాజుతోపాటు పల్నాడు జిల్లా సత్తెనపల్లి మండలం రామకృష్ణాపురానికి చెందిన నల్లబోతు ప్రవీణ్కుమార్ వృషభాలు 3600 అడుగులు లాగి ప్రథమ స్థానంలో విజేతగా నిలిచాయి. రెండోస్థానంలో 3359.3 అడుగులు లాగి పల్నాడు జిల్లా ముప్పాల మండలం మాదలకు



చెందిన జువ్వాది మేఘనాథ్ నాయుడు ఎడ్ల జత, తృతీయస్థానంలో 3300 అడుగులు లాగి గుంటూరు జిల్లా పెదకాకాని మండలం తక్కెళ్లపాడుకు చెందిన మోపర్తి నవీన్కుమార్, పల్నాడు జిల్లా ఈపూరు మండలం అంగలూరుకు చెందిన రేగళ్ల హరిబాబు ఎడ్ల జతలు విజేతలుగా నిలిచాయి. నాలుగో స్థానంలో ప్రకాశం జిల్లా రాచర్ల మండలం ఆకివీడుకు చెందిన విజయలక్ష్మి నాయుడు, అయిదో స్థానంలో నంధ్యాల జిల్లా గడివేములకు చెందిన పెరుమాళ్ల సంజయ్కుమార్ ఎడ్ల జతలు విజయం సాధించాయి. విజేతలకు బహుమతులను నిర్వాహకులు అందజేశారు. ఫిబ్రవరి 3వ తేదీ వరకు ఎడ్ల పోటీలు జరుగుతాయని కానుకమాత కోడెగిత్తల ప్రదర్శన కమిటీ నిర్వాహకులు తెలిపారు. ఉత్సాహంగా జరిగిన ఎడ్ల ఎపోటీలను తిలకించేందుకు పరిసర గ్రామాల ప్రజలు విశేషంగా తరలివచ్చారు.

## మండలంలో పింఛన్ల తనిఖీ

**నకరికల్లు, జనవరి 28 ప్రభాతవార్త :** నకరికల్లు మండలంలో పింఛన్ల తనిఖీని అధికారులు మంగళవారం చేపట్టారు. ప్రాజెక్ట్ డైరెక్టర్ బాలునాయక్, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, ఎంపిడిఓ జి.కాశయ్య, ఈఓపిఆర్డి శివప్రసాద్, ఏపిఎం సమాధానం వెరిఫికేషన్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో రూ.15 వేలు పింఛన్ను తీసుకుంటున్న లబ్దిదారుల ఇళ్ళకు వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకోవడం జరిగిందన్నారు. అదే విధంగా వారికి సంబంధించిన పూర్తి వివరాలను సేకరించామన్నారు. తురకపాలెం గ్రామంలో-1, రూపెనగుంట్లలో -2, దేచవరం-2, చల్లగుండ్ల-2, కండ్లకుంట-7, చేజర్ల-2, నర్సింగపాడు-3, త్రిపురాపురం-7, నకరికల్లు-7, గుండ్లపల్లి-21 మొత్తం 54 పింఛన్లను వెరిఫికేషన్ చేస్తున్నట్లు అధికారులు తెలియజేశారు.

## కృష్ణవేణి డిగ్రీ కళాశాల విద్యార్థులకు ఉద్యోగాలు

**నరసరావుపేట టౌన్, జనవరి 28 ప్రభాతవార్త :** కృష్ణవేణి డిగ్రీ కళాశాలకు చెందిన 72 మంది విద్యార్థులకు ఉద్యోగాలు లభించాయని కళాశాల ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు మంగళవారం తెలియజేశారు. ఎల్ఈసిఈ కంపెనీకి తమ విద్యార్థులు ఎంపిక కావడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.



మొత్తం క్యాంపస్ డ్రైవ్లో 124 మంది విద్యార్థులు పాల్గొనగా వారిలో టెక్నికల్, బృంద చర్చ, వ్రాత పరీక్షల ద్వారా 72 మందిని కంపెనీ ప్రతినిధులు ఎంపిక చేశారు. సాఫ్ట్స్కిల్స్ ట్రైనర్గా విద్యార్థులు విధులు నిర్వహించాల్సి ఉంటుంది. ఏడాదికి రూ.2.40 లక్షలు వేతనం ఉంటుందని తెలిపారు. సంస్థ ప్రతినిధులు ప్రశాంత్కుమార్, ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు, డైరెక్టర్ నాసరయ్య, అధ్యాపకులు బాల కోటేశ్వరరావులు ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను అభినందించారు.

## ఏబివిపి రాష్ట్ర కోశాధికారిగా సాంబశివరావు

**నరసరావుపేట, జనవరి 28 ప్రభాతవార్త :** అఖిలభారత విద్యార్థి పరిషత్ రాష్ట్ర కోశాధికారిగా పట్టణానికి చెందిన కోడూరు సాంబశివరావు నియమితులయ్యారు. ఈ మేరకు విశాఖపట్నంలో జరిగిన రాష్ట్ర మహాసభలలో ఏబివిపి అధ్యక్షులు ఎన్.శ్రీనివాస్ ఆయన నియామకాన్ని ప్రకటించారు. గత తొమ్మిది సంవత్సరాలుగా రాష్ట్ర కోశాధికారిగా ఆయన కొనసాగుతున్నారు. పదవ సారి సాంబశివరావు బాధ్యతలను స్వీకరించనున్నారు. విద్యార్థి దశ నుండి ఏబివిపి నాయకునిగా ఆయన కొనసాగుతున్నారు. గతంలోనూ పట్టణ, జిల్లా, రాష్ట్రస్థాయిలో వివిధ బాధ్యతలను సాంబశివరావు నిర్వహించారు.



## కోర్టు భవనాల ఆవరణలో ఉచిత హోమియో వైద్య శిబిరం

**నరసరావుపేట, జనవరి 28 ప్రభాతవార్త :** న్యాయస్థానాల భవనాల ఆవరణలో మంగళవారం ఉచిత హోమియో వైద్య శిబిరాన్ని నిర్వహించారు. మండల న్యాయ సేవాధికార సంస్థ, బార్ అసోసియేషన్, యూనికేర్ హోమియోపతి



సంయుక్తంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. శిబిరాన్ని 13వ అదనపు జిల్లా న్యాయ అధికారి ఎన్.సత్యశ్రీ ప్రారంభించారు. వక్తలు మాట్లాడుతూ శాశ్వితంగా సమస్యను పరిష్కరించుకోవడానికి హోమియోపతి మందులు ఎంతో ఉపయోగమన్నారు. తక్కువ ఖర్చుతో రోగాలను నయం చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. కార్యక్రమంలో న్యాయాధికారులు పూర్ణిమ, మధు స్వామి, సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## వాగ్దేవి డిగ్రీ కళాశాలలో క్యాంపస్ ఇంటర్వ్యూలు

**నరసరావుపేట టౌన్, జనవరి 28 ప్రభాతవార్త :** వాగ్దేవి డిగ్రీ కళాశాలలో మంగళవారం క్యాంపస్ ఇంటర్వ్యూలను నిర్వహించారు. జాబ్ ఫెయిర్ను మల్టీనేషనల్ సంస్థ ఐఈసిఈ నిర్వహించింది. డిగ్రీ ఫైనల్ఇయర్ చదువుతున్న 24 మందికి ఉద్యోగాలు లభించాయి. ఎంపికైన విద్యార్థులకు రూ.2.50 లక్షల నుండి రూ.3.20 లక్షల వరకు వార్షిక వేతనం ఉంటుందని సంస్థ ప్రతినిధులు తెలిపారు. ప్రిన్సిపాల్ కె.రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ప్రత్యేక ట్రైనింగ్ ఉద్యోగాల సాధన కొరకు కళాశాలలో ఇస్తున్నట్లు తెలిపారు. డిగ్రీ ఫైనల్ఇయర్ చదువుతున్న వారిలో 90 శాతం వరకు ఉద్యోగాలు



సాధించారని, నూటికి నూరుశాతం విద్యార్థులకు ఉద్యోగాలు కల్పించడమే తమ లక్ష్యమని ప్రిన్సిపాల్ కె.రాజేంద్రప్రసాద్ తెలిపారు. ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను కళాశాల సెక్రటరీ రాయల శ్రీనివాసరావు, డైరెక్టర్లు కె.రామకోటేశ్వరరావు, ఒగూరి నాగేశ్వరరావు, ఎం.కోటేశ్వరరావు, పాశం కృష్ణారావు, ఇస్కెపల్లి కృష్ణకిషోర్, ఎస్.సురేష్బాబులు అభినందించారు.

# గంజాయి కేసులో 5గురు నిందితుల అరెస్టు

## -8.7 కిలోల గంజాయి,5 సెల్‌ఫోన్‌ల స్వాధీనం



**విజయవాడ క్రైం,జనవరి 28,ప్రభాతవార్త:** ఎన్టీఆర్ జిల్లా సిపి రాజశేఖరబాబు ఆదేశాల మేరకు సిటీ టాస్క్‌ఫోర్స్,లా అండ్ ఆర్డర్ బృందాలు పక్కా సమాచారం మేరకు సత్యన్నారాయణపురం పోలీస్‌స్టేషన్ పరిధి లోని ఖుద్దూస్ నగర్ ప్రాంతంలో అనుమానాస్పదంగా తిరుగుతున్న ఖుద్దూస్‌నగర్ ప్రాంతానికి చెందిన యలగందుల సల్మాన్ రాజు,పూర్ణానందంపేటకు చెందిన పాటిబండ్ల క్రాంతి చైతన్య,కేదారేశ్వరపేట ఏరియాకు చెఒందిన జయరాజు విష్ణువర్ధన్,పెజ్జోనిపేటకు చెందిన పుట్ట రేవంత్‌కుమార్,బుడిపోగు మహేష్‌లను అదుపులోకి తీసుకున్నారు. వారి నుండి 45 వేల రూపాయల విలువైన 8.7 కిలోల గంజాయిని,5 సెలఫోన్‌లను స్వాధీనం చేసుకుని వారిని అరెస్ట్ చేశారు. వీరందరూ వేర్వేరు మార్గాల ద్వారా గంజాయికి అలవాటు పడి సులభంగా డబ్బులు సంపాదించడానికి గంజాయిని అక్రమంగా కొనుగోలు చేసి వాటిని విజయవాడ లోని పలు ప్రాంతాలల్లో యువకులకు అమ్మి వచ్చిన డబ్బులతో జల్సాలు చేస్తున్నారని పోలీసులు తెలిపారు. ప్రజలందరూ మీ పరిసర ప్రాంతాల్లో ఏమైనా గంజాయి సాగు,మత్తు పదార్ధాల రవాణా,విక్రయించడం,సేవించడం వంటి వాటిని సంబంధించిన సమాచారాన్ని 9121162475కు అందించాలని,సమాచారం గోప్యంగా ఉంచబడుతుందని పేర్కొన్నారు.

# విధి నిర్వహణలో ఆలసత్వం వహిస్తే చర్యలుతప్పవు

**నందిగామ జనవరి 28 ప్రభాతవార్త :** విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే చర్యలుతప్పవని ఎన్టీఆర్ జిల్లా ప్రత్యేక అదికారిని డి. శ్రీలక్ష్మి పేర్కొన్నారు. నందిగామ మండలం మాగల్లు గ్రామంలో ప్రధానమంత్రి సూర్యఘర్ యోజన యొక్క ఉపయోగంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం మాగల్లుఒని అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసి విద్యార్థుల హాజరు శాతం విద్యా బోదన మధ్యాహ్నా భోజన పథకం వాళ్ళ అంశాలపై



రికార్డులను తనిఖీలను నిర్వహించారు. గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాల 9,10 తరగతి విద్యార్థులకు ఏబటి బచావో బేటి పడావో కార్యక్రమంతో పాటు బాల్యవివాహాలపై అవగాహన కల్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పి శ్రీనివాసరావు సిడిపిఓ భాగ్య రేణుక , అసిస్టెంట్ సిడిపిఓ కృష్ణకుమారి సూపర్వైజర్ షేక్ తారాబి, గ్రామ సచివాలయం సిబ్బంది ఆశా వర్కర్లు అంగనవాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

# న్యాయవాది బిక్షమయ్యపై అక్రమ కేసును వెంటనే ఎత్తివేయాలి

**నందిగామ జనవరి 28 ప్రభాతవార్త :** బార్ అసోసియేషన్ అధ్యక్షులు బిక్షమయ్యపై అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని నందిగామ బార్ అసోసియేషన్ అధ్యక్షులు నంద్రు బాబు విద్యాసాగర్ ఆధ్వర్యంలో నందిగామ న్యాయవాదుల విదులను మంగళవారం బహిష్కరించారు. బెజవాడ బార్ అసోసియేషన్ పిలుపు మేరకు జగ్గయ్యపేట బార్ అసోసియేషన్ సభ్యులు బెజవాడ బిక్షమయ్య న్యాయవాదిపై వత్సవాయి పోలీసు వారు,



అక్రమ కేసును నమోదు చేయడం జరిగినది. వత్సవాయి పోలీసు వారు , న్యాయవాదులతో సంప్రదింపులు జరపలేదని ఈరోజు నందిగామ బార్ అసోసియేషన్ అధ్యక్షులు నంద్రు బాబు విద్యాసాగర్ ఆధ్వర్యంలో విధులు బహిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమం లో సీనియర్ జూనియర్ న్యాయవాదులు కొమ్మినేని మౌళేశ్వరరావు, మొగిలిచర్ల లక్ష్మీకాంత్ తుల్లూరి విశేశ్వరరావు, రామచంద్ర రెడ్డి కాస్తాల నూతన్ బెజరవాడ గోపి సురేష్ అప్పాజీ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# సిఎం చంద్రబాబు దావోస్ పర్యటన విజయవంతం

## మాజీమంత్రి, ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు నెట్టెం రఘురామ్

**జగ్గయ్యపేట, జనవరి 28, ప్రభాతవార్త :** వైఎస్ఆర్ కాంగ్రెస్ అస్తవ్యస్థ పరిపాలనతో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దారుణంగా మారిన తరుణంలో అధికార పగ్గాలు చేపట్టిన నారా చంద్రబాబు




నాయుడు రాష్ట్రాన్ని ఆర్థికంగా సుసంపన్నం చేసేందుకు చేపట్టిన దావోస్ పర్యటన విజయవంతమైందని మాజీమంత్రి, ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు నెట్టెం రఘురామ్ అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని తన నివాసంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో రఘురామ్ మాట్లాడుతూ దావోస్ నుండి చంద్రబాబు విజేయుడై తిరిగి వచ్చారన్నారు. జగన్మోహనరెడ్డి లండన్ వెళ్లారని, విజయసాయిరెడ్డి ఫ్రాన్స్ వెళ్ళేందుకు అనుమతులు అడుగుతున్నారని వీరిద్దరూ బిచాణా ఎత్తేసే పరిస్థితి కన్పిస్తుందని, ప్రజలకు ఖుషీ మాయలేని పరిస్థితిలో పారిపోతున్నారేమో అనే వాతావరణం కన్పిస్తుందని ఎద్దేవాచేశారు. వినాశకాలం రావటంతో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ దుకాణం మూతపడనున్నదన్నారు. గడచిన ఐదేండ్లలో విధ్వంసకర పరిపాలనలో రాష్ట్రం నుండి ఎన్నో పరిశ్రమలను తరిమివేశారని, దివాళా స్థాయికి చేరుకున్న రాష్ట్రాన్ని మళ్ళీ ఏడు నెలల్లోనే పట్టాలపైకి ఎక్కించేందుకు చంద్రబాబు, మరోపక్క లోకేష్ ఇరువురు చేస్తున్న కృషిని రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారన్నారు. జాతీయ, అంతర్జాతీయ పత్రికలన్నీ ఈ విషయాన్ని తేటతెల్లం చేశాయన్నారు. 1995లో చంద్రబాబు తొలిసారి ముఖ్యమంత్రి అయినప్పుడు సమైఖ్య రాష్ట్రానికి ఐటిని పరిచయం చేశారన్నారు. అప్పటికి బెంగుళూర్ సిటీ తప్ప ఎక్కడా ఐటి రంగం గురించి తెలియని పరిస్థితులుండేవని, హైదరాబాద్‌ను ఐటి హబ్‌గా తీర్చిదిద్ది ఒక సైబరాబాద్ నగరాన్నే నిర్మించటాన్ని అందరం చూశామన్నారు. తిరిగి 25 ఏండ్ల తర్వాత అమరావతిని సాంకేతికంగా కొంత పుంతలు తొక్కిస్తూ ప్రపంచంలో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ఆధారంగా నిర్మాణాలు రూపుదిద్దుకుంటున్నాయన్నారు. ఇప్పటికే 6 లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడులు ఆరేడు నెలల్లోనే రాష్ట్రానికి వచ్చిన విషయం గుర్తుంచుకోవాలన్నారు. సంవత్సరానికి 5 లక్షల ఉద్యోగాల కల్పనకు వాగ్దానం చేసినా గడచిన ఆరు నెలల్లోనే 40 వేల ఉద్యోగాలు వచ్చాయన్నారు. కాగా సమావేశంలో టిడిపి నేతలు కన్నెబోయిన రామలక్ష్మి, కొలారు సత్యనారాయణప్రసాద్, గింజుపల్లి రమేష్, తాళ్ళూరు వెంకటేశ్వర్లు, అన్వర్, కనపరు కిషోర్, ఐనవరపు రాజు తదితరులు పాల్గొన్నారు.

# అతి త్వరలో మౌళిక సదుపాయాలతో లబ్దిదారులకు ఇళ్లు

## ఎన్‌టిఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను

**జగ్గయ్యపేట, జనవరి 28, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్‌లో అతి త్వరలో టిడ్కో ఇండ్ల నిర్మాణాలు పూర్తిచేసి లబ్దిదారులకు



అందిస్తామని ఏపి టిడ్కో చైర్మన్, జనసేన పార్టీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ వేములపాటి అజయ్‌కుమార్ అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేటకు సోమవారం విచ్చేసిన అజయ్‌కుమార్‌కు జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను ఘన స్వాగతం పలికారు. బలుసుపాడు రోడ్‌లోని టిడ్కో గృహ సముదాయాన్ని అజయ్‌కుమార్‌కు ఉదయభాను చూపారు. కార్యక్రమంలో ఏపిఐఐసి డైరెక్టర్ మండలి రాజేష్, ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు బొలియశెట్టి శ్రీకాంత్, జనసేన యువనేత సామినేని వెంకటకృష్ణప్రసాద్, మార్కెట్ యార్డు చైర్మన్ మానేపల్లి నాగబ్రహ్మం, మున్సిపల్ వైస్‌ఛైర్మన్ తుమ్మల ప్రభాకర్ తదితర జనసేన నేతలు ఈకార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ పేద ప్రజల చిరకాల వాంఛ అయిన టిడ్కో ఇండ్ల పనులను 2017లో నాటి టిడిపి ప్రభుత్వం ప్రారంభించిందన్నారు. తర్వాత తాను ఎంఎల్ఏగా ఉండగా నిధుల కోసం ప్రయత్నించినా తగిన సహకారం లభించలేదన్నారు. తాను చేసిన కృషితో రూ.13 కోట్ల నిధులతో ఎలక్ట్రికల్ సబ్‌స్టేషన్ ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. గౌరవ సిఎం చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌ల సహకారంతో అతి త్వరలో మౌళిక సదుపాయాలు కల్పించి లబ్దిదారులకు అందించాలని కోరారు. అజయ్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా టిడ్కో ఇండ్లకు త్వరలో రూ.145 కోట్ల బ్యాంక్ రుణం వడ్డీ మాఫీ చేయాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించటం హర్షనీయమన్నారు. లబ్దిదారులకు అవసరమైన అన్ని వసతులు కల్పిస్తామని, రేషన్ దుకాణాలు కూడా అందుబాటులో ఉంచుతామని హామీ ఇచ్చారు. అనంతరం పార్టీ కార్యాలయంలో పార్టీ కార్యకర్తల పరిచయ కార్యక్రమాన్ని ఉదయభాను, యువనేత వెంకటకృష్ణప్రసాద్ నిర్వహించారు.

# గోవిందపూర్ లో పర్యావరణ రక్షణ చర్యలు

**విజయవాడ, జనవరి 28, ప్రభాతవార్త :** గోవిందపూర్‌లో పర్యావరణ హితం కోసం వర్షపు నీటి సేకరణ వ్యవస్థలు, నీటి శుద్ధి, రీసైక్లింగ్ ప్రక్రియలు, సౌరశక్తి ఆధారిత శక్తి పరిష్కారాల వినియోగం చేపట్టినట్లు హాట్సన్ అగ్రో ప్రొడక్ట్ లి చైర్మన్ పద్మశ్రీ ఆరోకె చంద్రమోహన్ తెలిపారు. దీనికోసం చిన్నారులకు కిడ్స్ ఇన్నోవేటర్ ఎడ్యుకేషన్ ప్రోగ్రాం ను జనవరి 27న నిర్వహించామన్నారు. తమ అరుణ్ ఎన్‌క్రీమ్ కు సంబంధించిన గోవిందపూర్ ప్లాంట్లో పర్యావరణ హితమైన కార్యకలాపాలు నిర్వహిస్తూ అత్యుత్తమ సాంకేతికతతో నాణ్యమైన ఉత్పత్తులందిస్తున్నామన్నారు.

# ప్రతి సమస్యను పరిష్కరించేందుకు సర్కిల్ పరిధిలో కో-ఆర్డినేషన్ మీటింగ్ : కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాలు

**విజయవాడ కార్పొరేషన్,జనవరి 28,ప్రభాతవార్త:** సమస్య చిన్నదైనా,పెద్దదైన ప్రతి సమస్యను పరిష్కరించాలని,సర్కిల్ పరిధిలో గల వార్డ్ సచివాలయం సిబ్బంది సమన్వయంతో పని చేసేందుకు కో-ఆర్డినేషన్ మీటింగ్‌ను నిర్వహించాలన్న మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు సర్కిల్-2 పరిధిలో గల వార్డ్24 నందు 91,92 వార్డు సచివాలయం,ఐజిఎంసి కాంప్లెక్స్‌లో వార్డు సచివాలయ సిబ్బందితో జోనల్ కమీషనర్ కో-ఆర్డినేషన్ మీటింగ్‌ను నిర్వహించారు. ఈ



మీటింగ్‌లో వార్డ్-24 నంఆదు వార్డు సచివాలయ సిబ్బందికి ఫీల్డ్ లెవెల్‌లో గల సమస్యలు తెలుసుకొని వాటికి తగిన పరిష్కారం కోసం చర్చించారు. సెక్రటరీలందరూ ఒకరితో ఒకరు సమన్వయం చేసుకొని ప్రతి సమస్యను పరిష్కరించాలని అధికారులు అన్నారు. ఈ మీటింగ్‌లో జోనల్ కమీషనర్-2 ప్రభుదాసు,వార్డు స్పెషల్ ఆఫీసర్ ఎం.రాజా,డివైఇఇ ఈశ్వర్‌రెడ్డి తదితర అధికారులతో పాటు 24వ వార్డు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# సింగిల్ యూస్ట్ ప్లాస్టిక్ క్యారీ బ్యాగ్ నిషేధంపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించండి

**విజయవాడ కార్పొరేషన్,జనవరి 28,ప్రభాతవార్త:** సింగిల్ యూజ్ ప్లాస్టిక్ క్యారీ బ్యాగ్ వాడకం నిషేధంపై ప్రత్యేక డ్రైవ్‌ను నిర్వహించాలని మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు,మంగళవారం ఉదయం ప్రధాన కార్యాలయం లోని నూతన



భవనంలో,మీటింగ్ హాల్లో ప్రజా ఆరోగ్య శాఖ ఇంఛార్జి చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ సిబ్బందితో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగిల్ యూజ్‌డ్ క్యారీ బ్యాగులను నిషేధించాలని, 120 మైక్రోన్ల లోపు ఉన్న క్యారీ బ్యాగులు ఎక్కడున్నా,ఎవరు వినియోగించినా, ఏ షాపులో అమ్ముడవుతున్నా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. నగరంలో వ్యర్థ నిర్వహణలో ఎటువంటి అలసత్వం వహించరాదని, నగరాన్ని పారిశుధ్య నిర్వహణలో మెరుగుపర్చేలా చర్యలు తీసుకోవాలని అధికారులు అప్రమత్తంగా ఉంటూ సిబ్బందిని పర్యవేక్షిస్తూ ఎప్పటికప్పుడు వ్యర్థాలను తొలగించాలని నగరాన్ని సుందరంగా ఉంచేందుకు చెత్త సేకరణ ప్రతి రోజు జరగాలని, అందుకు కావాల్సిన వాహనాలు ఉపయోగపడేటట్లు చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో సూపరింటెండెంట్ ఇంజనీర్ (ప్రాజెక్ట్స్)పి.సత్యకుమారి,అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ రామకోటేశ్వరరావు,వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ వి.సోమశేఖరరరెడ్డి,బయాలజిస్ట్ సూర్యకుమార్,శానిటరీ సూపర్‌వైజర్లు,ఇనస్పెక్టర్లు పాల్గొన్నారు.

# ఘనంగా అతావుల్లా బాబా దర్బార్‌లో ధార్మిక వేడుకలు

**ఎ కొండూరు, జనవరి 28, ప్రభాతవార్త :** ఎ కొండూరు మండలం చీమలపాడు ఎఎంటికె దర్బార్ బాబె ఎ బాగ్దాద్‌లో అలుపెరుగని అన్నదాత నకీబుల్ ఔలియా హజరత్ ముహమ్మద్ అతావుల్లా షరీఫ్ షాతాజ్ ఖాదరీ బొగ్దాది బాబా (ర.అ) వారి దివ్య ఆశీస్సులతో హుజూర్ హజరత్ సయ్యద్ ముమమ్మద్ బాబా తాజుద్దీన్ తాజుల్ ఔలియా నాగపూర్ షరీఫ్ వారి సర్కార్ బర్త్‌డే సెలబ్రేషన్స్ షబేమేరాజ్ అండ్ ఛబ్బీస్ ధార్మిక కార్యక్రమాలకు అత్యంత భక్తిశ్రద్ధలతో అతావుల్లాబాబా ఆధ్యాత్మిక వారసుడు పీఠాధిపతి పీర్‌జాదా, ముహమ్మద్ ఖాజా మొహియుద్దీన్ షాతాజ్ ఖాదరీ బాబా వారు సోమవారం రాత్రి మీడియాకు తెలిపారు. కార్యక్రమంలో కులమతాలకతీతంగా వేలాదిమంది బాబా వారి భక్తులకు మహా దివ్య అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. జాఫర్‌బాబా, బొగ్దాద్ , తాజ్ ఖాదరీ బాబా తదితరులు పాల్గొన్నారు. అతావుల్లా బాబా సమాధి వద్ద పవిత్రాత్మకు ప్రత్యేక దువా చేసి చాదర్ ఈతర్ పూలు సమర్పించారు. ఆశీస్సులు పొందారు.

# భక్తి ప్రవత్తులతో ఘనంగా షబేమేరాజ్

**ఎ కొండూరు, జనవరి 28, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలంలో



షబేమేరాజ్ పర్వదినాన్ని ముస్లీం సోదరులు అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా చీమలపాడు మదీనా మస్జిద్‌లో సోమవారం రా త్రి జరిగిన షబేమేరాజ్ రాత్రి మదీనా మస్జిద్‌లో ముఫ్తి హజరత్ అల్‌హజ్ ముహమ్మద్ అస్లం రజాసాహెబ్ ఖాద్రీ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ జగత్ ప్రవక్త హజరత్ ముహమ్మద్ ముస్తఫా సల్లాల్లాహు అలైహివసల్లం వారి సప్తాకాశాల గగనయాత్ర చేసిన సందర్భాన్ని అల్లా దైవ దువాల ద్వారా స్వర్గ నరకాల యాత్ర చేసిన షబేమేరాజ్ గొప్పరాత్రి విశేషాలను ముఫ్తిసాహెబ్ భక్తులకు వివరించారు. ప్రతి ఒక్క ముస్లీం జగత్‌ప్రవక్త చూపిన భాటలో పయనిస్తూ ప్రతిరోజు 5పూటల నమాజ్ (ప్రార్ధన) చేయాలని, ధనవంతులైన ముస్లీంలు పేదలను ఆదుకోవాలని అలాగే ప్రతి ఒక్కరు ధార్మిక చింతన కలిగి ఉండాలని శాంతి సహనం పరమత సహనం కలిగి ఉండాలని సోదరభావం స్నేహసౌభ్రాతృత్వాన్ని అలవర్చుకుని తోటివారిని ప్రేమించాలని ఇరుగుపొరుగు వారి కష్ట సుఖాల్లో పాలుపంచుకోవాలని జగత్ ప్రవక్త బోధించారని ఆచరణ పాటించినప్పుడే నిజమైన ముస్లీమని ముఫ్తిసాహెబ్ తెలిపారు. ఇంకా ఈ ధార్మిక కార్యక్రమంలో ఎండి హబీబ్, ఇమాం బషీర్ మౌజన్ ఇస్మాయిల్ ఎఎంటికె దర్బార్ పీఠాధిపతి ఖాజా మొహియుద్దీన్ జాఫర్ షరీఫ్, ఫైరోజ్, యాసిన్, కరీంబాబు, అక్బర్, షౌకత్, షాజు, అబ్దుల్ ఖాదర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# కెజిబివిలో సామాజిక తనిఖీ నిర్వహించిన స్టేట్ డిస్ట్రిక్ట్ రిసోర్స్ పర్సన్‌లు

**ఎ కొండూరు, జనవరి 28, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండల కేంద్రంలో కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయాన్ని స్టేట్ రిసోర్స్ పర్సన్ మణికుమార్ మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా 2024-25 విద్యా సంవత్సరానికి ప్రభుత్వ యాజమాన్యంలో పనిచేస్తున్న పాఠశాలల్లో నిధుల వినియోగం నిర్వాహణ పర్యవేక్షణ నిమిత్తం పరిశీలించారు. కెజిబివిలో సామాజిక తనిఖీ నిర్వహించి రికార్డులను స్టాక్ వివరాలను తరగతి గదులు డార్మిటరీలను పరిశీలించారు. ఈ కెజిబివి ప్రిన్సిపాల్ ఎస్‌కె మీరున్నీసా రిసోర్స్ పర్సన్‌లకు సహకరించారు. ఈ



నివేదికను ప్రభుత్వానికి సమర్పిస్తానని తెలిపారు. విద్యార్థినులతో ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

# ఎస్సీ ఉప వర్గీకరణ ఏక సభ్య కమిషన్ నివేదిక గడువు పెంపు

**గుంటూరు విద్య,జనవరి 28,ప్రభాతవార్త :** షెడ్యూల్ కులంలోని వివిధ ఉపకులాలను వర్గీకరణ జరిపే అంశాల్లో రంజన్‌మిశ్రా ఏకసభ్య కమీషన్ గడువును మరో 45రోజులు పాటు పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని,కమీషన్ త్వరితగతిన నివేదిక సమర్పిస్తుందనే అంశాల పట్ల ఎదురు చూసిన ఆయా ఎస్సీ వర్గాలకు ఈ గడువు పెంపు కొంత నిరాశ మిగిల్చిందని స్వరాంధ్ర ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఏసుబాబు మాదిగ పేర్కొన్నారు.వాస్తవానికి ఏకసభ్య కమిషన్ 60రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల్లో పర్యటించి నివేదికను సమర్పించే గడువు ఈనెల 26తో ముగిసింది.ఇంకా సమయం పెంచాల్సిన అంశాల్లో రాష్ట్ర ప్రభుత్వం గమనించి మరో 45రోజుల పాటు గడువును పొడిగించింది.దీనితో ఎస్సీ ఉపకులాల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తం అవుతుందని ఆయన పేర్కొన్నారు.ఇప్పటికే ప్రభుత్వ ఉద్యోగాలకు సంబంధించి నియామకాలు ఎస్సీ ఉపకులాల వర్గీకరణతోముడిపడి ఉందని ముఖ్యంగా మెగా డిఎస్సీ కొరకు వేలాదిమంది ఎస్సీ నిరుద్యోగ అభ్యర్థులు ఎదురుచూస్తున్నారని ఇలాంటి తరుణంలో ఏకసభ్య కమిషన్ తన పరిధిని మరింతగా పెంచుకొని సకాలంలో నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించే విధంగా తగిన చొరవ చూపాలని ఏసుబాబు మాదిగ కోరారు.45రోజుల గడువు పెంపుతో మార్చి 11వ తేది వరకు ఏకసభ్య కమిషన్ తన నివేదిక ఇవ్వడానికి వెసులుబాటు కలిగిందన్నారు.మరోమారు గడువు పెంపుదల జరగకుండా నిరుద్యోగ అభ్యర్థులను,ఎస్సీ ఉపకులాల్లోని ప్రజలను దృష్టిలో పెట్టుకొని ఏకసభ్య కమిషన్ త్వరితగతిన తన పనిని పూర్తిచేయాలని ఏసుబాబు మాదిగ కోరారు.

# ప్రముఖులకు 66వ గ్రంథ మహోత్సవ ఆహ్వానాలు

**విజయవాడ,జనవరి 28, ప్రభాతవార్త :** విజయనగరంలోని పుణ్యక్షేత్రం హజ్రత్ సయ్యద్ ఖాదర్ వలీ బాబా హాజరవులియా 66వ గ్రంథ మహోత్సవ ఆహ్వానపత్రికను విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ చిన్ని ఎమ్మెల్సీ డిప్యూటీ చైర్మన్



రాష్ట్రవక్ఫ్ బోర్డ్ చైర్మన్ మహమ్మద్ అబ్దుల్ అజీజ్ బిజెపి రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్యలకు ఆహ్వానపత్రాన్ని దర్గా పీఠాధిపతి ధర్మకర్త డాక్టర్ మొహమ్మద్ ఖలీల్ షరీఫ్ తాజ్ ఖాద్రి సబరి మంగళవారం అందచేసి ఆహ్వానించడం జరిగింది. స్పందించిన ఆహ్వానిత ప్రముఖులు విజయనగరం దర్గాని సందర్శించి బాబా ఆశీస్సులు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఎస్‌ఎం ఫైజాన్ రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి ఎస్‌ఎం సల్మాన్ దర్గా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటికి ప్రతి ఇంటిపై సౌరశక్తి

**విజయవాడ కార్పొరేషన్,జనవరి 28,ప్రభాతవార్త:** ఇంటి పైనే సౌరశక్తిని పెట్టుకోవడం ద్వారా ఎన్నో ప్రయోజనాలు ఉంటాయని శుభసంకల్పంతో కేంద్ర ప్రభుత్వం వారి ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలి యోజనను ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీషా ఆదేశాలమేరకు విజయవాడ నగరపాలక సంస్థ కమీషనర్ ధ్యానచంద్ర సూచనల మేరకు మంగళవారం ఉదయం సర్కిల్-1 పరిధిలో భవానీపురం శివాలయం సెంటర్ నుండి స్వాతి థియేటర్ వరకు, సర్కిల్-2 పరిధిలో బి ఆర్ టిఎస్ రోడేఢ్డ నుండి గవర్నమెంట్ ప్రెస్ వరకు ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీ ద్వారా ప్రజలకు సౌర్య



విద్యుత్ ద్వారా కలిగే ప్రయోజనాలు,విద్యుత్ ఆదా,కేంద్రప్రభుత్వం పథకం ద్వారా వస్తున్న సబ్సిడీ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. సూర్య ఘర్ ముఫ్త్ బిజిలి యోజన ద్వారా లబ్ధి పొందిన లబ్దిదారుల ఇంటికి వెళ్ళి వారిని ప్రసంశించారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్,ఆర్డీఓ కె.చైతన్య,కార్పొరేటర్లు శర్వాణి మూర్తి,గుడివాడ నరేంద్ర రాఘవ,జోనల్ కమీషనర్ రమ్య కీర్తన,అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ రామకోటేశ్వరరావు,సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# గుర్తు తెలియని వృద్ధురాలి మృతదేహం లభ్యం

**మాచర్ల, జనవరి 28 ప్రభాతవార్త:** గుర్తు తెలియని వృద్ధురాలి మృతదేహం మాచర్ల పట్టణ శివారులోని కుడికాలువ బొంబాయి కంపెనీ వద్ద మంగళవారం లభ్యమైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... 80 సంవత్సరాలు వయసు కలిగిన వృద్ధురాలు చనిపోయిన స్థితిలో పడి ఉండటంతో అటువైపుగా వెళ్తున్నవారు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి మృతదేహాన్ని మాచర్ల ప్రభుత్వ వైద్యశాల శవాగారానికి తరలించారు. వృద్ధురాలి ఆచూకీ తెలిసిన వారు మాచర్ల పట్టణ సీఐ 9440796240, ఎస్సై 8639901698 నంబర్లలో తెలియజేయాలని కోరారు.



# ట్రాఫిక్ నిబంధనలపై ప్రజలకు అవగాహన

**మాచర్ల, జనవరి 28 ప్రభాతవార్త:** మాచర్ల మండల పరిధిలోని కంభంపాడు గ్రామంలో ట్రాఫిక్ నిబంధనలు, దొంగతనాల పట్ల ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని మాచర్ల రూరల్ ఎస్సై రవిబాబు ఆధ్వర్యంలో సోమవారం రాత్రి నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ, హెల్మెట్ వాడకం వల్ల రోడ్డు ప్రమాదాలు చాలా వరకు అరికట్టవచ్చన్నారు. రాత్రిపూట అపరిచిత వ్యక్తుల సంచారం ఉంటే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. దొంగతనాలు జరగకుండా నివారించడానికి



తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. రోడ్లపై దమ్ము చక్రాలతో నడిపే వాహనాలను చట్టపరంగా సీజ్ చేస్తామన్నారు. కార్యక్రమంలో మాచర్ల రూరల్ పోలీసులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# పట్టణంలో ఆధార్ ప్రత్యేక శిబిరాలు



**మాచర్ల, జనవరి 28 ప్రభాతవార్త:** మాచర్ల పట్టణంలో ఆధార్ ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేసినట్లు మాచర్ల మున్సిపల్ కమిషనర్ వేణుబాబు అన్నారు. పట్టణంలోని సుద్దగుంతల కాలనీ, లింగబలిజ కాలనీ సచివాలయాల్లో ప్రత్యేక ఆధార్ కేంద్రాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ ఆధార్ కేంద్రాలు ఈ నెల 30 వరకు ఉంటాయని, పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# మద్యం దుకాణాలకు గీత కార్మికులు దరఖాస్తు చేసుకోండి

**మాచర్ల, జనవరి 28 ప్రభాతవార్త:** మాచర్ల ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో మద్యం దుకాణాలకు గౌడ సామాజిక వర్గానికి చెందిన గీత కార్మికులు దరఖాస్తు చేసుకోవాలని మంగళవారం తెలిపారు. మాచర్ల పట్టణం, మాచర్ల రూరల్, దుర్గి మండలంలో మొత్తం మూడు దుకాణాలకు అర్హులైన వారు ఫిబ్రవరి 5వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ దుకాణాలకు అప్లికేషన్ ఫీజు రూ.2 లక్షలు ఉంటుందన్నారు. 7వ తేదీన డ్రాలో గెలుపొందిన వారికి దుకాణాన్ని కేటాయిస్తారన్నారు. లైసెన్స్ వివరాలు 2024-25 సంవత్సరానికి మాచర్ల పట్టణ, రూరల్ పరిధిలోని షాపులకు 21,66,667 రూపాయలు, 2025-2026 సంవత్సరానికి గాను రూ.35,75,000 ఉంటుందన్నారు. దుర్గి మండలంలోని షాపునకు రూ.18,33,334, 2025-26 సంవత్సరానికి గాను రూ.30,25,000 చెల్లించాలన్నారు. పల్నాడు జిల్లాకు చెందిన గౌడ కులస్థులు ఎవరైనా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. నేషనాలిటీ, ఇంటిగ్రిటీ, కుల ధ్రువీకరణ, సప్లిమెంటరీ క్యాస్ట్ సర్టిఫికెట్లతో మాచర్ల ఎ క్సైజ్ కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

# గాయత్రి శాస్త్రీయ సంగీత కచేరితో ముగిసిన త్యాగబ్రహ్మ 178వ ఆరాధన సంగీత మహోత్సవాలు

**గుంటూరు కల్చరల్,జనవరి 28,ప్రభాతవార్త :** స్థానిక లక్ష్మీపురంలోని శ్రీత్యాగరాజ సాంస్కృతిక సంఘం శ్రీ త్యాగరాజ కళావేదికపై గాయత్రీ మహిళా సంగీత సన్మండలి అధ్యక్షురాలు డాక్టర్ పి.విజయ,ప్రధాన కార్యదర్శి ఎం.వై.శేషరాణి ల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సంగీత సద్గురు శ్రీ త్యాగబ్రహ్మ 178వ ఆరాధన మహోత్సవాలు ప్రధాన కచేరి కె.గాయత్రి శాస్త్రీయ సంగీత కచేరితో ముగిసాయి.తొలుత ఉదయం 9నుంచి మధ్యాహ్నం వరకు లఘు కచేరిల్లో అనేకమంది స్థానిక కళాకారులు శ్రీత్యాగరాజ కీర్తనలను ఆలాపించారు.సాయంత్రం 5గంటలకు గండూరి శ్రీనివాసమూర్తి,విజయవాడ మరియు వారి శిష్యబృందం ఉత్సవ సంప్రదాయ కీర్తనలను ఆలాపించి అలరించారు.అనంతరం గండూరి శ్రీనివాసమూర్తికి సంస్థ వారిచే గౌరవ సత్కారం జరిగింది.చివరగా కే.గాయత్రి,చెన్నై వారి శాస్త్రీయ సంగీత కచేరి వీనులవిందుగా జరిగింది.వీరికి వయోలిన్ పై బి.వి.దుర్గాభవాని,మృదంగంపై బుర్రా శ్రీరామ్,చెన్నై,ఘటంపై ఎం.హరిబాబు చక్కటి వాయిద్య సహకారాన్ని అందించారు.ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి ఎం.వై.శేషరాణి మాట్లాడుతూ ఉత్సవాలు విజయవంతంగా నిర్వహించడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.ఉపాధ్యక్షులు డాక్టర్ ఎం.రాజరాజేశ్వరీ,మాధవపెద్ది మీనాక్షి,పాటిబండ లలితాదేవి,కార్యదర్శి ఏ.వి.మంగాదేవి కళాకారులను,అతిధులను సత్కరించారు.

# ఏబివిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా పవన్

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,జనవరి 28,ప్రభాతవార్త :** ఏబివిపి గుంటూరు జిల్లా కన్వీనర్ మల్లవరపు పవన్‌కుమార్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా నియమితులయ్యారు.విశాఖపట్నంలో ఈనెల 24,25,26వ తేదీల్లో జరిగిన ఏబివిపి 43వ రాష్ట్ర మహాసభలు జరిగాయి.ఈ మహాసభల్లో కార్యవర్గాన్ని నియమించారు.ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో విద్యనభ్యసిస్తున్న పవన్ ఆచార్య యూనివర్సిటీ సోషల్ మీడియా కన్వీనర్‌గా,ఆచార్య యూనివర్సిటీ ఇన్‌చార్జిగా,రాష్ట్ర కార్య సమితి సభ్యుడిగా,గుంటూరు జిల్లా కన్వీనర్‌గా పనిచేశారు.ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ జాతీయ పునర్నిర్మాణమే లక్ష్యంగా నిరంతరం విద్యారంగ సమస్యల పట్ల రాజీలేని పోరాటం చేస్తానని,ఏబివిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా నియమించిన రాష్ట్రశాఖకు కృతజ్ఞతలు తెలిపారు.




# తెలుగు వైద్యుల గొప్పదనాన్ని దేశానికి మరోసారి చాటిన డాక్టర్ నాగేశ్వరరెడ్డి

**గుంటూరు కల్చరల్,జనవరి 28,ప్రభాతవార్త :** నాలుగు దశాబ్దాలకు పైగా వైద్యరంగంలో కొనసాగుతూ వైద్యావిష్కరణ,విద్య పరిశోధన,రోగుల సేవలకు తన జీవితాన్ని అంకితం చేసిన,చేస్తున్న డాక్టర్ దువ్వూరి నాగేశ్వరరెడ్డి కి భారత ప్రభుత్వం రెండో అత్యున్నత పురస్కారం పద్మవిభూషణ్ వరించడం పట్ల అవగాహన సంస్థ హర్షం ప్రకటిస్తుంది.ఇప్పటికే పద్మవిభూషణ్,పద్మశ్రీ అవార్డులు పొందిన డాక్టర్ నాగేశ్వరరెడ్డికి తాజాగా పద్మవిభూషణ్ ప్రకటించడంతో దేశంలో 3పద్మ పురస్కారాలు అందుకున్న ఏకైక వైద్యుడిగా డాక్టర్ నాగేశ్వరరెడ్డి చరిత్ర సృష్టించారని అవగాహన సంస్థ ప్రశంసిస్తుంది.తెలుగు ప్రజల ఖ్యాతి తెలుగు వైద్యుల గొప్పదనాన్ని మరోసారి దేశానికి తెలిసేలా చేసిన డాక్టర్ నాగేశ్వరరెడ్డి మీడియా,ఎలక్ట్రానిక్ మీడియాల్లో చేస్తున్న ప్రజాచైతన్య ప్రసంగాలు లక్షలాది మందికి ఉపయోగపడుతున్నాయని అవగాహన సంస్థ ప్రశంసిస్తుంది. ఈ ఏడాది రిపబ్లిక్ డే వేడుకల సందర్భంగా నటుడు బాలకృష్ణకు పద్మవిభూషణ్,సామాజిక ఉద్యమకారుడు మందకృష్ణమాదిగ కు పద్మశ్రీ పురస్కారాలు ప్రకటించడం పట్ల అవగాహన సంస్థ హర్షం ప్రకటిస్తుంది.

# ఫైన్ ఆర్ట్స్ కోర్సు అసిస్టెంట్ కోఆర్డినేటర్ గా దేవకాంత్ నియామకం

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,జనవరి 28,ప్రభాతవార్త :** వర్సిటీలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ కోర్సుకి అసిస్టెంట్ కోఆర్డినేటర్‌గా పి.దేవకాంత్ నియమితులయ్యారు.ఈ మేరకు విసి ఆదేశాలతో రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహాచలం ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సందర్భంగా విసి గంగాధరరావు దేవకాంత్‌కు నియామక పత్రం అందజేశారు. విభాగంలోని అధ్యాపకులందర్ని సమన్వయం చేసుకొని విభాగం అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.దేవకాంత్ అసిస్టెంట్ కోఆర్డినేటర్‌గా



రెండేళ్ళపాటు విధులు నిర్వహించనున్నారు.ఈ సందర్భంగా పిజి పరీక్షల ఆర్డినేటర్ ఆచార్య ఎం.సుబ్బారావు,ఫైన్ ఆర్ట్స్ విభాగం అధ్యాపకులు జాన్ రత్నబాబు,అసిస్టెంట్ రిజిస్ట్రార్ కావూరి శ్రీనివాసరావు,సిఎస్ఆర్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ఎన్వి రమణ తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

# నేటి రాకెట్ ప్రయోగం చరిత్రాత్మకం

## ఇస్రో ఛైర్మెన్ వి.నారాయణన్


మంగళవారం శ్రీకాళహస్తీరాలయం వద్ద మీడియాతో మాట్లాడుతున్న ఇస్రో ఛైర్మెన్ నారాయణన్

**శ్రీకాళహస్తి,జనవరి 28 ప్రభాతవార్త:** శ్రీహరి కోట నుంచి నేటి ఉదయం జరగనున్న నూరవ రాకెట్ ప్రయోగం చరిత్రాత్మకంకానున్నదని ఇస్రో ఛైర్మెన్ వి.నారాయణన్ అన్నారు. నూతనంగా ఛైర్మెన్‌గా బాధ్యతలు చేపట్టిన వి.నారాయణన్ సారధ్యంలో నూరవ రాకెట్ ప్రయోగం జరగ నుంది. ఈ సందర్భంగా మంగళవారం ఛైర్మెన్ నారాయణన్ తన సిబ్బందితో పంచభూత లింగాల్లో వాయు లింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన శ్రీకాళ హస్తీశ్వరాలయంలో వాయులింగేశ్వరునికి పూజ లు జరిపించుకున్నారు. 'స్వామీ మా ప్రయో గాన్ని విజయవంతం చేయండి. సాంకేతిక రంగ చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోయేటట్లు ఆశీర్వ దించాలని ప్రార్థించినట్లు తెలిపారు.

**ఆరుతరాల విజయోత్సవం:** శ్రీకాళహస్తీశ్వరాల యంలో స్వామి అమ్మవార్లకు జిఎస్ఎల్‌వి ఎఫ్ 15 ప్రయోగాన్ని బుధవారం ఉదయం 6.29 గంటలకు రోదసిలోకి పంపనున్నట్లు ఛైర్మెన్ వి.నారాయణన్ వివరించారు. ఈ సందర్భంగా వాయులింగేశ్వరుని దర్శించుకొని పూజలు జరిపించామన్నారు. ఎప్పుడూ కూడా ప్రయోగం సందర్భంగా వాయులింగేశ్వరుని సన్నిధిలో పూజలు చేసే ఆచారం ఉందన్నారు. ఈ నేపథ్యం లోనే తాను ఇక్కడి ఆలయంలో పూజలు జరి పించి స్వామి ఆశీర్వచనాలు కోరామన్నారు. 1979లో మొదటి సారి ఎస్ఎల్‌వి 3తో శ్రీహరి కోట కేంద్రం నుంచి రాకెట్‌ల ప్రయోగం చేపటా మన్నారు. ఆరు తరాల కృషితో నేడు 100వ ప్రయోగం చేయనున్నట్లు వివరించారు. ఈ ప్రయోజని రాకెట్ ద్వారా ఎన్‌వియస్-02 ఉప గ్రహాన్ని అంతరిక్షంలోకి పంపనున్నట్లు వివరించారు. దీనికి సంబంధించిన కౌంట్‌డౌన్ మంగళవారం తెల్లవారుజామున 2.53లకు ప్రారంభించినట్లు ఆయన వివరించారు. 27 గంటల పాటు కౌంట్ డౌన్ కొనసాగనున్నట్లు వివరించారు. 2025లో మొదటి ప్రయోగాన్ని షార్ చేపట్టనుంది. ఇది ఆరు తరాల కృషి. ప్రతి ఒక్కరు పట్టుదలతో, జవాబుదారి తనంతో పని చేయటంతో విజయపరంపరలో కొనసాగామ న్నారు. మన సాంకేతిక శాస్త్రవేత్తలు ఎవరికి తీసిపోరని నారాయణన్ వివరించారు. తాను బాధ్యతలు చేపట్టిన స్వల్ప వ్యవధిలోనే ఓ మహత్తర ప్రయోగానికి అవకాశం రావటం ఇది ఆ వాయులింగేశ్వరుని ప్రసాదంగా భావిస్తు న్నానని నారాయణన్ వివరించారు. బుధవారం నాటి విజయం ప్రపంచ చరిత్రలో భారతదేశ పేరు ప్రతిష్టలను మిక్కిలి ఇనుమడింపజేస్తుందని భావిస్తున్నట్లు ఆయన అభిప్రాయపడ్డారు.

## తిరుమల సమాచారం

### పద్మావతి అమ్మవారి ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

**తిరుమల,జనవరి 28ప్రభాతవార్తప్రతినిధి:** ఫిబ్ర వరి 4వతేదీ అత్యంత వేడుకగా జరిగే రథ సప్తమి పర్వదినం పురస్కరించుకుని మంగళ వారం ఉదయం తిరుచానూరు పద్మావతి అమ్మ వారి ఆలయంలో కోయిల్‌ఆళ్వార్ తిరుమంజనం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు, అధికారులు మహాయజ్ఞంలా ఈ కార్యక్రమంలో పాల్గొని ఆలయం అంతటా సుగంధపరిమళ ద్రవ్యంతో శుద్ధిచేశారు. ఉదయం 6గంటల నుం డి 9గంటల వరకు సాగిన ఈ మహాయజ్ఞంలో అమ్మవారి ఆలయ డిప్యూటీ ఇఒ గోవిందరాజన్, ఎఇఒ దేవరాజులు, సూపరింటెండెంట్ రమేశ్, ఆలయ ఇన్‌స్పెక్టర్లు చలపతి, సుబ్బరాయుడు, ఉద్యోగులు పాల్గొని ఆలయంలోపల గోడలు, పైకప్పు, పూజాసామాగ్రి నీటితో శుభ్రంగా కడి గారు. అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి



పసుపు, పచ్చాకు, గడ్డకర్పూరం, గంధంపొడి, కుంకుమ, కిచిలిగడ్డ తదితర సుగంద ద్రవ్యాలు కలగలిపిన పవిత్ర పరిమళ జలాన్ని ఆలయ మంతటా సంప్రోక్షణ చేశారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌కు చెందిన వెంకటరామ్‌ప్రసాద్‌శర్మ దంపతులు పద్మావతి అమ్మవారికి 8 పరదాలను బహుకరించారు. అమ్మవారి గర్భాలయంలో వీటిని అలంకరించనున్నారు.

# సర్వీసులో మరణించిన అంగన్‌వాడి వర్కర్ల, హెల్పర్ల అంత్యక్రియలకు రూ.15 వేలు

**విజయవాడ, జనవరి 28,ప్రభాతవార్తప్రతినిధి:** సర్వీసులో ఉంటూ మరణించిన అంగన్వాడీ వర్కర్ల, హెల్పర్ల అంత్యక్రియలకు రూ.15 వేలు మంజూరు చేయడం ద్వారా ఆ పథకాన్ని పొడి గిస్తూ ప్రభుత్వ ఉత్తర్వులను జారీ చేసింది. ఈ మేరకు రాష్ట్ర స్త్రీలు, పిల్లలు, వికలాంగులు సీనియర్ సిటిజన్ల శాఖ కార్యదర్శి ఎ.సూర్యకు మారి జి.ఓ.ఆర్టీ.నెం.9, తేది.28.01.2025 ను మంగళవారం జారీ చేశారు. మరణించిన అంగన్వాడీ వర్కర్ల, హెల్పర్లకు చెందిన చట్టబ ద్ధమైన వారసులకు ఈ మొత్తం సొమ్మును చెల్లించాలని ఆ ఉత్తర్వులలో పేర్కొనడం జరి గింది. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని అనుసరించి ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.

# మంత్రి లోకేష్ ప్రజాదర్బార్‌కు విన్నపాల వెల్లువ



**మంగళగిరి,జనవరి 28,ప్రభాతవార్త :** భూమిపై హక్కులు కల్పించాలని, వృద్ధాప్య, వితంతు, ఒంటరి పెన్షన్ అందించాలని, అర్హతకు తగ్గ ఉద్యోగ అవకాశం కలి ్పంచాలని వైద్యానికి ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని, ఉద్యోగుల సమ స్యలు పరిష్కరించాలంటూ రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు ఉండవల్లిలోని విద్య, ఐటి, శాఖల మంత్రి నారా లోకేష్ 58వ రోజు ప్రజాదర్బార్‌కు తరలి వచ్చి విన్నవించారు. ప్రతి ఒక్కరి విజ్ఞప్తి ని పరి శీలించిన మంత్రి ఆయా సమస్యల పరిష్కారం కోసం కృషిచేస్తామని వారికి భరోసా ఇచ్చారు. పలు విజ్ఞప్తుల పరిష్కారానికి అప్పటికప్పుడే సిబ్బందికి ఆదేశాలు జారీచేశారు.

వైసీపీ హయాంలో నిర్లక్ష్యానికి గురైన సమ్మర్ స్టోరేజీ నిర్మాణాన్ని పూర్తిచేయండి

తన భార్య పేరుతో ఉన్న 4ఎకరాల పొలాన్ని తన పేరుతో ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని పల్నాడుజిల్లా సత్తెనపల్లి మండలం రెంటపాళ్ళకు చెందిన వై.రామ్ గోపాల్ మంత్రి నారా లోకేష్‌ను కలసి విజ్ఞప్తి చేశారు.

సత్రశాల డ్యామ్ నిర్మాణంలో తమ 3.10 ఎకరాల పొలం ముంపునకు గురైందని, హామీ ఇచ్చిన విధంగా ఐటిఐ చదివిన తనకు అర్హతకు తగిన ఉద్యోగ అవకాశం కల్పించాలని పల్నాడు జిల్లా మాచర్ల మండలం ఏకోనాంపేటకు చెందిన ఎస్.ఈదయ్య కోరారు.

వ్యవసాయం గిట్టుబాటు కాక విజయవాడ వలస వచ్చిన తనకు మున్సిపల్ కార్యాలయంలో ఉద్యోగ అవకాశం కల్పించాలని బి.మల్లన్న విజ ్ప్తి చేశారు.

కరూ ్నలు జిల్లా ఆధోని నియోజకవర్గం సంత ేకూడ్లూరులో నెలకొని ఉన తాగునీటి సమస్యను పరిష్కరించాలని గ్రామస్థులు మంత్రి నారా లోకేష్‌ను కలసి విజ్ఞప్తి చేశారు.

గత వైసీపీ ప్రభుత ్వంలో బహుజనులకు సంబంధించి రద్దుచేసి 26సంక్షేమ పథకాలను పునరుద్దరించడంతో పాటు ఉద్యమకారులపై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేయాలని ఏలూరుకు చెందిన బహుజన సేన ప్రతినిధులు మంత్రి నారా లోకేష్‌ను కలసి విజ్ఞప్తిచేశారు.

చిత్తూరు జిల్లా, ఐరాల మండలం, పొలకల పంచా యతీలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల్లో 10వతరగతి పరీక్షా కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని పాఠశాల యాజమాన్య కమిటి సభ్యులు మంత్రి నారా లోకేష్‌ను కలసి విజ్ఞప్తి చేశారు. 10తరగతి పరీక్షా కేంద్రం లేకపో వడంతో విద్యార్థులు 4కి.మీల దూరంలోని ఎర్ర చెరువుపలి ్ల వెళ్లేందుకు ఇబ్బందులు పడుతు న్నారని మంత్రి దృష్టికి తీసుకొచా ్చరు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

### శ్రీవారి సేవలో విశ్వప్రసన్నతీర్థస్వామి



**తిరుమల,జనవరి28ప్రభాతవార్తప్రతినిధి:** కలియు గంలో భగవంతుని నామస్మరణతోనే అంతా మంచి జరుగుతుందని, దైవానుగ్రహంతోనే శుభాలు కలుగుతాయని ఉడిపి ఫెజావర్‌మఠం పీఠాధిపతి విశ్వప్రసన్న తీర్థస్వామి తెలిపారు. శిష్యులతో కలసి మంగళవారం ఉదయం ఆలయం వద్దకు విచ్చేసిన స్వామికి టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ పేష్కార్ రామకృష్ణ స్వాగతం పలికారు. ఆల యంలోనికి చేరుకుని మహద్వారంకు మొక్కారు. ఆనందనిలయంలోని శ్రీవారిని దర్శించుకు న్నారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం తిరుమల ఆస్థాన మం డపంలో జరిగిన పురందరదాసు ఆరాధన మహోత్సవాల్లో విశ్వప్రసన్న తీర్థస్వామి పాల్గొని అనుగ్రహ భాషణం చేశారు.

### జిఎస్‌ఎల్‌విఎఫ్ 15 వాహకనౌక శ్రీహరికోటకు కొత్తమైలురాయి

వందోప్రయోగంతో నావిగేషన్‌కు సులభం: ఇస్రో ఛైర్మన్ నారాయణన్

**తిరుమల,జనవరి 28ప్రభాతవార్తప్రతినిధి:** జీఎస్ ఎల్‌వి ఎఫ్-15 వాహననౌక (శాటిలైట్)ప్ర యోగం శ్రీహరికోటకు కొత్తమైలురాయి అని ఇస్రో ఛైర్మన్ డాక్టర్ నారాయణన్ తెలిపారు. నేడు(బుధవారం)ఈ ప్రయోగంతో నావిగేషన్‌ను సులభంగా వినియోగించుకునే అవకాశం లభి స్తుందని తెలిపారు. 1979నుండి శ్రీహరికోట అంతరిక్షకేంద్రం లో ప్రయోగాలు చేస్తున్నామని నారాయణన్ వెల్లడించారు. నేడు నిర్వహించే జీఎస్‌ఎల్‌వి ఎఫ్ 15 శాటిలైట్ ప్రయోగం వందో దిగా ఆయన తెలిపారు. ఇప్పటివరకు 433 విదేశీ ఉపగ్రహాలను శ్రీహరికోట నుండి ప్రయో గించినట్లు ఆయన చెప్పారు. ప్రయోగానికి ముం దు నమూనా రాకెట్‌తో మంగళవారం ఉదయం



శాస్త్రవేత్తలతో కలసి తిరుమలకు వచ్చారు. ఉద యం విఐపి బ్రేక్‌లో శ్రీవారిని దర్శించుకున్నారు. నమూనా రాకెట్‌ను స్వామివారి పాదాలచెంత ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనం తరం ఆలయ వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# డిప్యూటీ మేయర్ కుర్చీకోసం తిరుపతిలో వైఎస్సార్సీ కార్పొరేటర్ల రసవత్తర రాజకీయం

## స్వతంత్రంగానే కొందరు కార్పొరేటర్లు



**తిరుపతి,జనవరి 28ప్రభాతవార్తప్రతినిధి:** ఆధ్యాత్మి కనగరం తిరుపతిలో తొలిసారిగా నగరపాలక సంస్థకు జరిగిన కౌన్సిల్ ఎన్నికల్లో వైసిపి నుండి గెలిచి నాలుగుసంవత్సరాలు పెత్తనం చలాయిం న కొందరు కార్పొరేటర్లు అధికారం మారడంతో కొత్తవాణి వినిపిస్తున్నారు. ఉన్న వైసిపి పార్టీలో ఇమడలేక కూటమి అధికారపార్టీల సరసన చేరేం దుకు ఉవ్విళ్ళూరుతున్నారు. అదిగో ..ఇదిగో వచ్చేస్తాం.. చేర్చుకోండి స్వామీ అని ప్రాధేయ పడుతున్నా చేర్చుకునేందుకు కూటమి పార్టీలు ససేమిరా అంటుండటంతో తమ వింతగాథ వినండహో అంటూ నిట్టూర్చుతుండటం ఇప్పుడు హాట్‌టాఫిక్‌గా మారింది. ఈ సమయంలో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటైన ఎని మిదినెలలకు ఖాళీగాఉన్న కార్పొరేషన్‌ల మే యర్లు, ఉపమేయర్లు, మున్సిపల్ ఛైర్మన్లు/ ఛైర్‌పర్సన్ల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. నెలాఖరులోపు ప్రత్యేక సమావేశం ఏర్పాటుచేయాలని కలెక్టర్‌లకు ఆదేశాలందాయి. ఫిబ్రవరి 3న పరోక్షపద్దతిలో తిరుపతిలో భూమన అభినయరెడ్డి రాజీనామాతో ఖాళీ అయిన డిప్యూటీ మేయర్‌ను ఎన్నుకోవాల్సి ఉంది. ఈ సమయంలో ఇప్పటికే తిరుపతి నగర పాలక కౌన్సిల్‌లో 50మంది కార్పొరేటర్లకుగాను 47మంది వైసిపి మద్దతుదారులే. పైగా ఒక టిడిపి కార్పొరేటర్ ఉన్నారు. ఒక స్థానానికి ఇప్పటికీ ఎన్నికలు జరగలేదు. మరొక వైసిపి కార్పొరేటర్ హఠాణ్మరణంతో ఏడాదిన్నరకాలంగా ఖాళీగానే ఉంది. ఈ దరిమిలా ప్రభుత్వం ఆలో చనకు తిరుపతి నగరపాలక కౌన్సిల్ రాజకీ యాలు నాటకీయపరిణామాలతో ఏం జరగ నుందనేది హాట్‌టాఫిక్‌గా మారింది. ప్రస్తుతం తిరుపతిలో కూటమిలో జనసేన ఎంఎల్ఎ ఉన్నారు. ఇప్పటికే కౌన్సిల్‌లో మేయర్ డాక్టర్ శిరీష, డిప్యూటీ మేయర్ ముద్రనారాయణ వైసిపి జెండాపై గెలిచిన వారే. ఇంకా 45మంది కార్పొ రేటర్లు వైసిపి మద్దతుదారులే. అయితే గత కొం తకాలంగా 10మంది వరకు వైసిపి ఉపమేయర్ ముద్రనారాయణ ,కార్పొరేటర్లు నరసింహాచారి, పొన్నాలచంద్ర, అనిల్, దొడ్డారెడ్డి ప్రవళిక ,కుడితి సుబ్రమణ్యం, కుమారి , నరేంద్రనాథ్ కూటమి పార్టీల్లో చేరేందుకు సిద్ధమయ్యారు. అయితే గత మూడునెలలుగా తమ మాటను కూటమి పార్టీల నేతలు బేఖాతర్ చేయడంతో ఇప్పుడు చేసేదిలేక పక్కచూపులు చూడటం, ఎంతకూ అనుమతిరాకుంటే స్వతంత్రంగానే మిగిలిపోయేందుకు కూడా సిద్ధమవుతున్నారు. మరీ ఫిబ్రవరి3వతేదీ జరగనున్న డిప్యూటీ మేయర్ ఎన్నికల్లో ఎవరిది పై చేయి అనేది వేచిచూడాల్సిందే.

### ఫిబ్రవరి 4న అవాంతరాలు లేకుండా చర్యలు

భక్తులకు సాఫీగా నిష్క్రమణ, ప్రవేశమార్గాలు

మాడవీధుల్లో భద్రతా పరంగా ఏర్పాట్లు: అధికారులతో అదనపు ఇఒ చౌదరి



**తిరుమల,జనవరి 28 ప్రభాతవార్తప్రతినిధి:** ఒక రోజు మినీబ్రహ్మోత్సవంగా జరుపుకునే రథ సప్తమి ఫిబ్రవరి 4న వేడుకలకు భక్తులు ఆలయ మాఢవీధుల్లోకి చేరుకునేందుకు వీలుగా ప్రవేశ, నిష్క్రమణ మార్గాలు నిర్వహించాలని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి అధి కారులను ఆదేశించారు. అక్కడ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు. ఫిబ్రవరి 3వతేదీనే భక్తులు చేరు కునే అవకాశం ఉన్నందున ఆలయమాఢవీధులు, గ్యాలరీలు, గేట్ల పరిస్థితిని మరోసారి పరిశీలిం చాలన్నారు. ఎక్కడా చిన్నతప్పిదం, ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. 4వతేదీ వేకువజామున నుండి భక్తులు గ్యాలరీల్లోకి చేరుకునేవిధంగా చూడాలన్నారు. భక్తులు గ్యాలరీల్లోకి చేరుకు నేందుకు, తిరిగి వెళ్ళేందుకు సాఫీగా వుండాల న్నారు. భద్రతాపరంగా ఇబ్బందులు తలెత్త కుండా అధికారులు జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు.

నిరంతరాయంగా అన్నప్రసాదాలు, ఇతర సౌక ర్యాలు కల్పించాలన్నారు. మంగళవారం సాయం త్రం టిటిడి జెఇఒ వీరబ్రహ్మం, తిరుపతి కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, టిటిడి ఇన్‌ఛార్జి సివిఎస్ఒ మణికంఠచందోలు, తిరుమల అదనపుఎస్పీ రామకృష్ణ, సిఐ సత్యనారాయణ, విఎస్ఒలు ఎస్టీవి రామ్ కుమార్, సురేంద్ర, ఇతర అధికా రులతో భద్రత, సౌకర్యాల కల్పనపై స్పష్టమైన ఆదేశాలిచ్చారు.

# గత ఐదేళ్ల ఆర్థిక అరాచకంపై దర్యాప్తు జరిపించండి

## పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల



**విజయవాడ.జనవరి28,ప్రభాతవార్తప్రతినిధి:** గత ప్రభుత్వహయంం ఐదేళ్లలో జరిగిన ఆర్థిక అరా చకంపై వెంటనే ఉన్నతస్థాయి దర్యాప్తు జరి పించాలని ఏపీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. మాజీ సీఎం జగన్ పాలనలో ఏం జరిగిందనేది ప్రజల ముందుంచాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని షర్మిల డిమాండ్ చేశారు. నిన్న సీఎం చంద్ర బాబు నీతి ఆయోగ్ నివేదిక వివరిస్తూ చేసిన కామెంట్స్ పై షర్మిల 'ఎక్స్' వేదికగా ట్వీట్ చేశారు. ఆ ట్వీట్‌లో ప్రభుత్వంపై, వైసీపీని ఉద్దేశించి షర్మిళ ఘాటుగా వ్యాఖ్యానించారు. ఏపీలో సూపర్ సిక్స్.. సూపర్ ఫ్లాప్ అయ్యా యన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలకు ఇక శుభం కార్డు పడ్డట్లేనన్నారు. సీఎం చంద్రబాబు నిన్నటి ప్రజెంటేషన్ ఇందుకు నిదర్శనమన్న షర్మిళ, నీతి ఆయోగ్ రిపోర్ట్ ముందుపెట్టి, డబ్బులుంటేనే పథకాలని నీతి సూక్తులు చెప్పడం తగదన్నారు. పథకాలకు ఆర్థిక వెసులుబాటు లేదని, గత ప్రభుత్వ ఆర్థిక విధ్వంసమే కారణమని, జగన్ ఆర్థిక ఘోరమే నిదర్శనమని చెప్పే సీఎం.. ఎన్నికల్లో హామీలు ఇచ్చే ముందు తెలియదా అంటూ ఆమె ప్రశ్నిం చారు. రాష్ట్రం అప్పుల్లో ఉందని, అప్పులు పుట్ట డంలేదని సాకులు వెతకడం మాని పథకాల అమలుపై దృష్టి పెట్టాలని ఆమె సూచించారు. కేంద్రంలో పెద్దన్న పాత్ర పోషించే మీరు.. రాష్ట్ర దీనస్థితిపై ప్రధాని మోడీని పట్టుబట్టండి. పథకా లకు కావాల్సిన నిధులు ఇవ్వాలని అడగాల న్నారు. నీతి ఆయోగ్ చెప్పినట్లుగా గత 5 ఏళ్ల వైసీపీ పాలనలో జరిగిన ఆర్థిక అరాచకంపై వెంటనే ఉన్నతస్థాయి దర్యాప్తు జరి పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ఆదాయం ఏ కోటకు మళ్లిందో తేల్చండి. పథకాలకు కేంద్రం డబ్బులివ్వ కపోతే వెంటనే బీజేపీకి ఇచ్చిన మద్దతు ఉప సంహరించుకోవాలని షర్మిళ అన్నారు.


# డిజిటల్ అరెస్టు ముసుగులో కోట్లు దోచుకున్న ముఠా కటకటాల్లోకి



**తిరుపతి,జనవరి 28ప్రభాతవార్తప్రతినిధి:** డిజిటల్ అరెస్టు ముసుగులో అమాయకుల్ని మోసం చేస్తూ కోట్లుదోచుకున్న ముఠాను తిరుపతి జిల్లా పోలీసులు కటకటాల్లోకి పంపారు. ఆరుగురు ముద్దాయిలను అరెస్టుచేసి వారినుండి 32.5 లక్షల నగదు, 141గ్రాముల బంగారు, 8సెల్ ఫోన్ లు, 2ల్యాప్‌టాప్‌లు, 1సిమ్‌మాడ్యూల్, 8 రూటర్లు స్వాధీనం చేసుకున్నారు. అకౌంట్లోని బాధితురాలి 10లక్షల నగదుఫ్రీజ్ చేశారు. మం గళవారం తిరుపతి జిల్లా ఎస్పీ వి.హర్ష వర్దన్‌రాజు, ఏఎస్పీలు వెంకట్రావు, రవి మనో హరాచారి, డిఎస్పీ శ్రీలత, సైబర్‌క్రైమ్‌వింగ్ సిఐ వినోద్‌కుమార్ ముద్దాయిలనుఅరెస్టు చేశారు. విశాఖపట్నం త్రినాధపురంకు చెందిన సింగం పల్లిగణేశ్, చిన్నవాల్తేరుకు చెందిన పాలకొల్లు రవికుమార్, కంచరపాలెంకు చెందిన యుల్లి జగదీష్, రామ్‌నగర్ శ్రీహరిపురంకు చెందిన పెంకి ఆనంద్ సంతోష్‌కుమార్, విశాఖపట్నం రూరల్ పెందుర్తికి చెందిన ఊటా అమర్‌ఆనంద్, క్రరివాసుదేవ్‌లు అరెస్టయ్యారు. సైబర్‌నేరాలపై, నేరస్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ హర్షవర్ధన్‌రాజు ప్రజలకు సూచించారు.

### ట్రెండింగ్ పేరుతో తిరుపతిలో భారీ సైబర్‌మోసం

## రూ.7.20లక్షలు నగదు మాయం



**తిరుపతి,జనవరి 28ప్రభాతవార్తప్రతినిధి:** బ్యాంకు ట్రెండింగ్ పేరుతో ఓ సైబర్‌నేరస్థుడు తిరుపతికి చెందిన యువకుడికి వలవేసి ఆన్‌లైన్‌లో భారీగా నగదు కాజేశాడు. 7.20లక్షల రూపాయలు మోసపోవడంతో బాధితుడు తిరుపతి రూరల్ పోలీసులను ఆశ్రయించాడు. రూరల్ ఎంఆర్‌పల్లి సిఐ చిన్నగోవిందు కథనం మేరకు గత ఏడాది అక్టోబర్‌లో తిరుపతికి చెందిన కార్తీక్‌ను వాట్సాప్ కాల్‌లో సైబర్‌నేరస్థుడు ఓ బ్యాంకు లోగోతో ట్రెండింగ్ పేరుతో సంభాషించాడు. ట్రెండింగ్‌లో షేర్లు పెడుతున్న కార్తీక్‌కు బ్యాంకులోగోతో ఉన్న లింకుతో వలవేశాడు. పలు రకాల ట్రెండింగ్ సంస్థల పెట్టుబడుల్లో 7,20లక్షల రూపాయలు విలువైన షేర్లు కొనుగోలుచేశాడు. షేర్లలో 4లక్షల రూపాయ లకుపైగా ఆదాయం వచ్చినట్లు సైబర్‌నేరస్తుడు చూపించాడు. షేర్లు లాభాల మొత్తంలో 7లక్షలు విత్‌డ్రా చేయాలనుకున్న కార్తీక్‌కు మళ్ళీ మరి కొంత డబ్బులు పంపాలని సైమర్‌మోస గాడు కోరడంతో కార్తీక్‌కు అనుమానం కలిగింది. దీం తో వెబ్‌సైట్ పరిశీలించాడు. చివరకు మోస పోయినట్లు గ్రహించాడు. ఎంఆర్‌పల్లి పోలీ సులను ఆశ్రయించాడు. నగదు లావాదేవీల ఆధారాలు ఉండటంతో పోలీసులు కేసు నమోదు చేశారు.

# వినియోగదారుడి ఖాతాకు డబ్బు బదలీ అయ్యేలా చూడండి

## అమెజాన్‌కు డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ సూచన



**విజయవాడ, జనవరి 28 ప్రభాతవార్త ప్రతినిధి:** అమెజాన్ గిఫ్ట్ కార్డులో పెట్టిన డబ్బు గడువు మీరినా తిరిగి రాకపోవడంపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఎక్స్ వేదికగా మరోసారి స్పందించారు. గడువు తీరిన వెంటనే వినియోగదారుడి ఖాతాకు డబ్బులు బదలీ అయ్యేలా చూడాలని అమెజాన్‌కు తెలిపారు. అమెజాన్ ఈ అంశాన్ని సీరియస్‌గా తీసుకోవా లన్నారు. పరిశీలించి నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఇలాంటి సమస్యకు సులభమైన పరిష్కారం ఇవ్వాలని అమెజాన్ ను ఆయన కోరారు. అమెజాన్ గిఫ్ట్ కార్డులో డబ్బులను ఉంచేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. మీ కార్డ్ లేదా యూపీఐ సమా చారాన్ని నమోదు, లావాదేవీలు సరి చూసు కోవాలని వెల్లడిం చారు. గడువు ముగిసిన గిఫ్ట్ కార్ట్ నుంచి బ్యాలెన్స్‌కు రికవరీ చేసేటప్పుడు వినియోగదారులు తప్పనిసరిగా కస్టమర్ కేర్ సేవలను సంప్రదించాలని పేర్కొ న్నారు. వారికి పరిస్థితిని వివ రించి, సరళమైన ప్రక్రియ ద్వారా ముందుకు వెళ్లాలని డిప్యూటీ సీఎం పవన్ అన్నారు. అయితే ఉపయోగించని గిఫ్ట్ వోచర్లలోని డబ్బులు సోర్స్ ఖాతాకు లేదా లింక్ చేయబడిన బ్యాంక్ అకౌంట్లలోకి ఎందుకు బదిలీ చేయాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాన్ ప్రశ్నించారు. ఇలా చేస్తే సమయాన్ని ఆదా చేయడంతో పాటు కస్టమర్లు వారి గిఫ్ట్ వోచర్ డబ్బులు కోల్పో కుండా నిరోధిస్తుందన్నారు. ఈ కామర్ ప్లాట్ ఫారమ్‌లు తప్పనిసరిగా సరళత, పారదర్శక తంగా ఈక్విటీని ప్రోత్సహించాలని ఆయన సూచించారు. మిలియన్ల మంది కస్టమర్లలో ఈ విదానం వల్ల నమ్మకం పెరుగుతుందన్నారు. వినియోగదారులు ఎదుర్కొంటున్న ఈ సమస్య కు సులభమైన పరిష్కారాన్ని అమెజాన్ అన్వే షించాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కోరారు.

29-1Pg6exHMNWJQE.qxd:29-1Pg6exHMNWJQE.qxd 01/01/01 9:01 AM Page 1





మంగళవారం వాలీబాల్ పోటీలను ప్రారంభిస్తున్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

# యువత క్రీడల్లో రాణించాలి: మంత్రి రాంప్రసాద్ రెడ్డి

**లక్కిరెడ్డిపల్లె, జనవరి 28, ప్రభాతవార్త:** యువత క్రీడల్లో రాణించాలని రాష్ట్ర రవాణా యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం లక్కిరెడ్డిపల్లె మండలంలో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి వాలీబాల్ టోర్నమెంట్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని ప్రతి ఒక్కరు క్రీడలలో పాల్గొని తమ శరీర దారుఢ్యాన్ని పెంపొందించుకోవాలన్నారు. మండల మైనారిటీ నాయకులు ఆర్తీఫుల్లా ఆధ్వర్యంలో ఈ నెల 28,29,30 తేదీలు మూడు రోజులపాటు జరిగే ఈ టోర్నమెంట్లో లక్కిరెడ్డిపల్లె, రామాపురం, గాలివీడు, చక్రాయపేట, మండలాలలోని క్రీడాకారులు పాల్గొంటున్నారని ఈ పోటీలలో ఓడిన వారు నిరుత్సాహం చెందకుండా రాబోయే క్రీడలలో గెలుపే లక్ష్యంగా ముందుకు వెళ్లాలన్నారు. బాస్ వాలీబాల్ టోర్నమెంట్‌లో మొదటి బహుమతిగా 25000, రెండవ బహుమతి 15000, మూడవ బహుమతి 7000 విజేతలకు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ టోర్నమెంట్లో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ప్రశాంత వాతావరణంలో టోర్నమెంట్ను విజయవంతంగా పూర్తి చేయాలని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల యువ నాయకులు మదన్ మోహన్, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గాజుల ఖదర్ భాష, ఎర్రగుడి చంద్ర శేఖర్‌రెడ్డి, మాజీ జడ్పిటిసి రెడ్డేయ్య యాదవ్, కాంట్రాక్టర్ యాగంటి పాపయ్య, బీజేపీ మండల అధ్యక్షుడు కొండూరు వెంకట్రామ రాజు, రాజంపేట డాక్టర్ సెల్ ప్రధాన కార్యదర్శి షఫీ నాయక్, బాబుల్ రెడ్డి, మాజీ సర్పంచ్ దేవానంద రెడ్డి, సిద్దాక వెంకట్రామిరెడ్డి, జనార్దన్ రెడ్డి, నస్రుద్దీన్, మసూద్, మల్లి, అన్వర్, బషీర్, కావలి ఆంజనేయులు, జనార్దన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో గరిష్ట డిమాండ్ 260 మిలియన్ యూనిట్లు

## ఇంధనశాఖ అంచనా

**విజయవాడ జనవరి 28 ప్రభాతవార్త ప్రతినిధి:** వేసవిలో గరిష్ఠ విద్యుత్ డిమాండ్ 260 మిలియన్ యూనిట్లకు చేరే అవకాశం ఉందని ఇంధన శాఖ అంచనా వేసింది. ఇందుకు అవసరమైన విద్యుత్‌లో అధికశాతాన్ని ఏపీ జెన్‌కో నుంచి తీసుకునేలా ప్రణాళిక రూపొందించింది. ముందస్తు ప్రణాళికతో ఆలోచించి విద్యుత్‌ను సమకూర్చుకోవడానికి చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ అధికారులను ఆదేశించారు. సోమవారం క్యాంపు కార్యాలయంలో ఇంధన శాఖ అధికారులతో ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా విజయానంద్ మాట్లాడుతూ వేసవిలో విద్యుత్ పీక్ డిమాండ్ 13700 మెగావాట్లుగా ఉండే అవకాశం ఉంది. అందుకు అనుగుణంగా జెన్‌కో థర్మల్ విద్యుదుత్పత్తి కోసం అవసరమైన బొగ్గు కొనుగోలు రవాణా అంశాల్లో సహకరిస్తాం. ప్రజలపై విద్యుత్ కొనుగోలు భారం పడకుండా స్వల్పకాలిక ఒప్పందాలు కుదుర్చుకునేందుకు ముందస్తు చర్యలు తీసుకోవాలి. ఈ నెల 25న ఏపీ జెన్‌కో రికార్డు స్థాయిలో 5250 మెగావాట్ల విద్యుదుత్పత్తి చేసింది అని పేర్కొన్నారు.

# కర్పూరి ఠాకూర్ స్ఫూర్తితో బిసిలు రాజ్యాధికారం చేజిక్కించుకోవాలి

## మాజీ డిజిపి, బిఎస్పీ ఎపి కోఆర్డినేటర్ పూర్ణచందర్ రావు



మంగళవారం హైదరాబాద్‌లో కర్పూరి ఠాకూర్ పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న పూర్ణచందర్‌రావు, సంగెం సూర్యారావు, పల్లె సత్యం, బ్రహ్మయ్య తదితరులు

**హైదరాబాద్, జనవరి 28,ప్రభాతవార్త:** స్వతంత్ర భారత దేశ చరిత్రలో భారతరత్న బిరుదాంకితులు కర్పూరి ఠాకూర్ లాంటి మహోన్నత వ్యక్తులు చాలా అరుదని, అసలు అంతటి ఉన్నతభావాలు, పోరాటపటిమ ఉన్న వ్యక్తి ఉండడం కులాధిపత్య రాజకీయాల్లో పైకి రావడం అశ్చర్యమని ఆయన స్ఫూర్తితో తెలుగు రాష్ట్రాల్లో బహుజన రాజ్యాధికారం సాధించుకోవాలని బహుజన్ సమాజ్ పార్టీ ఏపీ కోఆర్డినేటర్, రిటైర్డ్ డీజీపీ డా జుజ్జవరపు పూర్ణచందర్‌రావు అభిప్రాయపడ్డారు. ఈమేరకు మంగళవారం హైదరాబాద్ ప్రెస్ క్లబ్ లో బీసీ టైమ్స్- బీసీ సమాజ్ సంయుక్తంగా నిర్వహించిన కర్పూరి ఠాకూర్ జయంతి, పుస్తకావిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పూర్ణచందర్‌రావు మాట్లాడుతూ బీసీలకు రాజ్యాధికారం, రాజకీయ ప్రాతినిధ్యం కోసం కర్పూరి ఠాకూర్‌ను స్ఫూర్తిగా తీసుకుని పోరాడాలన్నారు. కేవలం కొన్ని కులాల చేతిలో చిక్కిన అధికారాన్ని బీసీలకు ఇవ్వకుండా జరుగుతున్న కుట్రలపై బీసీ సమాజం మేలుకోవాలన్నారు. కేవలం కొన్ని కొన్ని అవార్డులు మనకు ఇచ్చేసి అధికారం అగ్రకులాల చేతులో ఉంచుకునే పద్ధతి మారాలన్నారు. ఈసందర్భంగా అగ్రకులాల పాలకులకు ఇదే హెచ్చరిక, అణగారిన కులాలకు అధికారం పంచండి, లేకపోతే వారి తిరుగుబాటు తట్టుకోలేరు అని పేర్కొన్నారు. 50 శాతం ఉన్న బీసీలకు రిజర్వేషన్లు ఇవ్వాలంటే సవాలక్ష షరతులు పెట్టె సర్కారు అగ్రకులాలకు మాత్రం పది శాతం ఎంతో సులువుగా ఇచ్చేసారని మండిపడ్డారు. ఇటువంటి విధానాలు మారాలంటే బీసీలు అధికారం చేజిక్కించుకోవాలని రాజ్యాంగాన్ని కుళ్ళబొడిచే శక్తులను అడ్డుకోవాలంటే బీసీల సంఖ్య అసెంబ్లీల్లో పెరగాన్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణల్లో రెడ్డి, కమ్మ, వెలమలు వెనకుండి కుల రాజ్యాంగాలను నడుపుతున్నారని మండిడప్డారు. ఈ కార్యక్రమంలో బిసి సమాజ్ అధ్యక్షులు సంగెం సూర్యారావు, పల్లె సత్యం వంశరాజ్, అన్నవరపు బ్రహ్మయ్య, సత్యనారాయణ, సుబ్బయ్య, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్సార్సీ గుండెల్లో రైళ్లు పరిగెత్తించిన 'యువగళం'

## తాడేపల్లిలో కూర్చుంటే పరిశ్రమలు రావు: ఎమ్మెల్యే పరిటాల సునీత



**అనంతపురం, జనవరి 28, ప్రభాతవార్త బ్యూరో:** సరిగ్గా రెండేళ్ల క్రితం నారాలోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర వైసీపీ గుండెల్లో రైళ్లు పరిగెత్తించిందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. ఆయన పాదయాత్ర చేపట్టిన రోజే వైసీపీ ఓటమి ఖాయమైందన్నారు. యువగళంకి రెండేళ్లు పూర్తైన సందర్భంగా ఆమె అనంతపురంలోని క్యాంప్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అరాచకాలతో.. అంతటా భయం, ఆందోళన కమ్ముకున్న సమయంలో యువగళం పాదయాత్ర అందరిలో ధైర్యం నింపిందన్నారు. 2023 జనవరి27న ప్రారంభమైన యువగళం పాదయాత్ర రాష్ట్ర రాజకీయాల్లో విప్లవాత్మక మార్పుకు నాంది పలికిందన్నారు. 226 రోజుల్లో 3,132 కిలో మీటర్లు, 2,097 గ్రామాల్లో ప్రజలను నేరుగా కలిశారన్నారు. ఎన్ని ఆటంకాలు ఎదురైనా, అప్పటి ప్రభుత్వం ఇబ్బందులు సృష్టించినా.. జనమే బలమై, తన పాదయాత్రను జైత్ర యాత్రగా సాగించారు. మొత్తం 97 నియోజ కవర్గాల్లో పాదయాత్ర కొనసాగగా, 90చోట్ల టీడీపీ విజయం సాధించిందని గుర్తు చేశారు. రాప్తాడు, ధర్మవరం నియోజకవర్గంలో సుమారు 9రోజుల పాటు పాదయాత్ర సాగిందన్నారు. అప్పుడు ఈ రెండు ప్రాంతాల్లో జరుగుతున్న అరాచకాల్ని, ప్రకాష్ రెడ్డి సోదరుల అక్రమాలపై గళమెత్తారన్నారు. జాకీ పరిశ్రమ వెనక్కు వెళ్లిపోవడం, మట్టి మాఫియా గురించి ఆయన చేసిన ప్రసంగాలు ప్రజల్ని ఎంతో ఆలోచింపజేశాయన్నారు. ఒక్క జూమ్ కాల్‌తోనే ఆర్సెలార్ మిట్టల్ అండ్ నిప్పాన స్టీలు కంపెనీతో మాట్లాడి రాష్ట్రానికి రూ.1.46 లక్షల కోట్ల పెట్టుబడులను తీసుకొచ్చిన ఘనత నారా లోకేష్‌కు దక్కిందన్నారు. సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ పడుతున్న తపన చూస్తుంటే.. రాష్ట్రానికి బంగారు భవిషత్ కళ్ల ముందే కనిపిస్తోందని ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు.

# టెన్త్‌లో నూరుశాతం ఫలితాలు సాధించాలి: మంత్రి సవిత



మంగళవారం మంత్రి సవితను సత్కరిస్తున్నన ఎంజేపీ గురుకుల పాఠశాల ఉద్యోగుల అసోసియేషన్ ప్రతినిధులు

**విజయవాడ.జనవరి 28,ప్రభాతవార్తప్రతినిధి:** వెనుకబడిన తరగతుల సంక్షేమ వసతి గృహాలు, ఆశ్రమ పాఠశాలల విద్యార్థులు ఈ ఏడాది పదవ తరగతి ఫలితాల్లో అద్భుతాలు సాధించాలని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత ఆదేశించారు. కార్పొరేట్‌కు ధీటుగా రాబోయే పదో తరగతి పరీక్షల్లో వంద శాతం ఫలితాలు సాధించాలన్నారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో మంత్రి సవితను ఎంజేపీ గురుకుల పాఠశాల ఉద్యోగుల అసోసియేషన్ ప్రతినిధులు కలిశారు. పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకొచ్చి, వాటి పరిష్కారానికి కృషి చేయాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సవిత స్పందిస్తూ, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రాబోయే పదో తరగతి పరీక్షలను దృష్టిలో పెట్టుకుని విద్యార్థుల సన్నద్ధతతోపాటు అన్ని సబ్జెక్టుల్లోనూ పాఠాలు రివిజన్ ప్రారంభమైందా? అని అడిగి తెలుసుకున్నారు. రాబోయే నెల రోజుల ఎంతో కీలకమని, విద్యార్థుల విద్యా ప్రగతిపై అధ్యాపకులకు ఇప్పటికే ఒక అవగాహన కలిగి ఉంటాలని, సబ్జెక్టుల వారీగా వెనుకబడిన విద్యార్థులను గుర్తించి, ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు. పరీక్షల పేరుతో మానసిక ఒత్తిడికి గురి చేయొద్దన్నారు. సీఎం చంద్రబాబునాయుడు ఎంజేపీ స్కూళ్లు, హాస్టళ్ల విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారన్నారు. గత ప్రభుత్వం పెట్టిన అన్ని రకాల బకాయిలు చెల్లించిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంజేపీ గురుకుల పాఠశాల ఉద్యోగుల అసోసియేషన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# భారతదేశ ఆరోగ్యాన్ని దెబ్బతీసిన హరిత విప్లవం

## ప్రస్తుత విధానాలతో రూ.14లక్షల కోట్లు విదేశాలకు

## ప్రకృతి వ్యవసాయం ఇక సుభాష్ పాలేకర్ క్రిషిగా నామకరణం

## రైతు సదస్సులో పద్మశ్రీ సుభాష్ పాలేకర్

**తిరుపతి విద్య, జనవరి 28 ప్రభాత వార్త:** దిగుబడి పెంచడమే లక్ష్యంగా ఏర్పడిన హరిత విప్లవం భారత దేశ ఆరోగ్యాన్ని దెబ్బతీసిందని వ్యవసాయ శాస్త్ర వేత్త, పద్మశ్రీ సుభాష్ పాలేకర్ ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం ఎస్వీయూ శ్రీనివాస ఆడిటోరియంలో సుభాష్ పాలేకర్ క్రిషి వ్యవసాయ విధానంపై జరిగిన రైతు జాతీయ అవగాహన సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ హరిత విప్లవంతో రసాయన, క్రిమిసంహార మందులు వ్యవసాయ ఉత్పత్తుల ద్వారా మానవాళిని చేరి శరీరాన్ని దహించి వేస్తోందన్నారు. వ్యవసాయ విధానాలకు ఉపయోగించే పనిముట్ల నుంచి ట్రాక్టర్లు,ఇతర వ్యవసాయ యంత్రాల లావాదేవీలతో ఒక గ్రామం నుంచి సరాసరి రెండు కోట్లు చొప్పున ఏడాదికి భారతదేశం నుంచి 14 లక్షలు కోట్లు విదేశాలకు వెళుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. జన్యుపరమైన వంగడాల వలన వాతావరణంలో నైట్రోజన్ పెరిగి, ఆక్సిజన్‌తో సమ్మిళితమై గ్రీన్ హౌస్ ఎఫెక్ట్ ఏర్పడతుండటం బాధాకరమన్నారు. దీంతో వాతావరణంలో పెను మార్పులు సంభవించి వరదలకు,కరువు కాటకాలకు కారణమవుతుందన్నారు. కలుషితవాయువులు ఓజోన్ పొరను దెబ్బతీసి, ఓజోన్ రంధ్రాల ద్వారా అల్ట్రా వైలెట్ కిరణాలు వ్యవసాయ ఉత్పత్తిలలో సత్తువని నాశనం చేస్తున్నాయని చెప్పారు. దీనికి పరిష్కారం మూడు లేయర్లు,అయిదు లేయర్ల పంట విధానం,గో ఆధారిత పాంచగవ్య సహజ ఎరువుల వాడకమే శరణ్యమన్నారు.క్రిమి సంహారక ఎరువుల వాడకాన్ని తగ్గించి, వాతావరణం కలుషితాన్ని కట్టడి చేస్తూ,విదేశీ వ్యవసాయ పనిముట్ల వాడకాన్ని తగ్గిస్తూ,ఉపాధి అవకాశాలను కల్పిస్తూ, విదేశీ మారక ద్రవ్య విలువలు పెంచేందుకు ఎస్పీకే పద్ధతులు ఉత్తమమైందన్నారు. అనంతరం సదస్సుకు హాజరైన రైతులు ప్రకృతి వ్యవసాయాన్ని ఇక నుంచి సుభాష్ పాలేకర్ కృషి వ్యవసాయంగా నామకరణం చేస్తూ పెద్ద ఎత్తున నినదించారు.ఈ కార్యక్రమంలో వీసీ అప్పారావు, ఎమ్మెల్యే మురళీ మోహన్,శ్యాప్ చైర్మన్ రవినాయుడు, రిజిస్ట్రార్ భూపతినాయుడు,ఆర్గనైజర్ డాక్టర్ పత్తిపాటి హరికృష్ణ,సేవ్ సంస్థ ప్రతినిధి విజయ రామ్, ప్రిన్సిపాల్స్ సుధారాణి, శ్రీనివాస్,నరసయ్య, వోర్డ్ ప్రతినిధి గంగాధరం, సుమారు వెయ్యి మంది రైతులు పాల్గొన్నారు.



మంగళవారం జరిగిన రైతు సదస్సులో మాట్లాడుతున్న పద్మశ్రీ సుభాష్ పాలేకర్

# ప్రధాని మోడీతోనే ఒబిసిలకు న్యాయం

## ఎపి బిసి సంఘం రాష్ట్రాధ్యక్షుడు డా.ఎన్.మారేష్



మంగళవారం విజయవాడలో ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న బిసి సంఘాల నేతలు

**విజయవాడ, జనవరి 28, ప్రభాతవార్త :** స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలైనా రిజర్వేషన్లు లేకపోవడంతో రాజ్యాధికారానికి దూరంగా వున్న బిసిలకు ప్రపంచ దేశాల్లోనే బలమైన నేతగా నిలిచిన ప్రధాని నరేంద్ర మోదీ తోనే ఓబిసిలకు న్యాయం సాధ్యపడుతుందని బిజెపి రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య అన్నారు. మంగళవారం ఆంధ్రప్రదేశ్ బిసి సంఘం ఆధ్వర్యంలో ఏపి బిసి సంఘం రాష్ట్రాధ్యక్షుడు, ఏపి స్టేట్ బిసి కమీషన్ మెంబర్ డా ఎన్ మారేష్ సభాధ్యక్షతన విజయవాడలో జరిగిన బిసి కుల సంఘాల సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన ప్రసంగిస్తూ బిసి బిల్లు సాధించడానికి ఇదే సరైన సమయమని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటి సిఎం పవన్‌కళ్యాణ్ లు ఓబిసిల డిమాండ్లపై కేంద్రాన్ని ఒప్పించి పార్లమెంటులో బిసి బిల్లు పెట్టాలని కోరారు. ప్రధాని నరేంద్ర మోదీ పదవీకాలంలోనే బిసిలకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ ప్రతి ఒక్కరు గల్లి నుండి ఢిల్లీ స్థాయి వరకు ఉద్యమించాలన్నారు. టిడిపి ఎంపి బీద మస్తాన్‌రావ్ మాట్లాడుతూ కేంద్రంలో నిర్ణయాత్మక శక్తిగా వున్న సిఎం చంద్రబాబు నాయుడు తో, డిప్యూటి సిఎం పవన్‌కళ్యాణ్‌తోనూ ఓబిసి సంఘాల సమావేశం ఏర్పాటు చేసి బిసిల డిమాండ్లను చర్చించి పార్లమెంట్లో బిసి బిల్లు సాధనకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎన్‌టిఆర్‌జిల్లా జనసేన అధ్యక్షుడు సామినేని ఉదయభాను మాట్లాడుతూ ఓబిసిల డిమాండ్లకు జనసేన సంపూర్ణమద్దతుందన్నారు. సభాధ్యక్షుడు డా ఎన్ మారేష్ ప్రసంగిస్తూ రాష్ట్రం ప్రస్తుతమున్న ఆర్థికలోటున్న పరిస్థితుల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రానికిఆక్సిజన్ లాంటి వారని ఆయన చొరవ తీసుకుని బిసి బిల్లు పార్లమెంట్లో పెట్టేల కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా కుల సంఘాల నేతలు తమ కులాల్లో ఎదురవుతున్న పలు సమస్యలను ప్రస్తావించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ చిత్రపటానికి కుల సంఘాల నేతలు పాలాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో సంఘ నేతలు టి అర్జునరావు, జక్కా శ్రీనివాస యాదవ్, కోసూరి ప్రహ్లద్, దేరంగుల నాని, బెజవాడ గణేష్, దాసరి శ్యాంసుందర్ శేషు, పీతాని ప్రసాద్, నూకాలమ్మ, రత్నప్రసాద్, అబ్దుల్ కలాం, మద్దులూరు సుభాష్ యాదవ్ తదితర కుల సంఘాల నేతలు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ.10లక్షల విరాళం



ముఖ్యమంత్రి చంద్రబాబుకు రూ.10 లక్షల విరాళం అందిస్తున్న ఆల్ ఇండియా బీఎస్ఎన్ఎల్ పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు

**విజయవాడ.జనవరి28,ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి సహాయ నిధికి ఆల్ ఇండియా బీఎస్ఎన్ఎల్ పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు రూ.10లక్షల విరాళం ఇచ్చారు. విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ నేతృత్వంలో సీఎం చంద్రబాబును ఉండవల్లి నివాసంలో కలిసి రూ.10,46,169చెక్కును అందించారు. సీఎంకు చెక్కును అందజేసిన వారిలో అసోసి యేషన్ ప్రతినిధులు డి.గోపాలకృష్ణ, వరప్రసాద్, తదితరులు ఉన్నారు. గతేడాది విజయవాడలో వచ్చిన వరదల కారణంగా సర్వం కోల్పోయిన బాధితులను ఆదుకునేందుకు తమవంతుగా విరాళంగా ఇచ్చినట్లు వారు తెలిపారు. ఆల్ ఇండియా బీఎస్ఎన్ఎల్ పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రకృతి వైపరీత్యాల సమయంలో బాధ్యతాయుతంగా సహాయక కార్యక్రమాలను అందిస్తుందని వివరించారు.

# మన జీవితం ఇతరుల కోసమే: ఎఫ్ ఎకాలజీ సెంటర్ డైరెక్టర్ మల్లారెడ్డి

**వై.వి.మల్లారెడ్డిని ఘనంగా సన్మానించిన ఆర్‌డిటి ముఖ్యులు అన్నే ఫెర్రర్, మాంఛో ఫెర్రర్, విశాలా ఫెర్రర్**

**అనంతపురం, జనవరి 28 ప్రభాతవార్త బ్యూరో :** మన జీవితం ఇతరుల కోసం జీవించడానికే అని ఆర్‌డిటి వ్యవస్థాపకులు మాంఛో ఫెర్రర్ ఎప్పుడూ చెబుతుండేవారని వారి ఆశయాలు ఆలోచనల మేరకు పనిచేస్తూ సమాజాభివృద్ధికి కృషి చేశానని ఎఫ్ ఎకాలజీ సెంటర్ డైరెక్టర్ వై.వి.మల్లారెడ్డి వెల్లడించారు. ఫాదర్ ఫెర్రర్ కుటుంబం తనకు ఎంతగానో అండగా నిలబడ్డారని జీవించాలనే తపన ఫెర్రర్ వల్లే లభ్యమైందని ఆయన వెల్లడించారు. స్వచ్ఛంద సంస్థల్లో పనిచేసి 50 ఏళ్ళు పూర్తయిన సందర్భంగా ఆర్‌డిటి, ఎఫ్ ఎకాలజీ సంస్థలు సంయుక్తంగా మంగళవారం రాత్రి స్థానిక పంగల్‌రోడ్డు లోని ఆర్‌డిటి స్కూల్‌లో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. వై.వి.మల్లారెడ్డి గత 50 ఏళ్ళలో స్వచ్ఛంద సంస్థల తరపున చేసిన సేవలు, అభివృద్ధి కార్యక్రమాలను గుర్తు చేస్తూ ప్రముఖ వ్యక్తులు రాసిన ఒక పుస్తకాన్ని ఈ సందర్భంగా ఆర్‌డిటి వ్యవస్థాపకుల్లో ఒకరైన అన్నే ఫెర్రర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఓ ప్రధాన దినపత్రిక ప్రధాన సంపాదకులు నాగేశ్వరరావు, ఆర్‌డిటి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు మాంఛో ఫెర్రర్, విశాలా ఫెర్రర్, ఎపి మహిళాభివృద్ధి సొసైటీ వ్యవస్థాపకులు జి.ఎస్.రెడ్డి, స్వచ్ఛంద సంస్థల్లో పనిచేస్తున్న విదేశీ ప్రతినిధులు పాండ్స్, పీటర్, కదలిక ఎడిటర్ ఇమాం తదితరులు పాల్గొన్నారు. ఆర్‌డిటి స్కూల్ ఆడిటోరియంలో జరిగిన ఈ కార్యక్రమానికి పెద్దఎత్తున వివిధ ఎన్‌జీఓ ప్రతినిధులు, అభిమానునలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎ ఎఫ్ ఎకాలజీ సెంటర్ డైరెక్టర్ వై.వి.మల్లారెడ్డి మాట్లాడుతూ చాలా మంది జీవించడం అన్నది సంపాదించడానికి, పిల్లలకు ఆస్తులను కూడబెట్టడం లాంటిదని అనుకుంటుంటారు. అయితే మన జీవితం ఇతరుల కోసజం జీవించడానికే అని ఫాదర్ ఫెర్రర్ చెప్పడంతో పాటు ఆచరణలో చేసి చూపించారన్నారు. ఫాదర్ ఫెర్రర్ వల్లే నాలో మానవత్వం మొగ్గ తొడిగిందన్నారు. ఫాదర్ ఫెర్రర్‌తో కలసి వై.వి.మల్లారెడ్డి, డోరిన్‌రెడ్డి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశారని సంస్థ ప్రగతికి కృషి చేశారని ఒక కుటుంబంలా మెలిగామని జిల్లాలో మల్లారెడ్డి సేవలు అభినందనీయమని వారు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో మానవతా రక్తదాతల బృందం కన్వీనర్ అమర్‌నాథరెడ్డి, ఎస్.ఎం.భాషా, డాక్టర్ గేయానంద్, డాక్టర్ ప్రసూన, డాక్టర్ రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# అరకు పండుగ నిర్వహణ కోసం రూ.కోటి విడుదల

**విజయవాడ.జనవరి28,ప్రభాతవార్తప్రతినిధి:** అరకు వెళ్లే పర్యాటకులకు ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. అరకులో గిరిజన పండుగ చలి నిర్వహణ కోసం రూ.కోటి మంజూరు చేస్తూ పర్యాటక శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. జనవరి 31 నుంచి ఫిబ్రవరి 2 తేదీ వరకూ అరకు గిరిజన పండుగ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని ఆదేశించింది. శీతా కాలంలో మంచు మెలి ముసుగు అరకుకు కొత్త సొగసులు పంచుతుంది.ప్రకృతి అందాలను చూడటానికి పర్యాటకులు ఎక్కడెక్కడి నుంచో వస్తుంటారు. శీతాకాలంలో అరకు లోయ అందాలు కనువిందు చూస్తుంటాయి. అయితే వీటిని చూసి సందర్శకులు మైమరిచిపోతుంటారు. అలాంటి వారి కోసం ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఐదేళ్ల తర్వాత మళ్లీ అరకు ఉత్సవ్ నిర్వహించడానికి ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. అరకు ఉత్సవ్ 2025 పేరిట ఇప్పటికే ప్రభుత్వం ఏర్పాట్లు చేపట్టింది. అరకులో చలి పండుగతో పాటు ఫిబ్రవరి 23 తేదీ నుంచి 25 తేదీ వరకూ మారేడుమిల్లిలో పర్యాటక కార్యక్రమాలు నిర్వహించేందుకు అల్లూరి జిల్లా కలెక్టర్ అనుమతి కోరారు. ఈ మేరకు అరకు గిరిజన పండుగ నిర్వహించేందుకు అనుమతి ఇస్తూ ప్రభుత్వం కోటి రూపాయలు మంజూరు చేసింది. పులికాట్ సరస్సుకు వచ్చే ఫ్లెమింగో పక్షుల సందర్శన కోసం ప్రతి ఏడాది నిర్వహించే ఫ్లెమింగో ఫెస్టివల్ కోసం కూడా రూ.కోటి మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

# వరదల కారణంగా దెబ్బతిన్న ఆటోలకు రూ.20వేలకు పరిహారం పెంపు

**విజయవాడ.జనవరి28,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడలో 2024 ఆగస్టు సెప్టెంబర్ నెలల్లో వచ్చిన వరదల కారణంగా దెబ్బతిన్న ఆటోలకు పరిహారాన్ని ప్రభుత్వం పెంచింది. వరదనీటిలో మునిగి పాడైన ఆటోలకు రూ.10 వేల నుంచి 20 వేలకు పరిహారం పెంచింది. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు పరిహారం పెంచుతూ రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోదియా ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో దెబ్బతిన్న ఆటో రిక్షాలకు 10 వేలు చెల్లించాలని నిర్ణయించారు. ఉదారంగా వ్యవహరించాలని సీఎం చంద్రబాబు సూచనల మేరకు పరిహారం 20 వేల చొప్పున పెంచుతూ ఆదేశాలు జారీ చేశారు. ఎస్డీఆర్ఎఫ్ నిబంధనల మేరకు 5000 రూపాయలు మాత్రమే పరిహారం ఇవ్వాల్సి ఉంది. నిబంధనలు పక్కన పెట్టి బాధితుల పట్ల ఉదారంగా వ్యవహరించాలని సీఎం చంద్రబాబు ఆదేశాలు ఇచ్చారు. దీంతో ఒక్కో ఆటో రిక్షాకు పరిహారాన్ని 20 వేలకు పెంపుదల చేస్తూ రెవెన్యూ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది.

# తులసి బాబును ప్రశ్నిస్తున్న పోలీసులు

## మిగిలిన ఐదుగురు ఎవరు..? పోలీసులతో గొడవపడే ధైర్యం ఎక్కడిదంటూ విచారణ

**ఒంగోలు, ప్రభాతవార్త:** డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణమరాజుపై కస్టోడియల్ టార్చర్ కేసులో నిందితుడు కామేపల్లి తులసి బాబును ఒంగోలు ఎస్పీ ఏఆర్ దామోదర్ ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం నుంచి పోలీసులు విచారిస్తున్నారు. ఒక సామాన్యుడు అయిన తులసిబాబు సీబీడీజీని ఎలా కలిసేవారని, ఆయన హోదా ఏమిటని పోలీసులు తెలుసుకుంటున్నారు. అదే సమయంలో పోలీసులు విచారణకు రమ్మంటే ఎస్పీ కార్యాలయం ముందు గొడవ పడేంత ధైర్యం ఎక్కడి నుంచి వచ్చిందని ప్రశ్నించినట్లు తెలుస్తోంది. రఘురామ కృష్ణమరాజు కస్టోడియల్ టార్చర్ కేసులో కీలక విషయాలు తెలుసుకునేందుకు పోలీసులు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. కేసులో కీలక నిందితుడికి అనుమానిస్తున్న గుడివాడ టీడీపీ నేత కామేపల్లి తులసిబాబును కస్టడిలోకి తీసుకున్న పోలీసులు పలు ప్రశ్నలు వేస్తూ సమాధానాలు రాబడుతున్నట్లు తెలుస్తోంది. రఘురామకృష్ణమరాజు గుండెలపై కూర్చొని ఎందుకు కొట్టావ్ ఎలా కొట్టే సమయంలో వీడియో ఎందుకు తీయించావ్, ఆ వీడియోను ఎవరికి చూపించావ్ వంటి విషయాలను పోలీసులు అడిగినట్లు సమాచారం. అదే విధంగా రఘురామకృష్ణమరాజును కొట్టాల్సిన అవసరం ఏమిటి, రఘురామ కేసులో ఇన్వాల్ అవ్వాల్సిన అవసరం ఎందుకు వచ్చిందనే విషయాలపై పోలీసులు ప్రశ్నిస్తున్నట్లు సమాచారం. అప్పటి సీఐడీ చీఫ్ సునీల్ కుమార్‌తో ఎటువంటి సబంధాలు ఉన్నాయి. ఆయనను కలవాలంటే ఎలాంటి అపాయింట్‌మెంట్ లేకుండా నేరుగా ఎలా కలిసేవాడివి, దాడి చేసే సమయంలో రఘురామ గదిలో ఉన్న ఐదుగురు ఎవ్వరు, ముసుగులు వేసుకుని దాడి చేసిన వారి పేర్లు ఏమిటి, ఎవ్వరెవ్వరూ ఆ గదిలోకి వచ్చి వెళ్లారు. ఎన్ని సార్లు తలుపులు మూసి తెరిశారు. వంటి విషయాలను కూపి లాగినట్లు తెలుస్తోంది. అయితే పోలీసులు అడిగిన అన్ని ప్రశ్నలకు నాకు తెలియదు, సంబంధం లేదన్న మాటే తులసిబాబు నోట చెప్పున్నట్లు ప్రచారం జరుగుతుంది. వైసీపీ ప్రభుత్వంలో సీఐడీ చీఫ్ గా పనిచేసిన డీవీ సునీల్‌కుమార్‌కు కామేపల్లి తులసిబాబు ప్రధాన అనుచరుడిగా పోలీసులు చెప్తున్నారు. ఆయన ప్రోద్బలంతోనే 2021 మే 14 సీఐడీ కస్టడిలో ఉన్న తనపై తులసిబాబు దాడి చేశాడని,గుండెలపై కూర్చొన్నాడని, పిడిగుద్దులతో అంతమొందించేందుకు ప్రయత్నించాడని డిప్యూటీస్పీకర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

### ఫోన్ ట్యాపింగ్ కేసు..

## అదనపు ఎస్పీ తిరుపతన్న చంచల్‌గూడ జైలు నుంచి విడుదల

**హైదరాబాద్, (సైదాబాద్) జనవరి 28, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితుడుగా అరెస్టయి పది నెలల పాటు చంచల్‌గూడ జైల్లో రిమాండు ఖైదీగా వున్న అదనపు ఎస్పీ తిరుపతన్న మంగళవారం సాయంత్రం విడుదలయ్యారు. సోమవారం నాడు తిరుపతన్నకు సుప్రీం కోర్టు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేయడం తెలిసిందే. దీనికి సంబంధించిన వ్యవహారాలు సోమవారం సాయంత్రం ఢిల్లీలో పూర్తవగా బెయిల్ పత్రాలు మంగళవారం మధ్యాహ్నం చంచల్‌గూడ జైలు అధికారులకు అందాయి. దీని తరువాత నిబంధనల మేరకు విడుదల చేసే రిమాండు ఖైదీలకు జైలు అధికారులు చేసే సూచనల తరువాత సాయం త్రం 6.45 గంటల సమయంలో తిరుపతన్నను విడుదల చేశారు.

కాగా జైలు నుంచి బయటకు వచ్చిన తరువాత తిరుపతన్న తన కుటుంబ సభ్యులను హత్తుకుని బావోద్వేగానికి లోనయ్యారు. అనంతరం వారితో కలిసి కారులో వెళ్లిపోయారు. ఈ సందర్భంగా ఆయనతో మాట్లాడేందుకు మీడియా ప్రయత్నించగా అందుకు నిరాకరించారు.

## మాజీమంత్రి హరీశ్‌రావుకు హైకోర్టులో ఊరట

**హైదరాబాద్, జనవరి 28, ప్రభాతవార్త:** కాంగ్రెస్ నేత చక్రధర్ గౌడ్ ఫిర్యాదు మేరకు పంజాగుట్ట పోలీసు స్టేషన్‌లో నమోదైన ఫోన్ ట్యాపింగ్ కేసులో బిఆర్ఎస్ నేత హరీష్ రావుకు హైకోర్టులో మరోసారి ఊరట లభించింది. ఈ కేసులో హరీష్ రావును ఫిబ్రవరి ఐదవ తేదీ వరకు అరెస్టు చేయ రాదని హైకోర్టు మంగళవారం పోలీ సులను ఆదేశించింది. ఈ కేసుపై ఇదివరకు ఇచ్చిన స్టేపై హైకోర్టులో మంగళవారం విచారణ జరిగింది. ఈ సందర్భంగా అటు హరీష్ రావు తరపు న్యాయవాదులు ఇ టు పోలీసుల తరపు న్యాయవాదులు తమ తమ వాదనలు వినిపించారు. తనపై నమోదైన కేసును కొట్టి వేయాలని హరీష్ రావు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయడ ం తెలిసిందే. ఇదే సమయంలో హరీష్ రావును అరెస్టు చేయాలని ఆయనపై ఫిర్యాదు చేసిన చక్రధర్ గౌడ్ కోరారు. ఈ కేసులో ఎ1గా హరీష్ రావు ఎ2గా టాస్క్‌ఫో ర్స్ మాజీ డిసిపి రాధాకిషన్ రావు నిందితులుగా వున్నారు. దీనిపై ఇప్పటికే ఇచ్చిన స్టేను హైకోర్టు మరోసారి పొడిగించింది. ఫిబ్రవరి ఐదవ తేదీన ఈ కేసుపై తన వా దనలు వినిపిస్తానని పిపి హైకోర్టుకు వెల్లడించడంతో అప్పటి వరకు హరీష్ రావును అరెస్టు చేయరాదని పేర్కొన్న హైకోర్టు దీనిపై విచారణను అదే రోజుకు వాయిదా వేసింది.

## మల్లన్న ఆలయ ఆవరణలో అఘోరి కత్తితో హల్చల్



కత్తితో హల్చల్ చేస్తున్న లేడీ అఘోరి

**కొమురవెల్లి, జనవరి 28, ప్రభాతవార్త :** సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండల కేంద్రంలోని కొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవాలయం ఆవరణలో మంగళవారం మహిళ అఘోరి కత్తితో హల్చల్ చేశారు. ఆమె తన వెంట తెచ్చుకున్న కత్తితో పలువురిపై దాడి చేసింది. ఆలయ ప్రధాన ద్వారం నుంచి దర్శనం కల్పించాలని ఆమె కోరగా బట్టలు వేసుకొని రావాలని అధికారులు చెప్పినట్లు తెలిసింది. దీంతో ఆగ్రహించిన అఘోరి పలువురిపై దాడి చేసింది. ఇద్దరి భక్తులకు స్వల్పగాయాలయ్యాయి. అనంతరం మీడియా కవర్ చేయడానికి వెళ్లిన జర్నలిస్టుల ఫోన్లు సైతం పగిలిపోయాయి. ధర్మకర్త మండలి సభ్యుడు లింగంపల్లి శ్రీనివాస్ పోలీ సుల బందోబస్తు మధ్య దర్శనం కల్పించడంతో అఘోరి వెను దిరిగిపోయారు. దీంతో ఆలయ అధికారులు, పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు.

## ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య

**హన్మకొండబ్యూరో, జనవరి 28, ప్రభాతవార్త:** గోపాలపురం పరిధిలో ఇంటర్ చదువుతున్న విద్యార్థిని మంగళవారం తన స్నేహితుడితో మాట్లా డుతున్న సమయంలో అప్పుడే ఇంటికి వచ్చిన తండ్రిని చూసిన అబ్బా యి బయటికి పరుగుతీసాడు. అతడిని అమ్మాయి తండ్రి వెంబ డించాడు. అదే సమయంలో అమ్మాయి ఏమి అనుకుందో ఏమో వెంటనే ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. విషయం తెలుసుకున్న కెయు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. హన్మకొండ జిల్లా కేంద్రంలో మంగళవారం మధ్యాహ్నం జరిగిన ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య సంఘటన అందరినీ కలచివేసింది. అయ్యో పాపం బిడ్డ అంటూ చలించనివారు లేరు. కాసేపు ఆగితే అనర్థం జరగకపోవచ్చు ఏమో అని అంటున్నారు.

## పెండింగ్ ఫీజుల కోసం రేపు బిసి విద్యార్థుల సమర శంఖారావం

### బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్

**హైదరాబాద్, జనవరి 28, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మూడు సంవత్స రాలుగా పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని బీసీ సంక్షేమ సంఘం డిమాండ్ చేసింది. పెండింగ్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 30న విద్యార్థుల సమర శంఖారావం నిర్వహిస్తున్నట్టు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. రాష్ట్రంలోని ప్రైవేటు యూనివర్సిటీల్లో కూడా బీసీ, ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఉన్నత విద్యను అభ్యసించే బీసీ, ఎస్సీ, ఎస్టీ, ఈబీసీ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, ఫీజు బకాయిలు విడుదల చేయకుండా ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతుందని మండిపడ్డారు.

## ఎసిబి వలలో తిరుమలగిరి ఎస్సై, కానిస్టేబుల్

**తిరుమలగిరి, జనవరి 28, ప్రభాతవార్త:** సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మండలం పోలీస్ ఎస్ఐ వి సురేష్ కాని స్టేబుల్ నాగరాజు, ఎసిబి వలలో మంగళవారం చిక్కుకు న్నారు. ఈ నెల 12న పిడిఎస్ బియ్యంతో వెళ్తున్న డిసి ఎంను తిరుమలగిరి పోలీసులు పట్టుకున్నారు. పట్టు బడినవారు సిద్దిపేట జిల్లా వడ్డేపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ చంద్రశేఖర్ పేరు కూడా చెప్పడంతో అత నికి సంబంధం లేకున్నా కూడా అతనిపై కేసు చేస్తామని ఎస్సై సురేష్ బెదరించి దూషించాడు. పట్టుబడిన డిసి ఎం విషయంలో సంబంధంలేని వ్యక్తి చంద్రశేఖర్‌పై కేసు నమోదు చేస్తామని బెదిరించడంతో ఎస్సైతో బేరం కుదు ర్చుకొని రూ. 3,00,000 డిమాండ్ చేయగా. సరేనని ఒప్పందం చేసుసుకొని ఈ నెల 25న తొర్రూర్ రోడ్డులోని శ్రీసాయి ఫిల్లింగ్‌స్టేషన్ ఖాతాకు ఫోన్‌పే ద్వారా ఎస్సై సురేష్‌కు రూ.30,000 లంచం ఇచ్చాడు. 28న రూ. 70,000 రూపాయలు ఎస్సైకి ఇవ్వడానికి వచ్చి ఎసిబికి సమాచారం అందించారు. ఫిర్యాదుదారు నుండి 70000 తీసుకుంటుండగా ఎస్ఐ సురేష్‌ను, కానిస్టేబుల్ నాగ రాజును పట్టుకున్నారు. ఏ సంబంధం లేకున్నా లంచం తీసుకున్నారని ఆయన ఆరోపించారు. రూ.70,000 లంచం స్వాధీనం చేసుకున్నారు. కళంకిత లంచంతో సం బంధం ఉన్న ఎస్సై సురేష్, కానిస్టేబుల్ నాగరాజు రెండు చేతివేళ్ల రసాయన పరీక్షలో సానుకూల ఫలితాలు వచ్చాయి. ఫోన్‌పే ద్వారా రూ.10,000 లంచం తన స్వంత ఖాతాకు డిమాండ్ చేసి స్వీకరించాడు. లంచం మొత్తం రూ. 1,40,000 నిందితుడు ఎస్ఐ సురేష్‌కు ఒక లక్ష రూపాయలు, కాని స్టేబుల్ నాగరాజుకు రూ. 40000లు బాధితుల నుండి తీసుకున్నట్లు నిందితులు అంగీకరించారు. ఎస్సై సురేష్ కానిస్టేబుల్ నాగరాజులను అరెస్టుచేసి ఎసిబి ప్రత్యేక న్యాయమూర్తి, నాంపల్లి, హైదరాబాద్‌లో కేసు విచారణ నిమిత్తం హాజరు




పరుస్తున్నామని ఎసిబి అధికారులు తెలిపారు. ఈ ఆప రేషన్లు ఎసిబి డిఎస్పి జగదీష్‌చందర్, సిఐలు వెంకట్రావు, రామారావు, సిబ్బంది శ్రీధర్, నరేష్, సంపత్ మొత్తం 17మంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో ప్రిప్రైమరీ!

### వచ్చే యేడాది నుంచి ప్రారంభించే అవకాశం

### మహిళా, శిశు సంక్షేమ శాఖతో పాఠశాల విద్య అధికారుల సమాలోచనలు

**హైదరాబాద్, జనవరి 28, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రాథమిక పాఠశాలల్లో ప్రీప్రైమరీ క్లాసులను ప్రారంభించేందుకు పాఠశాల విద్య శాఖ చర్యలు ప్రారంభించింది. వచ్చే ఏడాది 2025-26 విద్యా సంవత్సరం నుంచి ప్రారంభించడానికి కసరత్తు చేస్తోంది. ఇందుకు సంబంధించి మహిళా, శిశు సంక్షేమ శాఖతో పాఠశాల విద్య అధికారులు సమాలోచనలు జరుపుతున్నారు. ఇరు శాఖల అధికారులు చర్చించిన అనంతరం సాధ్యాసాధ్యాలను ప్రభుత్వానికి నివేదిక రూపంలో సమర్పించనున్నారు. వచ్చే ఏడాది నుంచే ప్రారంభించే అవకాశాలను పరిశీలిస్తున్నట్టు తెలుస్తోంది. గత కొద్ది సంవత్సరాలుగా ప్రభుత్వ పాఠశాలల్లో కూడా ప్రీప్రైమరీని ప్రారంభించాలని భావిస్తున్నప్పటికీ.. అందుకు సంబంధించి ఎలా ప్రారంభించాలనే అంశాలను పరిశీలిస్తూ వస్తున్నారు. అయితే ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీప్రైమరీ లేకపోవడంతో ప్రైవేటు పాఠశాలల్లో చేరుతున్నారు. అలా ప్రీప్రైమరీలో చేరిన తరువాత ఎల్‌కేజీ, యూకేజీ ఆ తరువాత 1వ తరగతిలో కొనసాగుతున్నారు. దీంతో 1వ తరగతిలో చేరే వారిలో ఎక్కువ మంది ప్రైవేటు పాఠశాలల్లో ఉంటుండగా.. ప్రభుత్వ పాఠశాలల్లో లక్ష మంది కూడా చేరడం లేదు. దీంతో ప్రభుత్వ పాఠశాలల్లో కూడా ప్రీప్రైమరీ క్లాసులను ప్రారంభిస్తే ప్రభుత్వ పాఠశాలల్లో కూడా చేరే విద్యార్థుల సంఖ్య పెరుగుతోందని పాఠశాల విద్య శాఖ అధికారులు భావిస్తున్నారు. అయితే ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో ప్రీప్రైమరీని ప్రారంభించాలంటే అందుకు తగ్గట్టుగా మహిళా, శిశు సంక్షేమ శాఖతో సమన్వయం చేసుకొని .. అంగన్‌వాడీలతో సమన్వయం చేసుకొని ముందుకు సాగాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలోనే అంగన్‌వాడీల్లోని పిల్లల వివరాలను తీసుకొని మహిళా, శిశు సంక్షేమ శాఖతో సమన్వయం చేసుకొని రాష్ట్రంలో ఉన్న సుమారు 14వేల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో ప్రీప్రైమరీని ప్రారంభించేలా పాఠశాల విద్య శాఖ కసరత్తు చేస్తోంది. ప్రస్తుతం 1వ తరగతిలో రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో లక్ష లోపు ఉంటుండగా.. ప్రైవేటు పాఠశాలల్లో 3.50 లక్షల నుంచి 4 లక్షల వరకు ఉంటున్నారు.

# ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక సరఫరాపై అధ్యయనం

### నలుగురు ఉన్నతాధికారులతో కమిటీ

### వారంలోపు నివేదిక సమర్పించాలి : సీఎం రేవంత్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి28:** ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక ఏవిధంగా సరఫరా చేయాలనే దానిపై అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆదేశించారు. అధ్యయన కమిటీ సభ్యులుగా రాష్ట్ర ఆర్థిక శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి రామకృష్ణారావు, గనుల శాఖ ముఖ్య కార్యదర్శి ఎన్.శ్రీధర్, ఫ్లాగ్‌షిప్ ప్రోగ్రామ్స్ కమిషనర్ శశాంక, టీజీ ఎండీసీ మేనేజింగ్ డైరెక్టర్ సుశీల్ కుమార్‌లను నియమించారు. ఈ కమిటీ వారంలోపు తమ అధ్యయనాన్ని పూర్తి చేసి సమగ్ర విధివిధానాలతో నివేదిక సమర్పించాలని సీఎం ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక సరఫరా... గనుల శాఖపై రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి మంగళవారం సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో పెద్ద సంఖ్యలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రారంభించనున్న నేపథ్యంలో లబ్ధిదారులకు ఇసుక ఏవిధం గా సరఫరా చేయాలనే దానిపై సమగ్రంగా అధ్యయ నం చేయాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. రాష్ట్రంలో ఏటేటా నిర్మాణాలు పెరుగుతున్నా ఇసుక నుంచి ప్రభుత్వానికి ఆదాయం ఆశించినంత రావడం లేదని, అదే సమయంలో వినియోగదారులు ఎక్కువ ధరకే ఇసుక కొనుగోలు చేయాల్సి వస్తోందని సీఎం అన్నారు. వినియోగదారులకు తక్కువ ధరకే ఇసుక దక్కేలా చూడాలని.. అదే సమయంలో ప్రభుత్వానికి ఆదాయం పెరిగేలా చూడాలని సీఎం రేవంత్ రెడ్డి సూచిం చారు. ఇసుక మాఫియాను అరికట్టేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశించారు. మేజర్, మైనర్ ఖనిజాల గనులకు వేసిన జరిమానాలు వసూళ్లు కాకపోవడంపైనా అధికారులను సీఎం ప్రశ్నించారు. మేజర్, మైనర్ ఖనిజ విధానంపై సమగ్రంగా అధ్యయనం చేసి రెండు వారాల్లో నివేదిక సమర్పించాలని అధ్యయన కమిటీని సీఎం ఆదేశించారు. సమీక్షలో రాష్ట్ర గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ముఖ్యమంత్రి ముఖ్య కార్యదర్శి వి.శేషాద్రి, ముఖ్యమంత్రి కార్యదర్శి మాణిక్ రాజ్ పాల్గొన్నారు.

## జిఆర్ఎంబి మెంబర్ సెక్రటరీని తొలగించండి

### సిడబ్ల్యుసికి తెలంగాణ ఇఎన్‌సి అనిల్‌కుమార్ సిఫార్సు

**హైదరాబాద్,జనవరి 28,ప్రభాతవార్త:** గోదావరి నది మేనేజ్‌మెంట్ బోర్డు మెంబర్ సెక్రటీ అళంగేషన్ ఉద్యోగులను మానసికంగా వేధిస్తున్నారని ఆయనను వెంటనే తొలగించాలని సెంట్రల్ వాటర్ కమీషన్ చైర్మన్‌కు ఇఎన్‌సి జనరల్ అనిల్‌కుమార్ సిఫార్సు చేశారు. జలసౌధలోని జిఆర్ఎంబి లో పనిచేసే మహిళా ఉద్యోగుల పట్ల ఆయన ప్రవర్తన సరిగాలేదని జిఆర్ఎంబిచైర్మన్‌కు, ఇఎన్‌సికి కొంత మంది ఉద్యోగులు ఫిర్యాదు చేశారు. జిఆర్ఎంబి చైర్మన్ వివరణకోరగా అళంగేషన్ కూడా తాను వర్క్ చేయాలని మాత్రమే ఒత్తిడి చేస్తున్నానని ఏలాంటి ఇతరత్రా ఒత్తిడిలకు గురిచేయడంలేదని పదిపేజిల వివరణతో కూడి లేఖ ఇచ్చినట్లు తెలిసింది. అయితే జిఆర్ఎంబి సెక్రటరీని తొలగించాలని సిడబ్యుసికి ఇఎన్‌సి అనిల్‌కుమార్ లేఖరాయడంతో ప్రాధాన్యత ఏర్పడింది. జిఆర్ఎంబిలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ నుంచి వివిధకేడర్‌లో నీటిపారుదలశాఖ ఉద్యోగులు డిప్యూటేషన్‌పై పనిచేస్తూ ఉంటారు. ఇక్కడి ఉద్యోగులను బాడీషేమింగ్ చేస్తూ ఆయన వ్యాఖ్యలుచేయడం పరిపాటైందని మహిళా ఉద్యోగులు లేఖలోఫిర్యాదు చేశారు. న్యూఢిల్లీకి బదిలీపై వెళ్తుతున్న ఓ మహిళా ఉద్యోగిని వీడ్కోలు సమావేశంలో శరీ రాకృతిపై కూడా అభ్యంతరకరమైన వ్యాఖ్యలు చేశా రని ఈ సందర్భంగా కొంత మంది ఉద్యోగులు ఆగ్రహం వ్యక్తంచేశారు. మరో ఇంజనీర్‌ను ప్యాన్‌కంటే అధ్వా న్నంగా వ్యవహరిస్తావని అన్నారని ఉద్యోగులు ఆయ న గతంలో చేసిన వ్యాఖ్యలను నెమరేసుకొంటూ వివరిం చారు. ఎపి,తెలంగాణకు చెందిన ఉద్యోగులు ఈ నెల 18న అసభ్య పదజాలలతో నిందిస్తున్నారని మెంబర్ సెక్రటరీపై ఫిర్యాదు చేశారు.బోర్డులో రాష్ట్రం తరుపున పనిచే ఉద్యోగులు గౌరవంగా వేధింపులు లేకుండా పనిచేసే వాతావర్ణంకల్పించాలని వారు ఫిర్యాదులో పేర్కొన్నారు.నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న మెంబర్‌సెక్రటరీపై చర్యలు తీసుకోవాలని జలసౌధలోని ఇంజనీర్లు,మినిస్టీరియల్‌స్టాఫ్ కూడా డిమాండ్‌చేశారు.

## మద్యం మత్తులో అదేపనిగా డయల్ 100కు ఫోన్!

### మందుబాబుకు నాలుగు రోజుల జైలుశిక్ష

**హైదరాబాద్, జనవరి 28, ప్రభాతవార్త:** డయల్ 100.. ఆపదలో వున్న వారిని ఆదుకునేందుకు ఇది ఎంతగా ఉపయోగపడుతుందో తెలిసిందే. కొందరు దీని ని దుర్వినియోగం చేస్తుండడం విదితమే. ఇలాంటి ఘటన నిజామాబాద్ లోని ఆర్మూర్‌లో వెలుగుచూసింది. మద్యంమత్తులో పదేపదే డయల్ 100కు ఫోన్‌చేసి అక్కడి సిబ్బందిని వేధించిన మందుబాబును పోలీసులు అరెస్టుచేసి కోర్టులో హాజరుపరచగా ఇతగాడి విపరీత ధోరణికి ఆగ్రహం చెందిన జడ్జి నాలుగురోజుల జైలుశిక్ష విధించారు. నిజామాబాద్ జిల్లాలోని వేల్పూరు మం డలం పచ్చలనడుకుడకు చెందిన పులి సచిన్ (37) సోమవారం రాత్రి చిత్తుగా మద్యం తాగి రాత్రి 10.30 గంటలకు డయల్ 100కు ఏడుసార్లు ఫోన్‌చేసి వివరాలు అడగ్గానే వెంటనే కట్ చేశాడు. సచిన్ ఆచూకీ తెలుసుకుని మంగళ వారం ఉదయం పోలీసులు అరెస్టుచేసి ఆర్మూర్ సెకండ్‌క్లాస్ మెజిస్ట్రేట్ ఎదుట హాజరుపరచగా సచిన్‌కు న్యాయమూర్తి నాలుగు రోజుల జైలుశిక్ష విధించారు. సచిన్‌ను నేరుగా జిల్లా జైలుకు తరలించారు.

## గోదాములపై సోలార్ ప్యానెళ్లు

### వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**హైదరాబాద్, జనవరి 28, ప్రభాతవార్త:** రాష్ట్రంలో అవసరమైన చోట గోదాములపై సౌర విద్యుత్ ఉత్పత్తి ఏర్పాటుకై తగు చర్యలు తీసుకోవాలని మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. హైదరాబాద్‌లోని సచివాలయంలో మంగళవారం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో 83,075 టన్నుల సోయాబీన్, 990 టన్నులు పెసళ్లను రైతుల నుండి సేకరించడం జరిగిందని వివరించారు. అలాగే ప్రభుత్వ ఏజెన్సీల ద్వారా రాష్ట్రములో కందుల కొనుగోలు చేపట్టడం జరుగుతున్నదని వివరించారు. మార్క్ ఫెడ్ వారు వివిధ జిల్లాలలో 76 కొనుగోలు కేంద్రాలను ప్రతిపాదించి, ప్రస్తుతం 21 కేంద్రాలు ప్రారంభించడం జరిగిందని, మద్ధతు ధర రూ.7,550 కి తమ కందిపంటను అమ్ముకోవాలని కోరారు. ఇక మార్క్ ఫెడ్ ద్వారా 79,000 టన్నుల సామర్థ్యంతో గోదాముల నిర్మాణము జరిగిందని, వాటిని పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని సూచించారు. మార్కుఫెడ్ ద్వారా ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలు, ఆగ్రోస్, రైతు సేవ కేంద్రాల ద్వారా ఎరువుల సరఫరా నిరంతరంగా జరుగుతుందన్నారు. అలాగే ఎరువుల సరఫరాలో ఎక్కడా పొరపాట్లకు తావివ్వకుండా, రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అదేశించారు. డిమాండుకు అనుగుణంగా ఎరువుల నిల్వలు ఉన్నాయని, పంపిణీలో జాగ్రత్త వహించాలన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలు వాటి నిరర్థక ఆస్తులను వినియోగంలోకి తెచ్చేవిధంగా ప్రతిపాదనలు సిద్ధం చేసి, ప్రభుత్వానికి సమర్పించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సెక్రటరి రఘునందన్ రావు, సంచాలకులు గోపి తదితరులు పాల్గొన్నారు.



## హుస్సేన్‌సాగర్ అగ్నిప్రమాద ఘటనలో ఇద్దరు మృతి

### కాలిన తీవ్రగాయాలతో ఒకరు..

### గల్లంతైన ఇంజినీరింగ్ విద్యార్థి మృతదేహం లభ్యం

**హైదరాబాద్, జనవరి 28, ప్రభాతవార్త:** హుస్సేన్‌సాగర్ అగ్నిప్రమాద ఘటనలో ఇద్దరు మృతి చెందారు. తీవ్ర కాలిన గాయాలతో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఒకరు చనిపోగా, హుస్సేన్‌సాగర్‌లో గల్లంతైన ఇంజి నీరింగ్ విద్యార్థి సిల్వేరు అజయ్(21) మృతదేహం లభ్యమైంది. ఆదివారం రాత్రి హుస్సేన్‌సాగర్‌లో బాణసంచా కాల్చేటప్పుడు చోటు చేసుకున్న అగ్నిప్రమాదంలో అజయ్ ఆచూకీ దొరకలేదు. గీతాంజలి ఇంజినీరింగ్ కళాశాలలో అజయ్ బీటెక్ చివరి సంవత్సరం చదువుత న్నాడు. అక్కడే చదుకునే సాయి సందీప్, రాఘవేంద్ర అతడి మిత్రులు. రాఘవేంద్ర గతంలో టపాసులు కొనుగోలు చేసినప్పుడు మణికంఠ అనే వ్యాపారికి డబ్బులు ఇవ్వలేదు. ఆ సొమ్ము ఇచ్చేందుకు మణికంఠకు ఫోన్ చేయగా, ఆయన భారత్‌మాతకు మహాహారతి కార్యక్రమంలో బాణసంచా కాల్చేందుకు హుస్సేన్‌సాగర్ వచ్చినట్లు చెప్పారు. దాంతో అజయ్‌కి చెందిన బైక్‌పై ముగ్గురూ అక్కడికి వెళ్లారు. డబ్బులు ఇచ్చి మణికంఠతోఓ పాటు సాగర్‌లోకి వెళ్లారు.



అజయ్



గణపతి

బాణసంచా కాలుస్తున్న సమయంలో ప్రమాదం జరిగి బోటులో ఉన్న అందరూ చెల్లా చెదురయ్యారు. గాయపడిన సాయి సందీప్, రాఘవేంద్ర అర్థరాత్రి 2 గంటల సమయంలో గాంధీ ఆసుపత్రిలో కలుసుకున్నారు. అజయ్ జాడ తెలియకపోవడంతో పోలీసులు, తల్లిదండ్రులు జానకిరామ్, నాగలక్ష్మికి చెప్పగా, వారు రాత్రి 3.30 గంటలకు సచివాలయ (లేక్) పోలీసులకు ఫిర్యాదు చేశారు. సోమవారం ఉదయం రంగంలోకి దిగిన పోలీసులు, డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్, ఫైర్ సిబ్బంది ఏడు బోట్లపై సాగర్ నీటిలో గాలింపు చేపట్టారు. 45 గంటల పాటు గాలింపు చేపట్టి మంగళవారం సాయంత్రం ట్యాంక్‌బండ్ సమీపంలో అజయ్ మృతదేహాన్ని గుర్తించారు. బాణసంచా పేలుస్తుండగా జరిగిన అగ్ని ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన గణపతి సికింద్రాబాద్ యశోద ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. 80శాతం కాలిన గాయాలతో చికిత్స పొందుతూ గణపతి మంగళవారం మృతిచెందాడు. మృతుడు పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన వ్యక్తిగా గుర్తించారు.

నెక్లెస్ రోడ్లోని పీపుల్స్ ప్లాజా గ్రౌండ్స్‌లో భారతమాత ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన భారతమాతకు మహా హారతి కార్యక్రమం అనంతరం జరిగిన బాణసంచా పేల్చడంలో ఘోర ప్రమాదం చోటుచేసుకున్న సంగతి తెలిసిందే. ఈ కార్యక్రమంలో తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం అనంతరం ఆదివారం రాత్రి హుస్సేన్ సాగర్లో బాణసంచా పేల్చేందుకు రెండు బోట్లలో బాణసంచా సామగ్రిని తీసుకెళ్లారు. టపాసులు పేల్చడం క్రమంలో, నిప్పు రవ్వలు తిరిగి అదే బోట్లపై పడటంతో, బోట్లలోని బాణసంచా పేలిపోయి భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో రెండు బోట్లు పూర్తిగా దగ్ధమయ్యాయి. ప్రమాదం జరిగిన సమయంలో బోట్లలో మొత్తం ఏడుగురు ఉన్నారు. ఈ ప్రమాదంలో గణపతి అనే వ్యక్తి తీవ్రంగా గాయపడిన అనంతరం సికింద్రాబాద్ యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందగా, ఈత రాని అజయ్ హుస్సేన్‌సాగర్‌లో పడి..శవమై తేలాడు. దీంతో అతని తల్లిదండ్రులు కన్నీరుమున్నీరయ్యారు.

## శ్రద్ధావాకర్‌ను మించిన మీర్‌పేట్ మహిళ హత్య ఉదంతం

### తెలుగు రాష్ట్రాల్లో సంచలనం రేపిన నరరూప రాక్షసుడు గురుమూర్తి కిరాతకం

**హైదరాబాద్, జనవరి 28, ప్రభాతవార్త:** దేశ రాజధాని ఢిల్లీలో 2022 మే నెలలో జరిగిన శ్రద్ధావాకర్ అనే యువతి హత్యోదంతం అప్పట్లో దేశ వ్యాప్తంగా సంచలన ం రేపింది. ఆ తరువాత అటువంటి కిరాతక హత్యలు కొన్ని వెలుగు చూశాయి. కానీ వీటన్నింటికంటే ఘోరమైన హత్య శివార్లలోని మీర్‌పేట్‌లో జరిగింది. వెంకట మాధవి అనే 35 ఏళ్ల మహిళను ఆమె భర్త గురుమూర్తి హత్య చేయడంతో పాటు శవాన్ని ముక్కలుగా చేసి వాటిని వేడినీళ్లలో ఉడికించి, ఆనక స్టవ్‌పై మాడిపోయేలా చేసి, ఆ తరువాత మాడిన మాంసాన్ని పౌడర్‌గా మార్చి ఎలాంటి ఆనవాళ్లు లేకుండా దీనిని సమీపం లోని చెరువులో పడవేశాడు. వారం రోజులుగా అనేక మలు పులు తిరుగుతున్న వెంకటమాధవి హత్యపై చివరకు మంగళవారం మిస్టరీ వీడింది. దేశంలో తొలిసారిగా ఒక హత్య కేసులో శవం ఆనవాళ్లు కూడా లేకుండా చేసిన ఘటన ఇదేనని పోలీసులు చెబుతున్నారు. ఈ కేసులో గురుమూర్తిని పోలీసులు అరెస్టు చేశారు. కాగా ఇటువంటి ఘటనలు మనిషిలోని క్రూరత్వాన్ని, భయంకరమైన నేర స్వభావాన్ని, రాక్షసత్వాన్ని బయటపెట్టడం వంటిదని మానసిక నిపుణులు అంటున్నారు.

ఢిల్లీలో 2022 మే నెలలో వెలుగుచూసిన శ్రద్ధావాకర్ హత్యోదంతం ఎంత సంచలనం రేపిందో తెలిసిందే. ఆ యువతి ప్రియుడు ఆమెతో సహ జీవనం చేస్తున్న అఫ్తాబ్ అమీన్ పునావాల ఈ దారుణానికి పాల్పడి పోలీసులకు దొరికిపోయాడు. శ్రద్ధావాకర్ శవాన్ని 35 ముక్కలుగా చేసి ఫ్రిజ్‌లో దాచివుంచి కొన్ని రోజుల పాటు వా టిని కొద్దికొద్దిగా దూరంగా గల అటవీ ప్రాంతంలో పడవేసిన పూనావాలా ఇందులో తనకేమి తెలియదని బుకాయించి చివరకు నేరాన్ని అంగీకరించి అరెస్టయ్యాడు.

ఈ హత్య తరువాత దేశ వ్యాప్తంగా ఇటువంటివి అనేకం జరగడం ఆయా ప్రాంతాల పోలీసులకు సవాల్‌గా మారాయి. ఇటు వంటి ఘటన తెలంగాణలోనూ వెలుగు చూశాయి. ఇందులో మొదటిది 2023 ఫిబ్రవరి నెలలో శివార్లలోని అబ్దుల్లాపూర్ మెట్ ఈ ఘటన జరిగింది. నేనావత్ నవీన్ అనే బిటెక్ విద్యార్థినిని అతని స్నేహి తుడు బిటెక్ విద్యార్థి అయిన హరిహరకృష్ణ ఒక అమ్మాయి విషయంలో తగాదా పడి దారుణంగా చంపాడు. హరిహరకృష్ణ ప్రేమించిన యువతిని నవీన్ కూడా ఇష్టప డడంతో ఇద్దరి మధ్య వివాదం నెలకొంది. దీంతో హరిహరకృష్ణ నవీన్‌ను పార్టీ చేసుకుందామని పిలిచి గొంతు నులిమి హత్య చేశాడు. అనంతరం అతని గుండె, మర్మా ంగాలు, తల, చేతివేళ్లను కత్తితో వేరుచేశాడు. దీని తరువాత వీటిని సెల్‌ఫోన్‌లో చిత్రీకరించి తన ప్రేయసి ఫోన్‌లో పంపాడు.

ఈ క్రూరమైన హత్య సంచలపం రేపిం ది. అతను మొదటిసారిగా హత్యకు పాల్పడగా హత్య తరువాత శరీర భాగాలను పలుచోట్ల పడవేసి వాటి వద్ద కొన్ని గంటల పాటు గడిపాడు కాగా నవీన్‌ను హత్య చేసిన మూడు రోజుల తరువాత అతను పోలీసులకు లొంగిపోయాడు. ఈ హత్య ఇలావుంటే ఎపిలోని పల్నాడు జిల్లా దాచేపల్లిలో ఇటువంటి ఘోరం ఒకటి వెలుగు చూసింది. కోటేశ్వరరావు అనే వ్యక్తిపై పాతకక్షల కారణంగా అదే ప్రాంతానికి చెందిన సైదులు అనే వ్యక్తి తన కుమారుడితో కలిసి వెనుక నుంచి ఇనుపరాడ్లలో తలపై మోది హత్య చేశాడు. అనంతరం కోటేశ్వరరావు శవాన్ని గొడ్డలితో 16 ముక్కలుగా చేసి తమ పొలంలోనే కుప్పగాపోసి, వాటిపై కట్టెలు పేర్చి పెట్రోల్ పోసి దహనం చేశారు. కోటేశ్వరరావు కోసం అతని కుటుంబం ఆరాతీయగా సైదులు పొలంలో మంటలు చూసి అనుమానం వచ్చి వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఈ దారుణం వెలుగు చూసింది. ఈ కేసులో పోలీసులు అందరిని అరెస్టు చేసి జైలుకు తరలించారు. దీని తరువాత నగర శివార్లలోని బాలాపూర్‌లో ఇదే తరహాలో మరో దారుణ హత్య వెలుగు చూసింది. స్థానిక ఉస్మాన్‌నగర్ ప్రాంతానికి చెందిన ఫైజల్ (23) అనే యువకుడు ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగిరాలేదు. అతని తల్లిదం డ్రులు దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసుకుని గాలించసాగారు. పోలీసులు ఓవైపు ఫైజల్ కోసం గాలిస్తుండగానే అతని శవం ఉస్మాన్ నగర్‌కు సమీపంలోని మినార్ కాలనీ సమీపంలో తలలేని మొండెంగా కనిపించింది. ఫైజల్‌ను అతని స్నేహితుడితో పాటు మరికొందరు హత్య చేసినట్లుగా నిర్ధారణ అవడంతో అందరిని అరెస్టు చేశారు.

ఇక తాజా విషయానికి వస్తే మీర్‌పేట్ పరిధిలో గురుమూర్తి అనే మాజీ సైనికుడు తన భార్య వెంకట మాధవిని దారుణంగా హ త్యచేసి శవాన్ని ముక్కలు చేసి, వాటిని వేడినీళ్ల బకెట్‌లో ఉడికించి ఆ తరువాత స్టవ్‌పై మాడిపోయేలా చేశాడు. ఆ తరువాత మాడిపోయిన మాంసం ముద్దలను పౌడ ర్‌గా మార్చి దానిని చెరువులో పడవేశాడు. ఈ తతంగం అంతా కొన్ని గంటల వ్యవధిలోనే అతను పూర్తి చేయడం పోలీసులను సైతం ఆశ్చర్య పరిచింది. హత్య కేసు లో శవం దొరకకుండా చేయడం కోసం గురుమూర్తి వ్యవహరించిన తీరు పోలీసులను షాక్‌కు గురిచేసింది. చివరకు సాంకేతిక అంశాలతో విచారణ చేసిన పోలీసులు ని ందితుడిని పక్కా ఆధారాలతో అరెస్టు చేశారు. ఈ ఆధారాలతోనే నిందితుడికి కఠిన శిక్ష పడేలా చూస్తామని రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు తెలిపారు.

### ఈ తరహా ఘటనలు సమాజానికి చేటు తెస్తాయి : మానసిక నిపుణులు

కాగా శ్రద్ధావాకర్ హత్యోదంతం తరువాత తెలుగు రాష్ట్రాలో వెలుగుచూసిన ఈ తరహా ఘటనలు సమాజానికి ఎంతమాత్రం మంచిది కాదని మానసిక నిపుణులు అంటున్నారు. ఈ తరహా ఘటనలు మనిషిలోని రాక్షసత్వానికి పరాకాష్టగా వారు చెబుతున్నారు. ఈ తరహా ఘటనలపై పోలీసులు ఉక్కుపాదం మోపాలని నిపుణులు కోరుతున్నారు.

29-1pg10.qxd:29-1pg10.qxd 01/01/01 8:33 AM Page 1





# మహిళల అండర్ 19 వరల్డ్ కప్‌లో భారత్ భారీ విజయం


**ఢిల్లీ:** అండర్ 19 మహిళల టీ20 ప్రపంచ కప్ లో భాగంగా స్కాంట్లాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో భారత్ భారీ విజయం సాధించింది. భారత జట్టు ఈ మ్యాచులో 150 పరుగుల భారీ విజయాన్ని అందుకుంది. భారత్, స్కాట్లాండ్ మహిళల జట్ల మధ్య మంగళవారం జరిగిన ఈ మ్యాచ్‌లో భారత ప్లేయర్లు ఓ వైపు బ్యాటుతో, మరోవైపు బాల్‌తో రెచ్చిపోయారు. ఈ మ్యాచ్‌లో మొదట టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకోగా, ఓపెనర్లు గొంగడి త్రిష, కమలిని మొదటి వికెట్ 147 పరుగులు భాగస్వామ్యాన్ని అందించారు. అనంతరం కమలిని 53 పరుగుల వద్ద అవుట్ కాగా, త్రిష స్కాట్లాండ్ బౌలర్లపై విరుచుకుపడింది. 59 బంతులు ఆడి 4 సిక్సర్లు, 13 ఫోర్లతో ఏకంగా 110 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచింది. అలాగే మరో బ్యాటర్ సానిక చాల్కే కూడా 20 బంతుల్లో 29 పరుగులు చేయగా, నిర్ణీత 20 ఓవర్లకు భారత్ 208 పరుగుల భారీ స్కోరు చేసింది. ఈ మ్యాచ్‌లో భారత బౌలర్లు, అయుషి శుక్ల 4 వికెట్లు, వైష్ణవి శర్మ, త్రిష 3 వికెట్లు తీసుకున్నారు. దీంతో స్కాట్ లాండ్ జట్టు 14 ఓవర్లకు 58 పరుగుల వద్ద ఆలౌట్ అయింది. ఫలితంగా భారత జట్టు ఈ మ్యాచ్‌లో 150 పరుగుల విజయాన్ని అందుకుంది.

## మహిళల టెన్నిస్ ర్యాంకింగ్స్‌లో..
# సహజ నం.2
## సుమిత్, బోపన్నలకు షాక్




ఢిల్లీ: రెండు నెలల విరామం తర్వాత తెలంగాణ టెన్నిస్ క్రీడాకారిణి యామలపల్లి సహజ మళ్లీ టాప్-300లోకి దూసుకువచ్చింది. మహిళల టెన్నిస్ సంఘం (డబ్ల్యూటీఏ) తాజా విడుదల చేసిన సింగిల్స్ ర్యాంకింగ్స్‌లో సహజ ఏకంగా 21 స్థానాలు పురోగతి సాధించి 294వ స్థానానికి చేరుకుంది. ప్రస్తుతం డబ్ల్యూటీఏ ర్యాంకింగ్స్‌లో భారత్ నుంచి అత్యుత్తమ ర్యాంక్ సహజదే కావడం విశేషం. ఫలితంగా ఆమె మళ్లీ భారత్ నంబర్ వన్ ప్లేయర్‌గా నిలిచింది. తొమ్మిది స్థానాలు పడిపోయిన అంకిత రైనా 295వ ర్యాంక్‌కు చేరుకోగా, తెలంగాణకే చెందిన మరో ప్లేయర్ భమిడిపాటి శ్రీవల్లి రష్మిక 332వ ర్యాంక్‌లో ఉంది. ఇక 2024 నవంబర్ 286వ స్థానంలో నిలిచిన సహజ ఆ తర్వాత ర్యాంకింగ్స్‌లో పడిపోయి 300 నుంచి బయటకు వచ్చింది. అయితే గతవారం బెంగళూరులో జరిగిన అంతర్జాతీయ టెన్నిస్ సమాఖ్య (ఐటీఎఫ్) డబ్ల్యూ 100 టోర్నీలో క్వార్టర్ ఫైనల్ చేరుకోవడంతో ఆమె ర్యాంక్ మెరుగైంది. కాగా అసోసియేషన్ ఆఫ్ టెన్నిస్ ప్రొఫెషనల్స్ (ఏటీపీ) ర్యాంకింగ్స్‌లో భారత ప్లేయర్ సుమిత్ నగాల్ ర్యాంక్ దిగజారింది. పదినెలల తర్వాత అతను టాప్-100లో చోటు కోల్పోయాడు. ఈ తాజా ర్యాంకింగ్స్‌లో నగాల్ 15 స్థానాలు పడిపోయి 106వ ర్యాంక్లో నిలిచాడు. గత ఏడాది ఫిబ్రవరిలో టాప్-100లోకి వచ్చిన నగాల్ గత వారం వరకు వందలోపు కొనసాగాడు. అయితే ఆస్ట్రేలియన్ ఓపెన్లో తొలి రౌండ్లోనే ఓడిపోవడంతో నగాల్ ర్యాంక్ పడిపోయింది. భారత్‌కే చెందిన శశికుమార్ ముకుంద్ 365వ ర్యాంక్‌లో, రామ్ కుమార్ రామనాథన్ 406వ ర్యాంక్‌లో, కరణ్ సింగ్ 496వ ర్యాంక్‌లో ఉన్నారు. మరోవైపు పురుషుల డబుల్స్ ర్యాంకింగ్స్‌లో భారత్ వెటరన్ స్టార్ రోహన్ బోపన్న ఐదు స్థానాలు పడిపోయి 21వ ర్యాంక్‌లో నిలిచాడు. గత ఏడాది ఆస్ట్రేలియన్ ఓపెన్ డబుల్స్‌లో విజేతగా నిలిచిన బోపన్న ఈసారి తొలి రౌండ్ లోనే వెనుదిరగడం అతని ర్యాంక్‌పై ప్రభావం చూపింది. టాప్-100లో భారత్ నుండి ఆరుగురు ఉండటం విశేషం. యూకీ బాంబ్రీ 47వ ర్యాంక్‌లో ఎలాంటి మార్పు లేదు. శ్రీరామ్ బాలజీ 64వ ర్యాంక్‌లో ఉండగా, హైదరాబాద్ ప్లేయర్ బొల్లిపల్లి రిత్విక్ ఏడు స్థానాలు పడిపోయి 79వ ర్యాంక్‌కు చేరుకున్నాడు. అర్జున్ ఖడే 83వ ర్యాంక్, జీవన్ నెడుంజెళియన్ సరిగ్గా 100వ ర్యాంక్‌లో ఉన్నారు.

## వరల్డ్ అథ్లెటిక్స్ ఇండోర్‌లో..
# హర్డిల్స్‌లో జ్యోతికి స్వర్ణం
## తేజాస్‌కు కాంస్యం





**ఢిల్లీ:** భారత్ అథ్లెట్ యర్రాజి జ్యోతి ఈ ఏడాది పోటీపడ్డ తొలి రేసులోనే సత్తా చాటింది. ఫ్రాన్స్‌లోని నాన్‌టెస్‌లో జరిగిన ఎలీట్ ఇండోర్ మీటింగ్ టోర్నీలో జ్యోతి 60 మీటర్ల హర్డిల్స్‌లో స్వర్ణం సాధించింది. అది కూడా జాతీయ రికార్డు టైమింగ్‌తో విజేతగా నిలిచింది. వరల్డ్ అథ్లెటిక్స్ ఇండోర్ టూర్ లెవెల్ మీట్‌లో భాగంగా జరిగిన ఈ రేసులో జ్యోతి రెండుసార్లు తన జాతీయ రికార్డును అధిగమించడం విశేషం. తొలుత హీట్స్‌లో 8.07 సెకన్ల టైమింగ్ నమోదు చేసి ఫైనల్స్‌లో ఏకంగా 8.04 సెకన్లలోనే గమ్యాన్ని చేరుకుంది. ఈ క్రమంలో గతంలో తన పేరిటనున్న 8.12 సెకన్ల ప్రదర్శనను జ్యోతి మరింత మెరుగుపరచుకుంది. అయితే, ఈ ఏడాది మార్చిలో చైనాలో జరిగే ప్రపంచ ఇండోర్ ఛాంపియన్‌షిప్‌కు అర్హత మార్క్ 7.84 సెకన్ల టైమింగ్‌ను మాత్రం ఇంకా అందుకోవాల్సి ఉంది. ఇక, ఇదే టోర్నీ పురుషుల 60 మీటర్ల హర్డిల్స్ ఈవెంట్‌లో భారత అథ్లెట్ తేజాస్ షిర్సే 7.68 సెకన్ల టైమింగ్‌తో కాంస్య పతకం అందుకున్నాడు.

# హరికేన్స్‌కే బిగ్‌బాష్ టైటిల్

**ఢిల్లీ:** ఆస్ట్రేలియా లీగ్ బిగ్‌బాష్-2025 సీజన్ టైటిల్‌ను హోబర్ట్ హరికేన్స్ జట్టు చేజిక్కించుకుంది. సోమవారం జరిగిన ఫైనల్లో హోబర్ట్ హరికేన్స్ జట్టు ఏడు వికెట్ల తేడాతో సిడ్నీ థండర్స్‌ను చిత్తుచేసింది. తొలిగా బ్యాటింగ్‌కు దిగిన సిడ్నీ జట్టు 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 182 పరుగుల భారీస్కోర్‌ను నమోదు చేయగా, ఆ లక్ష్యాన్ని హోబర్ట్ జట్టు 14.1 ఓవర్లలో కేవలం 3 వికెట్లు కోల్పోయి ఛేదించింది.

హోబర్ట్ ఓపెనర్ మిచెల్ ఓవెన్ (108 నాటౌట్‌గా 42 బంతుల్లో 6ఫోర్లు, 11 సిక్సర్లు) ఒంటి చేత్తో మ్యాచ్‌ను ముగించాడు. అంతకుముందు సిడ్నీ జట్టు ఓపెనర్ సింఘ్వా (67), వార్నర్ (48) తొలి వికెట్‌కు 97 పరుగులు జతచేశారు. ఆ తర్వాత బిల్లింగ్స్ (20), డేవిస్ (26), గ్రీన్ (16) రాణించడంతో సిడ్నీ జట్టు 182 పరుగుల భారీస్కోర్‌ను నమోదు చేసింది. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ మిచెల్ ఓవెన్‌కు దక్కింది.



# ఒకే మ్యాచ్‌తో వన్డే కెరీర్ క్లోజ్
## వారికి అదే లాస్ట్ ఛాన్స్
## బ్లూ జెర్సీకీ భారత్ దిగ్గజాలు దూరం

**ఢిల్లీ:** ప్రతి క్రికెటర్ తన దేశం కోసం క్రికెట్ ఆడి ఎంతో పేరు సంపాదించాలని కలలు కంటారు. కానీ, భారతదేశం తరపున వన్ డే ఇంటర్నేషనల్ ఆడే అవకాశం పొందిన దిగ్గజ భారతీయ క్రికెటర్లు కూడా ఉన్నారు. కానీ అదే మ్యాచ్ వారి చివరి మ్యాచ్ అని నిరూపితమైంది. కేవలం ఒక మ్యాచ్ ఆడిన తర్వాత వన్డే కెరీర్ ముగించిన నలుగురు భారతీయ దిగ్గజ క్రికెటర్లు ఉన్నారు. 35 ఏళ్ల పర్వేజ్ రసూల్ జమ్మూ కాశ్మీర్‌లో జన్మించిన ఆల్‌రౌండర్. పర్వేజ్ రసూల్ కుడిచేతి వాటం బ్యాట్స్‌మెన్, ఆఫ్‌బ్రేక్ బౌలర్. 2014 ఐపీఎల్ వేలంలో పర్వేజ్ రసూల్‌ను సన్‌రైజర్స్ హైదరాబాద్ రూ.95 లక్షల రూపాయలకు కొనుగోలు చేసింది. ఐపీఎల్‌లో ఆడే అవకాశం పొందిన జమ్మూ కాశ్మీర్‌కు చెందిన తొలి క్రికెటర్‌గా పర్వేజ్ రసూల్ రికార్డు సాధించాడు. పర్వేజ్ 15 జూన్ 2014న మిర్పూర్‌లో బంగ్లాదేశ్‌తో జరిగిన భారత క్రికెట్ జట్టు కోసం తన వన్డే అంతర్జాతీయ అరంగేట్రం చేశాడు. అయితే, అతని మొదటి వన్డే మ్యాచ్ అతని చివరి మ్యాచ్ అని నిరూపితమైంది. ఈ మ్యాచ్‌లో పర్వేజ్ రసూల్‌కు బ్యాటింగ్ చేసే అవకాశం రాలేదు. కానీ, బౌలింగ్‌లో 2 వికెట్లు పడగొట్టాడు. మరో ప్లేయర్ పంకజ్ సింగ్ 5 జూన్ 2010న శ్రీలంకతో తన కెరీర్‌లో మొదటి వన్డే ఇంటర్నేషనల్ మ్యాచ్ ఆడాడు. అయితే, అతని మొదటి మ్యాచ్ అతనికి అదే చివరి మ్యాచ్ అని అయింది. ఉత్తరప్రదేశ్‌కు చెందిన పంకజ్ ఒక ఫాస్ట్ బౌలర్. శ్రీలంకపై పంకజ్ సింగ్ 42 బంతుల్లో 45 పరుగులు ఇచ్చాడు. కానీ, ఒక్క వికెట్ కూడా తీయలేదు. అలాగే మహారాష్ట్ర ఫైజ్ ఫజల్ ఎడమచేతి వాటం బ్యాట్స్‌మెన్. గతంలో సెంట్రల్ జోన్, ఇండియా రెడ్, ఇండియా అండర్19, రైల్వేస్, రాజస్థాన్ రాయల్స్ తరపున ఆడిన విదర్భ క్రికెట్ జట్టు తరపున ఆడాడు. 2015-16 దేవధర్ ట్రోఫీలో, ఫైజ్ ఫజల్ ఇండియా బితో జరిగిన ఫైనల్‌లో ఇండియా ఎ తరపున 112 బంతుల్లో 100 పరుగులు చేశాడు. 2015-16 ఇరానీ కప్‌లో ముంబైకి వ్యతిరేకంగా 480 పరుగుల విజయవంతమైన పరుగులో రెస్ట్ ఆఫ్ ఇండియా తరపున ఫైజ్ ఫజల్ 127 పరుగులు చేశాడు. అతను 2018-19 దులీప్ ట్రోఫీకి ఇండియా బ్లూ జట్టుకు కెప్టెన్‌గా ఎంపికయ్యాడు. ఫైజ్ ఫజల్ 2016 సంవత్సరంలో జింబాబ్వేతో తన మొదటి వన్డే ఇంటర్నేషనల్ మ్యాచ్ ఆడాడు. ఇందులో అతను 61 బంతుల్లో 90.16 స్ట్రైక్ రేట్‌తో 55 పరుగులు చేశాడు. కానీ, ఇప్పుడు ఈ తొలి వన్డే అంతర్జాతీయ మ్యాచ్ అతని చివరి మ్యాచ్ అయింది. ఇక బిఎస్ చంద్రశేఖర్ 16 ఏళ్ల కెరీర్‌లో 58 టెస్టు మ్యాచ్‌లు ఆడి 29.74 సగటుతో 242 వికెట్లు తీశాడు. తన మొత్తం టెస్ట్, ఫస్ట్‌క్లాస్ కెరీర్‌లో సాధించిన పరుగుల కంటే ఎక్కువ వికెట్లు తీసిన ప్రపంచంలోని ఏకైక క్రికెటర్ చంద్రశేఖర్. 1972లో ఆయనకు పద్మశ్రీ పురస్కారం లభించింది. చంద్రశేఖర్ 1972లో విస్డెన్ క్రికెటర్ ఆఫ్ ది ఇయర్‌గా ఎంపికయ్యాడు. 2002లో భారతదేశానికి విస్డెన్ అవార్డును గెలుచుకున్నాడు. అయితే వన్డే ఇంటర్నేషనల్ మ్యాచ్‌లో చంద్రశేఖర్ 1976లో న్యూజిలాండ్‌తో ఆడాడు. అందులో అతను బౌలింగ్‌లో 12 సగటుతో 36 పరుగులకు 3 వికెట్లు తీసుకున్నాడు. అతను బ్యాటింగ్‌లో 13 బంతుల్లో 11 పరుగులు చేశాడు.

# బడ్జెట్‌లో మధ్యతరగతికి ఊరట!

**న్యూఢిల్లీ, జనవరి 28:** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఫిబ్రవరి ఒకటో తేదీన పార్లమెంట్‌లో కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. దేశ ప్రగతి, ప్రజల సంక్షేమాన్ని లెక్కలోకి తీసుకుని బడ్జెట్‌లో రాయితీలు, మినహాయింపులు ఇస్తారు. ప్రస్తుతం నిత్యావసరాలు, ఇతర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. వాటికి అనుగుణంగా వేతనాలు లేవు. దీంతో జీతంలో ఎక్కువ భాగంగా ఖర్చు చేయాల్సివస్తోంది. ఈ నేపథ్యంలో ఆదాయపు పన్ను చెల్లించే వేతన జీవులందరూ పన్ను మినహాయింపు కోసం ఎదురు చూస్తున్నారు. సాధారణంగా బడ్జెట్ ప్రక్రియలో ఖరారు చేసిన చివరి అంశాలలో ఆదాయపు పన్ను రేట్లు ఉంటాయి. చాలా మంది ఆర్థిక వేత్తలు, నిపుణులు ఆదాయపు పన్ను మినహాయింపు పెంపు పైనే ప్రభుత్వానికి సలహాలు, సూచనలు చేశారు. ముఖ్యంగా మధ్య తరగతిపై భారాన్ని తగ్గించడానికి పన్ను రేట్లను పునర్నిర్మించాలని వాదించారు. గతేడాది ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ జీతం పొందే వ్యక్తుల కోసం స్టాండర్డ్ డిడక్షన్‌ను రూ.75 వేలకు పెంచారు. అలాగే పన్ను శ్లాబ్ లను కూడా సవరించారు. ఈ మార్పుల వల్ల పన్ను చెల్లింపుదారులకు రూ.17,500 నికర లాభం వస్తుందని తెలిపారు. కొత్త బడ్జెట్‌లో స్టాండర్డ్ డిడక్షన్‌ను మరింత పెంచడంపై ప్రభుత్వంలో చర్చలు జరిగాయి. దీన్నిపెంచితే పన్ను చెల్లింపుదారులందరికీ గణనీయమైన ఉపశమనం కలుగుతుంది. ప్రధానంగా మధ్యతరగతి ప్రజలకు ఆదాయాన్ని పొదుపు చేసుకునే వీలుంటుంది. ప్రస్తుతం పాత, కొత్త విధానాల్లో ఆదాయపు పన్ను చెల్లింపులు జరుగుతున్నాయి. కొత్త పన్ను విధానంలో రూ.మూడు లక్షల వరకూ పన్ను ఉండదు. రూ.3 లక్షల నుంచి రూ.7 లక్షల వరకూ ఐదు శాతం, రూ.7 లక్షల నుంచి రూ.పదిలక్షల వరకూ పదిశాతం, రూ.10 లక్షల నుంచి రూ.12 లక్షల వరకూ 15 శాతం, రూ.12 లక్షల నుంచి రూ.15 లక్షల వరకూ 20 శాతం, రూ.15లక్షలకు పైబడి 30శాతం చెల్లించాలి. ఒక పాత పన్ను విధానంలోరూ.2.50 లక్షల వరకూ పన్ను ఉండదు. రూ.2.50 లక్షల నుంచి రూ.5 లక్షల వరకూ ఐదు శాతం, రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షల వరకూ 20 శాతం, రూ.10 లక్షలకు పైబడి 30 శాతం పన్ను విధిస్తారు. కొత్త పన్ను విధానంలో రేట్లను మెరుగుపర్చడంతో పాటు ఆరోగ్య బీమా, పెన్షన్ కాంట్రిబ్యూషన్ వంటి ఖర్చులకు రాయితీలు పెంచే ప్రతిపాదనలు కూడా ఉన్నాయి. ఎస్‌బీఐ నుంచి వచ్చిన నివేదిక ప్రకారం రూ.50 వేల వరకూ ఆరోగ్య బీమా మినహాయింపులు, రూ.75 వేల నుంచి రూ.1 లక్ష వరకూ నేషనల్ పెన్షన్ స్కీమ్ విరాళాలు ఉన్నాయని సూచించారు.





# పిఎఫ్ ఖాతాల్లో కీలక మార్పులు

**ముంబై, జనవరి 28:** ఉద్యోగుల భవిష్యనిధి సంస్థ (ఈపీఎఫ్‌వో) పర్యవేక్షణలో ఈపీఎఫ్ ఖాతాలు ఉంటాయి. ఈ నేపథ్యంలో 2025 లో కొత్తగా ఐదు మార్పులను ఈపీఎఫ్‌వో తీసుకువచ్చింది. చందాదారులకు ప్రయోజనం కల్పించే ఈ మార్పులను గురించి తెలుసుకుందాం. సాధారణంగా ఒక వ్యక్తి ఉద్యోగంలో చేరినప్పుడు ఈపీఎఫ్ ఖాతాను ప్రారంభిస్తారు. అతడు ఉద్యోగం చేస్తున్న కొద్దీ దానికి చెల్లించే మొత్తం పెరుగుతుంది. ఒక కంపెనీకి నుంచి మరో కంపెనీకి మారినప్పుడు కూడా ఎలాంటి ఇబ్బంది ఉండదు. అయితే కాలనుగుణంగా ఈపీఎఫ్ ఖాతాలకు సంబంధించి మార్పుల ప్రక్రియ గతంలో కొంచెం కష్టతరంగా ఉండేది. దీనివల్ల చాలామంది చందాదారులు వాటిని అలాగే వదిలేసేవారు. ఇప్పుడు వాటిని సులభతరం చేస్తూ ఈపీఎఫ్‌వో కొత్తగా నిబంధనలు మార్చింది. జాయింట్ డిక్లరేషన్ ప్రాసెస్ జాయింట్ డిక్లరేషన్ ప్రాసెస్ విషయంలో ఈపీఎఫ్‌వో కొత్త సర్క్యులర్ జారీ చేసింది. చందాదారుల సౌలభ్యం కోసం ఈ మార్పు చేసింది. దీని ద్వారా ఎస్ వోపీ వెర్షన్ 3.0 ప్రతిపాదనల్లో కొన్నింటిని మార్చడం సులభతరమవుతుంది. 2024 జూలై 31 నుంచి అమల్లోకి వచ్చిన స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ పాత వెర్షన్ ను మార్పు చేసింది. కొత్త వెర్షన్‌లో సభ్యుల కోసం నూతన వర్గీకరణలు, సవరించిన డాక్యుమెంట్ సమర్పణ పద్ధతులు, యజమానులు హక్కుదారుల కోసం నవీకరించిన విధానాల్లో కొన్ని మార్పులు వచ్చాయి. సెంట్రలైజ్డ్ పెన్షన్ పేమెంట్ స్కీమ్ (సీపీపీఎస్) ఈపీఎఫ్‌వో 2025 జనవరి ఒకటి నుంచి సెంట్రలైజ్డ్ పెన్షన్ పేమెంట్ స్కీమ్ (సీపీపీఎస్)ను అందుబాటులోకి తీసుకువచ్చింది. నేషనల్ పేమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ద్వారా పెన్షన్ ఇవ్వనుంది. దీని ద్వారా దేశంలోని ఏ బ్యాంకు నుంచైనా పెన్షన్ తీసుకునే అవకాశం కల్పించింది. తద్వారా ఇకపై పెన్షన్ పేమెంట్ ఆర్డర్ల అవసరం ఉండదు. ఉద్యోగుల పెన్షన్ స్కీమ్ (ఈపీఎస్) కింద అధిక సంపాదన పొందుతున్న వ్యక్తుల పెన్షన్ కేసుల ప్రాసెసింగ్ విధానాలను వివరిస్తూ ఈపీఎఫ్ వో కొత్త సర్క్యులర్ విడుదల చేసింది.




# ఎన్వీడియాకు 600 బిలియన్ డాలర్ల లాస్

**వాషింగ్టన్, జనవరి 28:** అమెరికాకు చెందిన అతిపెద్ద చిప్ తయారీదారు ఎన్వీడియా గత ఏడాది ఒక్క రోజునే భారీగా లాభపడి వాల్ స్ట్రీట్‌లో కొత్త చరిత్రను సృష్టించింది. అయితే ప్రస్తుతం ఇదే కంపెనీ ఒక్క రోజులో భారీ పతనాన్ని చూస్తూ మరోసారి చరిత్ర లోకి ఎక్కింది. సోమవారం అమెరికా మార్కెట్లలో ఎన్వీడియా షేర్లను విక్రయించటానికి పెట్టుబడిదారులు పోటీ పడటంతో కంపెనీ మార్కెట్ విలువ ఒక్క రోజులో ఏకంగా 600 బిలియన్ డాలర్ల మేర తుడుకుపోయింది. వాస్తవానికి ఇంత భారీ స్థాయిలో కంపెనీ షేర్ల పతనానికి కారణం చైనీస్ ఏఐ యాప్ డీప్‌సీక్ కారణంగా తెలుస్తోంది. అమెరికా మార్కెట్లతో పాటు ఇండియా మార్కెట్లు కూడా సోమవారం చెత్త పనితీరును కనబరిచాయి. ఈ క్రమంలో ఎన్వీడియా స్టాక్ ధర ఇంట్రాడేలో 18 శాతంమేర క్షీణతను చూసి కనిష్ఠంగా 116.70 డాలర్లకు దిగజారింది. అయితేమార్కెట్ల ముగింపు సమయంలో ఎన్వీడియా స్టాక్ ధర ఒక్కోటి 118.58 స్థాయికి చేరుకోగా కంపెనీ మార్కెట్ క్యాప్ 592.74 బిలియన్ డాలర్ల మేర ఆవిరైపోయిం ది. విపరీతమైన అమ్మకాల ఒత్తిడికి లోనైన కంపెనీ తన మూడు లక్షల కోట్ల డాలర్ల మార్కును విలువ విష యంలో కోల్పోయింది. దీంతో ప్రస్తు తం ఎన్వీడియా మార్కెట్ క్యాప్ 2.9 లక్షల కోట్ల డాలర్ల వద్ద కొనసాగు తోంది.




దీంతో విలువైన కంపెనీల జాబితాలో ఎన్వీడియా మైక్రోసాఫ్ట్, ఆపిల్ తర్వాతి స్థానానికి పడిపోయింది. చైనీస్ ఏఐ స్టార్టప్ డీప్‌సీక్ ప్రజాదరణ పొందడం వల్ల సోమవారం పెట్టుబడిదారులు ఎన్విడియా పై విశ్వాసం కోల్పోయారు. ఎన్వీడియాకు డీప్‌సీక్ పెద్ద పోటీదారుగా మారుతుందనే వార్తల నేపథ్యంలో ఇన్వెస్టర్లు ఆందోళనకు గురయ్యారు. తక్కువ సమయంలో అలాగే తక్కువ పెట్టుబడితో డీప్సీక్ లార్జ్ లాంగ్వేజ్ మోడల్స్ అభివృద్ధి చేసిందని నిపుణులు చెబుతున్నారు.

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జనవరి 28:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి మిశ్రమ సంకేతాలున్నా, దేశీయంగా బ్యాంకింగ్, ఫైనాన్షియల్ స్టాక్స్‌లో కొనుగోళ్ల మద్దతుతో సూచీలు భారీగా లాభపడ్డాయి. బ్యాంకింగ్ వ్యవస్థలోకి నిధులను జొప్పించేందుకు రూ.60వేల కోట్ల విలువైన ప్రభుత్వ సెక్యూరిటీస్‌ను బహిరంగ మార్కెట్ కార్యకలాపాల ద్వారా కొనుగోలు చేయనున్నట్లు ఆర్‌బిఐ ప్రకటించడం ఇందుకు నేపథ్యంలో ముఖ్యంగా హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకు, యాక్సిస్ బ్యాంకు, బజాజ్ ఫైనాన్స్ వంటి షేర్లు సూచీలకు దన్నుగా నిలిచాయి. చివరికి సెన్సెక్స్ 535.24 పాయింట్ల లాభంతో 75,901.14 పాయింట్ల వద్ద నిలిచింది,. నిఫ్టీ కూడా 128.10 పాయింట్లు పెరిగ౩వ 22,957.25 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ 22 పైసలు క్షీణించి రూ.86.53 వద్ద నిలిచింది. బజాజ్ ఫైనాన్స్, యాక్సిస్ బ్యాంకు, బజాజ్ ఫిన్ సర్వ్, హెచ్‌డిఎఫ్‌సిబ్యాంకు, టాటా మోటార్స్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. సన్‌ఫార్మా, ఎల్‌అండ్‌టి, ఎల్‌అండ్‌టి, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఐటిసి, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్ వంటి షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ 77 డాలర్ల వద్ద ట్రేడవగా, బంగారం ఔన్సు 2748 డాలర్ల వద్ద కొనసాగింది. ఇటీవల కాలంలో మార్కెట్లు భారీగా పతనమైన నేపథ్యంలో ఇదే సదవకాశంగా భావించి ఇన్వెస్టర్లు కొనుగోళ్లకు దిగడంతో మార్కెట్లు పెరగడానికి ఒక కారణమని నిపుణులు చెబుతున్నారు.

# వాణిజ్యం

# సెబి కొత్త చీఫ్ కేంద్రం కోసం ప్రకటన..

**ముంబై, జనవరి 28:** ప్రస్తుత సెబి చైర్ పర్సన్ మాధాబీ పురి బుచ్ పదవీ కాలం మరో నెల రోజుల్లో ముగియనుంది. దీంతో కేంద్ర ఆర్థిక మంత్రి కొత్త వ్యక్తి నియామకానికి ఆసక్తి గత వారి నుంచి దరఖాస్తులను స్వీకరించేందుకు ఆహ్వానించింది. ఈ పదవికి ఎంపికైన వారు 5 యేళ్ల పాటు కొనసాగుతారు. దేశీయ స్టాక్ మార్కెట్ల నియంత్రణ సంస్థ సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా చైర్ పర్సన్ నియామకానికి కేంద్ర ప్రభుత్వం దరఖాస్తులు ఆహ్వానించింది. ప్రస్తుత సెబి చైర్ పర్సన్ మాధాబీ పురి బుచ్ పదవీ కాలం ఫిబ్రవరి 28తో ముగియనుంది. ఆమె పదవీ కాలానికి నెల రోజుల ముందే కేంద్రం కొత్త సెబి చైర్ పర్సన్ నియామకానికి దరఖాస్తులు ఆహ్వానించింది. మాధాబీ పురి బుచ్ పరస్పర ప్రయోజనాల వివాదంలో చిక్కుకున్న సంగతి విదితమే. యితే సెబి చైర్ పర్సన్ పదవి కోసం ఆసక్తి గత వారు వచ్చే నెల 17వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని కేంద్ర ఆర్థిక శాఖ జారీ చేసిన వాణిజ్య ప్రకటనలో తెలిపింది. 50 యేళ్లు పైబడిన వారు 25 యేళ్ల పాటు వృత్తి నైపుణ్యం ఉన్నవారు ఈ పోస్టుకు అర్హులని పేర్కొంది. స్టాక్ మార్కెట్లో తలెత్తే సమస్యలను పరిష్కరించగల సామర్థ్యం ఉండాలని పేర్కొంది. న్యాయ, ఫైనాన్స్, ఆర్థిక, అకౌంటెన్సీలో ప్రత్యేక నాలెడ్జ్ ఉండాలి. సెబి చైర్ పర్సన్ పదవికి ఇబ్బంది కలిగించే విధంగా ఆర్థిక, ఇతర ప్రయోజనాలు పొందుతూ ఉండరాదని కేంద్రం తెలిపింది. కాగా ఈ పదవికి ఎంపికైన వారు 5యేళ్ల పాటు, వారికి 65యేళ్ల వయసు వచ్చే వరకు కొనసాగుతారని కేంద్రం వివరించింది.అయితే 2022లో సెబి చైర్‌పర్సన్‌గా నియమితులైన మాధాబీబుచ్ పదవీకాలం 3 యేళ్లకే ముగిసిపోతోంది.



# క్షీణించిన స్విగ్గీ షేర్లు

**ముంబై, జనవరి 28:** ప్రముఖ ఫుడ్ డెలివరీ సంస్థ స్విగ్గీ షేర్లు వరుసగా కుదేలవుతున్నాయి. గత మూడు ట్రేడింగ్ సెషన్లుగా నష్టాల బాటపట్టాయి. మంగళవారం ట్రేడింగ్‌లో షేర్లు మరో 4 శాతం క్షీణించాయి. దీంతో కంపెనీ ఇష్యూ ధర రూ.390 కంటే దిగువమార్క్ రూ.389 ను తాకింది. గత ఆరు ట్రేడింగ్ సెషన్లలో ఐదు రోజుల వరుస నష్టాల్ని మూటకట్టుకున్న షేర్లు ఈ వారంలోనే దాదాపు 15శాతం నష్టపోయాయి. ఫుడ్ డెలివరీ ప్లాట్‌ఫామ్ జొమాటో గత వారంలో మూడో త్రైమాసిక ఫలితాల్ని ప్రకటించింది. బలహీన ఫలితాల్ని నమోదు చేసిన నేపథ్యంలో కంపెనీ షేర్లు కుదేలయ్యాయి. తన క్విక్ కామర్స్ ప్లాట్‌ఫామ్ బ్లింకిట్ ఆర్డర్లను త్వరితగతిన పూర్తి చేసేందుకు, దూకుడుగా స్టోర్ల విస్తరణ చేపట్టడంతో లాభం తగ్గిందని జొమాటో వివరణ ఇచ్చింది. స్టోర్ విస్తరణ కోసం పెట్టుబడుల్ని వేగవంతం చేయడం వల్ల సమీపకాలంలో నష్టాలు నమోదు కావచ్చని తెలిపింది. ఫలితాల అనంతరం బ్రోకరేజీ సంస్థలు అంచనాలను తగ్గించాయి. దీంతో ఈ షేర్లు అమ్మకాల ఒత్తిడి ఎదుర్కొన్నాయి. క్విక్ కామర్స్ విభాగంలో పోటీ పెరుగుతున్న వేళ, బలహీన త్రైమాసిక ఫలితాలను ప్రకటించడం కూడా జొమాటో షేర్లలోఅమ్మకాల ఒత్తిడికి కారణమైంది. ఈఫలితాల ప్రభావం అటు స్విగ్గీపైనా పడింది. అప్పటి నుంచి క్రమంగా స్విగ్గీ షేర్లు క్షీణిస్తూనేవచ్చాయి.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14